

కిషన్‌చందర్ రచనలు-1
రూ॥ 200/-
పేజీలు: 220
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



లక్ష్యాల సాధనలో జిఎస్‌టి విఫలం
గోకర్ణ గుహలో రష్యన్ మహిళ
అధికారుల నిర్లక్ష్యం వల్లే... ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట
సుక్మాలో 23 మంది నక్సల్స్ లొంగుబాటు
లోపలి పేజీల్లో



సంపుటి 28, సంచిక: 24 | ఆదివారం | 13-07-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00


తెలంగాణ సాయుధపోరాట యోధుడు

# దొడ్డ నారాయణరావు కన్నుమూత



సిపిఐ నాయకుల ఘననివాళి



ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి

ఆదర్శ కమ్యూనిస్టుగా, అజాత శత్రువుగా విలువల కోసం పరితపించిన నికార్సైన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డ నారాయణ రావు (96) శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో చిలుకూరు పరగణా మొత్తం శోకసముద్రంలో మునిగింది. ఆయన పార్థివదేహానికి నివాళులర్పించేందుకు ఆయా పార్టీల అగ్ర నాయకులతో పాటు కార్మికులు, కర్షకులు, సానుభూతిపరులు పార్టీలకు అతీతంగా తరలివచ్చారు. చిన్ననాడే తన అన్న, మాజీ శాసన సభ్యులు దివంగత కామ్రేడ్ దొడ్డ నర్సయ్య అడుగుజాడల్లో కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా తన జీవితాన్ని కడ వరకూ కొనసాగించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, ప్రజాప్రతినిధిగా, సిపిఐలో నికార్సైన నాయకుడిగా నిబద్ధతతో పనిచేసి గుర్తింపు పొందారు. చిలుకూరు మండల కేంద్రంలో సామాన్య రైతు కుటుంబంలో దొడ్డ అప్పయ్య వెంకమ్మలకు 6వ సంతానంగా జన్మించారు. 7 దశాబ్దాల పాటు కమ్యూనిస్టు నాయకుడిగా పేరుప్రఖ్యాతులు గడించారు. చిలుకూరు గ్రామంలో 1941లో కామ్రేడ్ రావి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన 8వ ఆంధ్ర మహాసభలో ఆయన సోదరుడు మాజీ శాసన సభ్యులు దొడ్డ నర్సయ్యతో పాల్గొన్నారు. నాడు ఆ ప్రాంతంలో భూస్వాములకు, జాగిర్దార్‌లు, పెత్తందారీ, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన భూ పోరాటంలో దున్నేవాడికి భూమి కావాలని, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో ఇచ్చిన పిలుపుతో సాగిన పోరాటాలలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. నిజాం రాచరిక వ్యవస్థకు, రజకార్ల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో ఎదురొడ్డి నిలిచారు. మూడేళ్లపాటు నల్లమల్ల అడవుల్లో కూడా అజ్ఞాత జీవితాన్ని గడిపారు. భారత్-చైనా యుద్ధ సమయంలో 1962లో ఆయన 18 నెలల పాటు జైలుజీవితం గడిపారు. కోదాడ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శిగా పనిచేశారు. 1998-2021 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా, 2001-09 వరకు నల్లగొండ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా, 1995-98లో నల్లగొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 2014 వరకు రాష్ట్ర సమితి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగారు. తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు సభ్యునిగా కూడా నారాయణరావు కొనసాగారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. చిలుకూరు గ్రామ సర్పంచ్‌గా 25 సంవత్సరాల పాటు 1959 నుండి 84 వరకు, మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత 1986-1996 వరకు 10 సంవత్సరాలు మండల పరిషత్ అధ్యక్షునిగా, సింగిల్‌విండో చైర్మన్‌గా, జిల్లా బ్యాంకు డైరెక్టర్‌గా పదవులు చేపట్టి ప్రజాసేవలో నీతి, నిజాయితీగా మచ్చలేని మహానాయకుడిగా ఆ పదవులకే

తరువాయి 2లో



ప్రజాస్వామ్యానికి, సమానత్వానికి, మౌలిక హక్కులకు

# భారత రాజ్యాంగం పునాది

- రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని ప్రజలందరికీ అందించాలి
- అందరికీ సమాన హక్కులు కల్పించడంలో బిఆర్ అంబేద్కర్ పాత్ర ఎనలేనిది
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయ్ ఉద్ఘాటన

ప్రజాపక్షం/హైదరాబాద్

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి, సమానత్వానికి, మౌలిక హక్కులకు పునాది అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. భారత రాజ్యాంగం నిర్దేశించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం , సమానత్వం, స్వేచ్ఛను, న్యాయాన్ని దేశ ప్రజలందరికీ అందించాల్సిన అసరముందన్నారు. ఉ స్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన 'భారత రాజ్యాంగ రూపకల్పనలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర' అనే అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ విశిష్టోపన్యాసం చేశారు. ఈ సభకు విశిష్ట అతిథులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహ్మా, గౌరవ అతిథులుగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, ప్రత్యేక అతిథులుగా అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రసంగిస్తూ రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర ఎనలేనిదని ఆయన ప్రశంసించారు. డాక్టర్ అంబేడ్కర్ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని, ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి సూత్రాలను రాజ్యాంగంలో చేర్చడంలో అంబేడ్కర్ తన దార్శనికతను ప్రతిబింబించారన్నారు. ముఖ్యంగా పీఠికలో ఈ ఆదర్శాలు స్పష్టంగా కనిపిస్తాయని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. రాజ్యాంగం ఆత్మ అయిన ప్రాథమిక హక్కులు, సామాజిక న్యాయం, లౌకికవాదం లాంటి అంశాలపై అంబేడ్కర్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అంబేడ్కర్ ఆర్టికల్ 32ను రాజ్యాంగ హృదయంగా అభివర్ణించారని, ఇది పౌరులకు ప్రాథమిక హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించే హక్కును కల్పిస్తుందని

తరువాయి 2లో



## న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్నది

న్యాయవాదులు నిరంతరం సమర్థతను నిరూపించుకోవాలి

నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో సిజెఐ

03



# వందేళ్ల బిసిల ఆకాంక్ష కాంగ్రెస్ నెరవేర్చింది

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్, ఇతర బిసి నేతలు

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం గొప్ప కార్యక్రమం అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. 100 ఏళ్ల బిసిల ఆకాంక్ష ను కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల

తరువాయి 2లో



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం

# గౌరవించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- సిఎంను కలిసిన ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మహేంద్రదేవ్

ప్రజాపక్షం /హైదరాబాద్

సమాఖ్య విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి పథంలో కొనసాగుతాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.మహేంద్రదేవ్ ముఖ్యమంత్రిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం చేపట్టిన, చేపడుతున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్రం,

తరువాయి 2లో

సాగునీటి ప్రాజెక్టులకు

# త్వరగా భూసేకరణ

- పునరావాస పనులను వేగంగా పూర్తి చేయండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో శనివారం ఆయన నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని చట్టపరమైన, పాలనా పరమైన అంశాలను తక్షణమే

తరువాయి 2లో



సామాన్యులకు బ్యాంకులను

# దూరం చేసే కుట్ర

- యాజమాన్యాలకు మద్దతు ఇస్తూ ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు
- వ్యవస్థల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం యూనియన్లు, ఉద్యోగులు, కార్మికుల ఐక్యత మరింత అవసరం
- కెఎంబిఇయు 31వ జాతీయ మహాసభలను ప్రారంభిస్తూ ఎఐబిఇఎ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం

ప్రజాపక్షం/హైదరాబాద్

సామాన్య ప్రజలకు సేవలందించేందుకు జాతీయకరణ చేసిన బ్యాంకులను పాలకులు క్రమంగా ప్రజలకు దూరం చేసేందుకు, తద్వారా ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ (ఎఐబిఇఎ) ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం విమర్శించారు. ప్రస్తుతం ఉద్యోగులు, కార్మికులు పొందుతున్న హక్కులు, ప్రయోజనాలు, సదుపాయాలు పాలకుల జాలీ, దయ వల్ల రాలేదని, అనేక పోరాటాలతో వాటిని సాధించుకున్నామని స్పష్టం చేశారు. నేటి పాలకులు యాజమాన్యాలకు మద్దతు నిస్తూ వారి పక్షం వహిస్తున్న నేపథ్యంలో యూనియన్లు, ఉద్యోగులు, కార్మికుల ఐక్యత మరింత అవసరమని, సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమన్నారు. హైదరాబాద్‌లో శనివారం 'కామ్రేడ్ కె.జె.రామకృష్ణారెడ్డి సభా ప్రాంగణం' (కాచిగూడ మ్యాడం అంజయ్య హాల్) లో కొటక్ మహీంద్రా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ (కెఎంబిఇయు) 31వ జాతీయ మహాసభలను సిహెచ్.వెంకటాచలం ప్రారంభించారు. కెఎంబిఇయు అధ్యక్షులు వి.నాగరాజ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి,

తరువాయి 2లో

# ఇంజిన్లకు ఇంధనం ఆగిపోవడం వల్లే...

ఎయిర్ ఇండియా ప్రమాదంపై ఎఎఐబి ప్రాథమిక నివేదిక


**న్యూఢిల్లీ :** ఇంజిన్లకు ఇంధనాన్ని సరఫరా చేసే నియంత్రణ స్విచ్ ఆగిపోవడంతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానం ఘోర ప్రమాదానికి గురైందని ఎఐఐబి (ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) తన ప్రాథమిక నివేదికలో తెలియజేసింది. పైలట్లు కూర్చునే కాక్‌పిట్‌లో వినాశకరమైన పైలట్ ఎర్రర్ (విమానచోదకుడి తప్పిందం)ను సూచనాప్రాయంగా పేర్కొంది. 15 పేజీల ఈ ప్రాథమిక నివేదిక స్విచ్ గురించి పైలట్ల మధ్య జరిగిన సంభాషణను ఉటంకించింది. పైలట్లమధ్య ప్రశ్న-సమాధానం తప్ప కాక్‌పిట్ వాయిస్ రికార్డరులో మాటలరూపంలో ఇతర సమాచారం లేదు. "స్విచ్‌లు ఎందుకు ఆపావు?" అని ఒక పైలట్ తోటి పైలట్‌ను అడిగితే "నేను చేయలేదు" అని మరో పైలట్ చెప్పడం తప్ప మరేమీ లేదు. ఐతే కాక్‌పిట్‌లో విషయాలను రికార్డుచేసే సిసి కెమెరా ఫుటేజీ గురించి మాత్రం

తరువాయి 12లో

40 ఏళ్ళ సాయుధ పోరాటం

# కుర్దిష్ వర్కర్స్‌పార్టీ విరమణ

మీడియా సమక్షంలో తుపాకులు దగ్ధం



**సులేమానియా :** కుర్దిష్ వర్కర్స్‌పార్టీ (మార్క్సిస్ట్ గ్రూపు) "పికెకె" 40 ఏళ్ళుగా చేస్తున్న సాయుధ పోరాటాన్ని స్వచ్ఛందంగా విరమించింది. ఇరాక్‌లోని కుర్దిస్థాన్ ప్రాంత నగరం సులేమానియా సమీపంలో శనివారంనాడు మహిళలతోసహా 30 మందికిపైగా సాయుధ యోధులు తమ తుపాకీలను పెద్ద బాండీలోవేసి దగ్ధం చేశారు. దీంతో కుర్దిష్ తెగ జీవనగమనంలో కొత్త శకం ఆరంభమవుతుంది. టర్కీ రాజకీయ జీవన స్రవంతిలో ప్రవేశించేందుకు వారు నిశ్చయించుకున్నారు. ఉగ్రవాదం లేని టర్కీదేశాన్ని నిర్మించాలన్న తమ కల సాకారమయ్యేదిశగా ఇదొక అతిపెద్ద విజయమని, కీలకమైన ముందడుగని టర్కీ దేశాధ్యక్షుడు తయ్యప్ రెసిప్ ఎర్డొగాన్ శనివారంనాడు వ్యాఖ్యానించారు. సులేమానియా నగరానికి వాయువ్యంగా 30 కి.మీ సమీపంలో ఉన్న జసానా కేవ్ పర్యాటక ప్రదేశంలో విశాలమైన బహిరంగ ప్రదేశంలో పికెకె వర్కర్‌పార్టీ స్త్రీ పురుష యోధులందరూ సైనిక క్రమశిక్షణతో వరుసల్లో నిలబడి స్వచ్ఛంధంగా తమ ఆయుధాలను నిప్పుల కొలిమిపై

తరువాయి 12లో

# దోహాలో పరోక్ష చర్చలు విఫలం!

సైన్యం ఉపసంహరణకు ఇజ్రాయెల్ తిరస్కృతి

**దోహా:** గాజా సమస్యపై దోహాలో చర్చలు విఫలమయ్యేట్టున్నాయని పాలస్తీనా ప్రతినిధులకు సన్నిహితంగా ఉన్న వర్గాలు శనివారంనాడు తెలియజేశాయి. ఇజ్రాయెల్ ప్రతినిధివర్గం-హమాస్ ప్రతినిధులమధ్య ఈనెల ఆరో తేదీన దోహాలో పరోక్ష చర్చలు మొదలయ్యాయి. కానీ హమాస్ కోరిన విధంగా గాజాలోని కొన్ని ప్రాంతాల నుండి సైన్యాన్ని ఉపసంహరించేందుకు నెతన్యాహూ తిరస్కరించారు. అమెరికా చొరవతో ఖతార్,ఈజిప్టు దేశాలు మధ్యవర్తులుగా ఎన్నో ఆశలమధ్య ఈ చర్చలు మొదలయ్యాయి. వాస్తవంగా గడచిన ఏప్రిల్ నెలనుండే ఈ చర్చలు జరుగుతున్నాయి. కానీ ఈనెల ఆరో తేదీ నుండి చర్చల్లో ఖచ్చితంగా 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం జరుగుతుందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టింగుల ద్వారా

తరువాయి 2లో

# కవిత సంబరాలు.. హాస్యాస్పదం!

- ఆమె ఏ పార్టీకి చెందినవారో? ఏ పార్టీలో ఉన్నారో? చెప్పాలి
- రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి పులికాదు
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



ప్రజాపక్షం / హైదరాబాద్


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బిసి రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని, ఆమె ఏ పార్టీకి చెందినవారో, ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు అర్థం కావడంలేదని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్

తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## అర్జెంటీనాలో పెన్షన్ సంస్కరణలు



**బ్యూనోస్‌ఐర్స్ :** అర్జెంటీనాలో దేశాధ్యక్షుడు జేవియర్ మిలే విమర్శలు, వ్యతిరేకత మధ్య ఆ దేశ పార్లమెంటు పెన్షన్ సంస్కరణల తీర్మానం ఆమోదించింది. ప్రతిపక్షాలు ఆధిక్యంలో ఉన్న ఎగువ సభలో నలుగురు గైరుహాజరు కాగా 52 మంది అనుకూల ఓటుతో బిల్లుకు ఆమోదం లభించింది. కోశాగారంపై తీవ్ర భారం పడుతుందని, ఆర్థిక మిగులు సమస్యల్లో పడుతుందని అధ్యక్షుడు మిలే విమర్శలు చేశారు. ఈ బిల్లును దిగువసభ ఇంతకుముందే ఆమోదించింది. 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన ప్పటినుండీ మిలే పెన్షన్ సంస్కరణలను వ్యతిరేకిస్తున్నారు. గత ఏడాదిలో కూడా ఈపెన్షన్ సంస్కరణల బిల్లును మిలే వీటో చేశారు. వలసలను కూడా అరికడుతూ ఒక చట్టంపై ఆయన సంతకం చేశారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టే పేరుతో ఆయన ప్రజలకు మేలు చేసే అనేక ప్రయోజనాలపై కోతలు విధించారు. దీంతో ప్రజలు వీధుల్లోకి వచ్చారు.

# రాజకీయ మనుగడ కోసమే యుద్ధం

### గాజాపై ఎన్‌వైటి నివేదిక



**ఢాకా:** ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత, రాజకీయ ఉనికి సమస్య ఏర్పడినందువల్లనే గాజాలో యుద్ధాన్ని కొనసాగిస్తూ కాల్పుల విరమణకు మొండివైఖరి అవలంబిస్తున్నారని 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక (ఎన్‌వైటి) మ్యాగజైన్ ఇన్వెస్టిగేషన్ నివేదిక తెలియజేసింది. ఎన్‌వైటి శనివారంనాడు ఈ నివేదికను ప్రచురించింది. ఇజ్రాయెల్,అమెరికా, అరబ్‌దేశాలకు చెందిన 110 మంది అధికారులు, ప్రముఖుల ఇంటర్వ్యూలు, అనేక ప్రభుత్వ ఫైళ్ళు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఈ ఇన్వెస్టిగేషన్ నివేదిక రూపొందించారు. ఈ వారంలో నాలుగురోజులపాటు దోహాలో హమాస్‌తో పరోక్ష చర్చలకు ఒక బృందాన్ని నెతన్యాహూ పంపారు. తానుకూడా అమెరికా పర్యటనకు వెళ్ళి ట్రంప్‌ను కలిశారు. హమాస్ దాదాపు చాలా వరకూ రాజీ పడినప్పటికీ దోహా చర్చల్లో ఆయన బృందం పట్టువిడుపులు లేకుండా వ్యవహరించింది. సైన్యాన్ని ఉపసంహరించేందుకు ఆయన తిరస్కరించారు. దేశంలో తన కూటమిలో ఉన్న పచ్చిమితవాదులను దూరం పెట్టి అణగదొక్కేందుకే చర్చలను సాగదీస్తున్నారని నివేదిక తెలిపింది.

2023 అక్టోబరు ఏడోతేదీన హమాస్ ఉగ్రవాదులు దుందుడుకుతనంతో దాడులు చేసిన తర్వాత ఆయనకు తీవ్ర సానుభూతి వచ్చింది. తర్వాత గాజాలో యుద్ధాన్ని కూడా కొంతమేరకు సమర్థించారు. చివరకు అది మితిమీరి మానవ సామూహిక హత్యాకాండకు దారితీయడంతో ప్రపంచవ్యాప్తంగా ఆయనకు వ్యతిరేకత వ్యక్తమైంది. అతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఆయనపై అరెస్టు వారెంటు జారీ చేసింది. స్వదేశంలో ఆయన అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. గతనెలలోనే అతికొద్ది తేడాతో పార్లమెంటులో పదవీగండం తప్పించుకున్నారు. దేశంలో బందీల కుటుంబాలు, వారి స్నేహితులు, సామాన్య ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. హమాస్ రాజీ పడిందని, అందుకు అనుగుణంగా సమగ్ర ఒప్పందం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నప్పటికీ నెతన్యాహూ మనుగడ పోరాటం చేస్తున్నారు. తన మనుగడ కోసమే ట్రంప్ పేరును నోబెల్ బహుమతికి సిఫార్సు చేశారు. అధికారంలో లేకపోతే ఆయన ప్రాణాలకు చాలా పెద్ద ముప్పు కూడా ఉంది. దేశంలో పెరుగుతున్న వ్యతిరేకత, నిరసన ప్రదర్శనలనుండి తప్పించుకోవడానికి న్యాయవ్యవస్థను బలహీన పరిచేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను అవకాశంగా తీసుకుని హమాస్ సహా ఇతర శత్రుదేశాలు ఇజ్రాయెల్‌లో అంతర్గత అల్లర్లకు అస్థిరతకు ఆజ్యం పోసేందుకు సిద్ధపడుతున్నాయని 2023 జులైలోనే ఆయనకు ఒక సీనియర్ జనరల్ ఇంటిలిజెన్స్ సమాచారాన్ని తెలియజేశారు. దీనిని ఆయన పట్టించుకోలేదు. ఆ తర్వాత అక్టోబరులో హమాస్ దాడి జరిగింది. కానీ దాడి తర్వాత ఆయన అధికారులను తప్పుపట్టారు. ఇజ్రాయెల్ రక్షణలో సైనిక జనరల్స్ ఘోరంగా విఫలమయ్యారని నెతన్యాహూ విమర్శించారు.

# ఆహారకేంద్రంపై దాడిలో 30 మంది మృతి

### 24 గంటల్లో 143 మంది విగతజీవులు



**డైర్ అల్ బలాహ్ :** గాజాలో ఆహారం పంపిణీ చేస్తున్న సహాయ కేంద్రంపై ఇజ్రాయెల్ సైనికులు అమానుష దాడికి పాల్పడ్డారు. చేతుల్లో గిన్నెలు పట్టుకుని ఆహారంకోసం ఆశగా పడిగాపులు పడుతున్న ప్రజలపై శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో 30 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఇతర ప్రాంతాల్లో మరో 35 మంది మరణించారని గాజా ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీంతో గడచిన మే నెల నుండి ఆహార కేంద్రాలవద్ద ఎదురుచూస్తున్న అమాయక ప్రజలపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో మరణించినవారిసంఖ్య 780కి పెరిగింది. మార్చిమొదటివారంలో గాజాలో కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మార్చి 18న ఇజ్రాయెల్ సైన్యం తిరిగి యుద్ధం ప్రారంభించింది. అప్పటినుండీ దాదాపు నాలుగు నెలల్లో 8000 మంది పాలస్తీనియన్లు మరణించారు. శనివారంనాటికి గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించి 645 రోజులు పూర్తయ్యాయి. అదేవిధంగా ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో సెటిలర్స్ చేసిన దాడుల్లో ఇద్దరు పాలస్తీనియన్లు మరణించారు.

2023 అక్టోబరు ఏడో తేదీన హమాస్ ఉగ్రవాదులు సామూహికంగా ఇజ్రాయెల్‌లోకి చొరబడి విచక్షణారహితంగా కాల్పులు జరిపి 1200 మందిని చంపారు. మరో 251 మందిని అపహరించుకుపోయారు. వీరిలో వివిధ దేశాలకు చెందిన ఇజ్రాయెల్ జాతీయులు న్నారు. 21 నెలల తర్వాత ఇప్పటికీ 50 మంది ఇజ్రాయెలీలు హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. వీరిలో 20 మంది మాత్రమే సజీవులుగా ఉండి ఉంటారని ఇజ్రాయెల్ విశ్వసిస్తోంది. కాగా గాజాలో ఐడిఎఫ్ యుద్ధం ప్రారంభించిన తర్వాత ఇప్పటివరకూ 57,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. మరో 14,000 మంది ఇప్పటికీ శిథాలాల్లో చిక్కుకుని విగతజీవులుగా ఉన్నారు. దోహాలో ఇటీవల నాలుగు రోజులు చర్చలు జరిగిన తర్వాత హమాస్–ఇజ్రాయెల్ ప్రతినిధివర్గాలు పరోక్ష చర్చల్లో ఎవరి షరతుకు వారు కట్టుబడి ఉండటంతో చర్చలు సఫలం కాలేదు. ఒప్పందం చేసుకునేందుకు హమాస్ సుముఖత వ్యక్తం చేసి రాజీ పడింది. 10 మంది బందీల విడుదలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన తర్వాత కూడా ఇజ్రాయెల మొండివైఖరితో వ్యవహరిస్తోందని హమాస్ విమర్శించింది. ఈ పరిస్థితులో చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది.

**48గంటల్లో 250 హమాస్ స్థావరాలపై ఐడిఎఫ్ దాడి**

గడచిన 48 గంటల్లో 250 ఉగ్రవాద కేంద్రాలపై వైమానిక దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడిఎఫ్) శనివారంనాడు ప్రకటించింది. ఆయుధాలు నిల్వచేసిన కేందారలపైనా, ఉగ్రవాదుల భవంతులు, గుహలు, యుద్ధట్యాంకుల విధ్వంసక వాహనాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. వందలమంది ఐడిఎఫ్ సైనికులు గాజాలో దాడులు, గాలింపు కొనసాగిస్తున్నారు. గాజా ప్రజలను సముద్ర తీర ప్రాంతంలోకి అనుమతించేదిలేదని, వారిపై తీవ్ర ఆంక్షలు విధించామని కూడా పేర్కొంది. 21 నెలలుగా సముద్రతీరరంపై నిఘా కొనసాగుతోందని తెలిపింది. జాలరులను, స్నానాలు చేసేవారికి సముద్రతీరంలోకి రాకుండా కట్టుడిచేసినట్లు తెలిపింది. అదేసమయంలో హమాస్ మంత్రివర్గం ఒక ప్రకటన చేస్తూ గడచిన 48 గంటల్లో 143మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయెల్ చంపేసిందని పేర్కొంది. అంతర్జాతీయ ప్రపంచం స్పందించాలని కోరింది.

# కరాచీ స్టీల్‌మిల్స్ పునరుద్ధరణ ఒప్పందం

### పాక్–రష్యా వాణిజ్యంలో కొత్త అధ్యాయం



**ఇస్లామాబాద్ :** కరాచీలో స్టీలు మిల్స్ (పిఎస్‌ఎం) ప్రాజెక్టు ఆధునీకరణ, పునరుద్ధరణకు పాకిస్థాన్–రష్యా మధ్య ఒప్పందం కుదిరింది. 52 సంవత్సరాలక్రితం పూర్వపు సోవియట్ యూనియన్ సహాయంతో కరాచీలో స్థాపించిన, ఈనాడు మూతపడిన స్టీలుమిల్లును ఇప్పుడు ఆధునీకరిస్తారు. పాకిస్థాన్‌లో స్టీలు పరిశ్రమ ద్వారా ఉత్పత్తి కార్యకలాపాలను విస్తరించాలన్న ఒప్పందం మేరకు రెండు దేశాలమధ్యా ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలలో కొత్త శకం మొదలైంది. ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయని పాకిస్థాన్ ప్రకటించింది. పాకిస్థాన్ ప్రధానమంత్రి విదేశీ వ్యవహారాల సహాయకుడు తారిక్ ఫతేమీ సారథ్యంలో మాస్కో వెళ్ళిన బృందం బుధవారంనాడు రష్యా ఉప ప్రధానమంత్రి అలెక్సీ ఒవర్చుక్‌తో ఈ ఒప్పందంపై సంతకాలు చేసింది. పాకిస్థాన్‌లో స్టీలు మిల్లుల ప్రైవేటీకరణకు చాలాసార్లు ప్రయత్నాలు జరిగినప్పటికీ ప్రభుత్వం మాత్రం అందుకు ఇష్టపడలేదు. ఈ కొత్త ఒప్పందంలో భాగంగా పాకిస్థాన్‌లో స్టీల్ ఉత్పత్తుల విస్తరణ, ఎగుమతులకు వీలుగా ఆధునీకరణ చర్యలు చేపడతారు. 2008–09 ఆర్థిక సంవత్సరంలో ఈ పిఎస్ఎం 16.9 బిలియన్ పాకిస్థాన్ రూపాయల నష్టాన్ని నమోదు చేసింది. తర్వాత ఐదేళ్ళలో ఈ నష్టం 118.7 బిలియన్ రూపాయలకు చేరింది. ఆ తర్వాత వచ్చిన సైనిక ప్రభుత్వాలు, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ పరిశ్రమను విజయవంతంగా నిర్వహించడంలో విఫమయ్యాయి. కానీ పిటిఐ నాయకుడు ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం చైనా–రష్యాలతో సంప్రదించి ఈ పరిశ్రమ పునరుద్ధరణకు గట్టి ప్రయత్నం చేసింది.

# ఉత్తరకొరియాను టార్గెట్ చేస్తే ఊరుకోం

### అమెరికా,ద.కొరియా,జపాన్‌లకు రష్యా హెచ్చరిక



**వోన్సాన్ :** ఉత్తరకొరియాను లక్ష్యంగా చేసుకుని ఒక భద్రతా కూటమిగా ఏర్పడితే ఊరుకునేదిలేదని మూడు దేశాలకు రష్యా హెచ్చరించింది. అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలు మూడూ ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా ఒక భద్రతా కూటమిగా ఏర్పడితే సహించేదిలేదని రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లోవరోవ్ హెచ్చరించారు. ఈ మూడుదేశాలూ ఉత్తర కొరియా చుట్టూ చేరి కూటమిగా ఏర్పడి ఆ దేశ భద్రతకు సమస్యలు తెస్తున్నాయన్నారు. కూటమి సంబంధాలను ఏ దేశానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేసినా సహించేదిలేదని అన్నారు. ఆయన శనివారంనాడు ఉత్తరకొరియా నగరం వోన్సన్‌లో పర్యటించారు. ఉత్తర కొరియా విదేశాంగమంత్రి ,చో సన్ హుయ్‌తో లోవరోవ్ చర్చలు జరిపారు. రష్యా సైనిక చర్యల లక్ష్యాలకు ఉత్తర కొరియా తన పూర్తి మద్దతు తెలియజేసిందని లోవరోవ్ చర్చల అనంతరం పత్రికాగోష్ఠిలో చెప్పారు. ఉత్తర కొరియా చుట్టూ నెలకున్న సంక్షోభ పరిస్థితులపై తాము ఇద్దరం చర్చించామని చెప్పారు. అదేవిధంగా రష్యా కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేసేందుకు ఉత్తర కొరియా సైనికులు చేసిన సహాయానికిగాను మరోసారి ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు లోవరోవ్ చెప్పారు.

## రాష్ట్రాలు అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలు పరస్పరం సహకరించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెంది తద్వారా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని సిఎం చెప్పారు. 'రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం పలు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఆవలివైపున రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తాం. ఔటర్ రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను ప్రతిపాదించాం' అని మౌలిక సదుపాయాల కల్పనపై సిఎం వివరించారు. గతంలో తెలంగాణ రాష్ట్రం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై సిఎం ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం వడ్డీల కారణంగా తిరిగి చెల్లింపులు భారంగా మారి రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయాన్ని ఖర్చు చేయాల్సి వస్తోందని, అధిక వడ్డీకి తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నామని ప్రొఫెసర్ ఎస్.మహేంద్రదేవ్‌కు సిఎం చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం పునాది

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల హక్కులను కాపాడడంలో న్యాయమూర్తులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు . డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని జసిస్ట్ గవాయ్ అన్నారు. భారత న్యాయ విద్యార్థులు, యువ న్యాయవాదులు, రాజ్యాంగ విలువలను అవగాహన చేసుకుని, సమాజంలో నైతికత, సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలన్నారు. విదేశీ డిగ్రీల కోసం మాత్రమే వెళ్లకుండా, దేశీయ న్యాయ విద్యను బలోపేతం చేయాలని సూచించారు. ఈ తరహా సదస్సులు రాష్ట్రంలో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడంలో సహాయపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ హైకోర్టు ప్రస్తుత కార్యనిర్వాహక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ ఎంత మంచి రాజ్యాంగమైనా, అమలు చేసే వారు మంచివారు కాకపోతే అది విఫలమవుతుందని డాక్టర్ అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. రెండేళ్ల పాటు సుదీర్ఘ చర్చల అనంతరం రూపొందించబడిందని, ప్రజలే రాజ్యాంగాన్ని స్వీకరించారని, ప్రజలే దాని రక్షకులని పేర్కొన్నారు. 'ఇండిపెండెన్స్ ఆఫ్ ది జుడీషియరీ' అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్య చట్టానికి ఆధారమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నర్సింహ్మా అన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ విశిష్టత, సమానత్వ భావానికి ఆయన ఇచ్చిన ప్రాముఖ్యతను గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధ వ్యవస్థల స్వయం ప్రతిపత్తిని పాలకులు ప్రభావితం చేయకుండా రక్షించాలన్నదే ముఖ్య ఆవశ్యకత అంబేద్కర్ లక్ష్యమని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన అంబేద్కర్ పోస్టర్ కవర్‌తోపాటు భారత రాజ్యాంగంలోని ఆర్ట్ గ్యాలరీలతో రూపొందించిన పోస్టల్ స్టాంప్‌ను జస్టిస్ గవాయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లా విద్యార్థులు, అధ్యాపకులు, రాజ్యాంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు. తొలుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌తో పాటు అతిథులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.



# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సొంత అత్తను హత్య చేయించిన అల్లుడు

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సొంత అత్తను అల్లుడు హత్య చేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన సంఘటన సిద్దిపేట జిల్లా తోగుట మండలం పెద్దమసాన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం సిద్దిపేట పోలీస్ కమీషనర్ బి.అనురాధ విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. తోగుట మండలం పెద్దమసాన్ పల్లికి చెందిన తాళ్ల వెంకటేష్ (32) తన అత్తమ్మ తాటికొండ రామవ్వను జులై 7న ఎదో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసులో భాగంగా సిసి కెమోరాలను, టెక్నాలజీని ఉపయోగించి అల్లుడైన తాళ్ళ వెంకటేష్‌ను విచారించగా తన స్నేహితుడైన తాళ్ళ కరుణాకర్‌కు రూ.1 లక్ష 30 వెయ్యిల రూపాయాలు అప్పుగా ఇచ్చాడు.ఫౌల్ట్రీ ఫాం పెట్టి, వ్యవసాయానికి సుమారు రు.22 లక్షల వరకు నష్టం రావడంతో వికలాంగురాలైన అత్తమ్మ రామవ్వ (50) సిద్దిపేట పోస్టాఫీసులో రూ.755 చెల్లించి రూ.15 లక్షల ఇన్సూరెన్స్, ఎస్‌బిఐలో సంవత్సరానికి రూ.2 వేలు చెల్లించి రూ.40 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌ను చేయించాడు. రూ.5 లక్షల రైతు బంధు భీమాకు సంబంధించి కరుణాకర్ తండ్రి పేరున ఉన్న 28 గుంటల భూమిని కూడా అత్తమ్మ పేరునా చేపించాడు. ఏదైనా వెహికిల్‌తో తన అత్తమ్మను గుద్ది చంపేసి ప్రమాదావశాత్తు మరణించిందని నమ్మించి ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకుందామని పథకంతో తాళ్ళ కరుణాకర్‌తో విషయం చెప్పి అత్తమ్మను కారుతో గుద్ది చంపెస్తే తను ఇవ్వవలసిన రూ.1లక్ష 30 వేలు ఇవ్వవలసిన అవసరం లేదని ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చాక సమానంగా పంచుకుందామనగానే కరుణాకర్ ఒప్పుకున్నాడు. అనుకున్నట్టుగానే పథకం ప్రకారం జులై7న కరుణాకర్ వెహికిల్ అద్దెకు తీసుకోని వెహికిల్ నెంబర్ కనిపించకుండా స్టిక్కర్ వేసి తు క్యాపూర్ గ్రామానికి కొద్ది దూరంలో ఉండగా వెంకటేష్ తన అత్తమ్మను తీసుకోని తమ భూమి వద్ద రోడ్డు పక్కన కూర్చుండ పెట్టాను వెహికిల్‌తో గుద్ది చంపేయ్ అని వాట్సాప్ కాల్ ఫోన్ చేయడంతో కరుణాకర్ రోడ్డుపైన కూర్చు న్న రామవ్వను కారుతో వేగంగా గుద్ది చంపి వెళ్ళిపోయాడు. అనంతరం వెంకటేష్ రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడు. గజ్వేల్ ఏసిపి నర్సింహులు అ తి త్వరలోనే చాకచక్యంగా వ్యవహరించి తోగుట సిఐ లతీఫ్,ఎస్ఐ రవికాం త్ రావు,పోలీస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.

## కాంగ్రెస్ నెరవేర్చింది

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని తెలిపారు. హైదరాబాద్‌లోని సిఎం నివాసంలో శనివారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,ఇతర నాయకులు సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా వారు స్థానిక సంస్థల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురానుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాడు దళితులు,వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ నెరవేర్చిందన్నారు. కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారని, రాహుల్ గాంధీ మాట మాకు శిలా శాసనం..నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత మాది అన్నారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని ఏడాదిలో పూర్తి పారదర్శకంగా కులగణన పూర్తి చేయడమే కాకుండా .ఫిబ్రవరి 4ని సామాజిక న్యాయ దినోత్సవం గా ప్రకటించుకున్నామని తెలిపారు. కులగణనకు తాము వ్యతిరేకమని బిజెపి గతంలో సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలనిజంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు16 పార్టీలు మద్దతు ఇచ్చాయని, మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026 లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు. .తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసిందన్నారు. బిసి రిజర్వేషన్లపైమాకు చిత్తశుద్ధి లేదని మాకు కాదు బిజెపికి అన్నారు. బిసి రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ చేరి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్య దీనిని సాధించాలన్నారు. .ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడినని సిఎం పేర్కొన్నారు. ..ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బిజెపిమంత్రులు ప్రశ్నించి వాళ్ల నిబద్ధతను చూపించాలన్నారు. రిజర్వేషన్ల కోసం ఏం చేయాడానికికైన తాను సిద్ధమని ఏం చేయాలో చెప్పండని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసిఅధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రి కొండా సురేఖ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దూరం చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వాన సంఘం చైర్మన్ బి.ఎస్.రాంబాబు, కొటక్ మహీంద్రా బ్యాంక్ సిహెచ్‌ఆర్ఓ అనుపమ్ కౌర, ఇఆర్ విభాగం హెడ్ రావ్‌సాహెబ్ కంగనే, కెపిబిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి జయనాధ్, ఎఐకెబిఇఎ ప్రధాన కార్యదర్శి కె.జి.ఫణీంద్ర, ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎ.ఆర్.సుజిత్ రాజు, కెఎంబిఓఎ ప్రధాన కార్యదర్శి జితేంద్రప్రసాద్ షా, కెఎంబిపిడబ్లు ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేష్ బాబు తదితరులు ప్రసంగించారు. సభలో సిహెచ్.వెంకటాచలం ప్రసంగిస్తూ ఉద్యోగుల శ్రమను మరింతగా దోపిడీ చేయడానికి పది గంటల పని విధానాన్ని తెచ్చేందుకు కార్పొరేట్ శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పోరాటాలతో సాధించుకున్న 8 గంటల పని విధానం స్థానంలో 10 గంటల విధానాన్ని తీసుకువచ్చేందుకు పాలకులు, కార్పొరేట్ శక్తులు వ్యూహాలు రచిస్తున్నారని, ఇలాంటి చర్యల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆదివారంనాడు ఇంట్లో ఉద్యోగులు భార్యను ఎంత సేపు చూస్తారని, వారానికి 90 గంటలు పనిచేయాలని ఎల్అండ్‌టి సిఈఓ సుబ్రమణ్యం చేసిన వ్యాఖ్యల పట్ల వెంకటాచలం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక సంఘాలు ఉండొద్దని పాలకులు భావిస్తున్నారని, అసంఘటిత రంగంలో ఉన్న దాదాపు 40 కోట్ల మంది కార్మికులకు సంఘాలే లేవని, సర్వీస్ కండిషన్లు లేవని, వారు పనిచేస్తున్న గంటలకు లెక్కనే లేదని, సామాన్య ప్రజల జీవన పరిస్థితులు దయనీయంగా, వివక్షపూరితంగా, దోపిడీకి గురవుతున్నాయని, ఈ పరిస్థితులను కూడా ఉద్యోగులు దృష్టిలో ఉంచుకుని మొత్తం కార్మికవర్గం ప్రయోజనాల కోసం విస్తృత పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో సామాన్య ఖాతాదారుల సంఖ్య, సామాన్య ప్రజలకు సేవలు తగ్గడం లాభాలు, మార్కెట్ వాటా తగ్గడం ఈ సంస్థల మనుగడకు ప్రమాదమని, క్రమంగా బ్యాంకులు కార్పోరేటీకరణకు దగ్గరవుతున్నాయని అర్థం చేసుకోవాలని, పరిస్థితుల్లో మార్పుల కోసం చర్యలు చేపట్టాలన్నారు. బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకించిన వారే ప్రస్తుతం దేశాన్ని పరిపాలిస్తుండడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగులు, కార్మికులకు అవసరమైన వేతన సవరణ, సదుపాయాలు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, యూనియన్ల సహనాన్ని పరిక్షిస్తున్నాయన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల విధానాలు ఉద్యోగులు, కార్మికుల స్థితిగతులను మారుస్తున్నాయని, ఈ నేపథ్యంలో పాలకులను రాజకీయంగానే ఎదుర్కోవాలన్నారు. సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రైవేటు బ్యాంకులను జాతీయకరణ చేయాలని, అన్ని బ్యాంకులలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను నియమించాలని, అవసరమైన సదుపాయలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుపమ్ కౌర మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో పోటీకి తట్టుకుని నిలబడాలని, మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగులు కూడా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కొటక్ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై బ్యాంక్ సానుకూల నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. మహాసభలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎపిటిబిఇఎఫ్) అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ భాస్కర్, ఉప ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, కార్యదర్శి జి.నల్లపరెడ్డి పాల్గొన్నారు.

## చర్చలు విఫలం!

(మొదటి పేజీ తరువాయి)

అందరిలో ఆశలు రేకెత్తించారు. హమాస్ ప్రకటనలు కూడా ఎంతో సానుకూలంగా కనిపించాయి. 10 మంది బందీల విడుదలకు, 18 మృతదేహాల స్వాధీనానికి హమాస్ సుముఖత వ్యక్తం చేసింది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దాని భాగస్వామ్య సహాయ సంస్థల ద్వారా మాత్రమే గాజాలో ఆహార పంపిణీ జరగాలని, ఇజ్రాయెల్, అమెరికా నాయకత్వంలోని సహాయ సంస్థల జోక్యం ఉండకూడదని హమాస్ నిర్ద్వంద్వంగా స్పష్టం చేసింది. ఆహార కేంద్రాలవద్ద ఆకలితో వేచి ఉన్న ప్రజలపై దాడులుచేసి ఇప్పటివరకూ 780 మందిని ఇజ్రాయెల్ సైన్యం చంపడాన్ని హమాస్ ఖండించింది.

## హాస్యాస్పదం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. బిఆర్ఎస్‌లో దెయ్యాల పీడ ఉందా? లేక దెయ్యాలే పనిచేస్తున్నాయా? కవిత సూటిగా చెప్పాలన్నారు. రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి పులి కాదని, బిఆర్ఎస్‌లో నైతికత ఉండి ఉంటే, కవిత ఇప్పటివరకు రాజీనామా చేసి ఉండాల్సిందన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇది సామాజిక న్యాయానికి నాంది పలికే చారిత్రాత్మక ఆర్డినెన్స్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో కవిత లిక్కర్ స్కామ్‌లో ఊసలు లెక్కపెడుతున్నారన్నారు. బిఆర్ఎస్ హయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని బిల్లులకు బిఆర్ఎస్ మద్దతు తెలిపిందని కవితకు గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. దేశ చరిత్రలోనే బిసిలకు అత్యధికంగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు. బిసిల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, గతంలో తానే కామారెడ్డిలో బిసి డిక్లరేషన్‌ను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బిసిల పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని బిసి నేతకు ఇవ్వకుండా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తికి కట్టబెట్టినప్పుడే ఆ పార్టీ చిత్తశుద్ధి తేలిపోయిందన్నారు. బిసిలు ఇప్పుడు వారి వాటా వారు అడిగే స్థాయికి వచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నదని, బిసి రిజర్వేషన్లు సాధ్యం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఇక ఎవరు దొంగలు? ఎవరు హీరోలు? అన్నది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల అమలుకు తాము ఎంతగా కట్టుబడి ఉన్నామో ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు.

## త్వరగా భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఒక వైపు భూసేకరణ మరో వైపు పునరావాస పనులలో జాప్యం లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన ఆయన నిర్మాణంలో ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించేందుకు అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో అంచనాలపై ప్రభావం చూపుతూ రెట్టింపు అవుతుందన్నారు. భూసేకరణలో ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించేందుకు భూములు కోల్పోయో రైతులతో సహృద్భావ చర్చలు జరపాలన్నారు. నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాల పై పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పాలనా పరమైన అంశాలలో ఎటువంటి పోరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పనులలో అలసత్వం వహిస్తే అంచనాలు పెరుగు తాయన్నారు. పాలమూరురంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలంలో సంభవిస్తున్న నీటి ప్రవహాలతో రాష్ట్రంలోని జలాశయాలలో పెరుగుతున్న నీటి మట్టాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజేంద్రనగర్ లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను మరింత బలోపేతం చెసే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగు నీటి నిర్వహణలో శిక్షణతో పాటు పరిశోధన కు కీలక కేంద్రంగా ఉందన్నారు. అటువంటి ఇనిస్టిట్యూట్‌కు చెందిన భూమి కబ్జాకు గురైందని తక్షణమే సర్వే జరిపి అక్రమ కబ్జాలను తొలగించాలన్నారు. సకాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ప్రజాధనాన్ని సమర్థవంతంగా సద్వినియోగం చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎసిబి కి చిక్కిన పంచాయతీ ఎఇ



**ప్రజాపక్షం/ముత్తారం :** మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పంచాయతీ రాజ్ ఎఇ జగదీష్, ఓదెల మండలం బయమ్మపల్లికి చెందిన కాంట్రాక్టర్ కావేటి రాజు వద్ద రూ.90,000/– లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని 15 లక్షల సిసి రోడ్డు అభివృద్ధి పనుల కొరకు, 90 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, అవినీతి శాఖ అధికారులను సంప్రదించినట్లు రాజు తెలిపాడు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్నటువంటి ప్రధాన రహదారిపై, కాంట్రాక్టర్ కావేటి రాజ నుంచి, ఎఇ జగదీష్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి**

ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, వారి అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కళ్యాణల, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. పేదకుటుంబాలు రెండు పూటలా కడుపునిండా హాయిగా తినేందుకు సన్న బియ్యాన్ని ఇస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలెండర్, రైతు భరోసా, రైతురుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు అందిస్తోందని చెప్పారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా రేషన్ కార్డుల గురించి పట్టించుకోకపోవడంతో ఎందరో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టాలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు అందిస్తుందన్నారు.

బిఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల్లో ముంచిందని, దీనిని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శక్తికి మించి పనిచేస్తూ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని చెప్పా రు. కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు తన హయాంలో కృషి జరిగిందని, మొన్నటి వరకు పలు సర్వేలు ఇక్కడ చేశారని, అనివార్య కారణాల వల్ల అది ముందుకు సాగడం లేదని చెప్పారు. కేంద్రమంత్రితో దీనిపై చర్చించి కూనంనేని సహాయ సహకారాలతో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. కార్మిక వర్గానికి మేలు చేసేందుకు మూలనపడ్డ స్పాంజ్ ఐరన్ పునరుద్ధరణకు కృషి చేస్తామని, సింగరేణిలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చాయని, వాటిపై త్వరలో విచారణ చేయిస్తామన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని గతంలో ఈ జిల్లాకు మంజూరు చేయించానని, పదేళ్లపాటు అధికారంలో ఉన్న కెసిఆర్ దానిని కనీసం పట్టించుకోలేదన్నారు. త్వరలో దాని ఏర్పాటుకు పూర్తి చర్యలు తీసుకుంటామని, ఇక్కడ ఏర్పడితే విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతాయని, ఇక్కడి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిత్యం ప్రజలతో మమేకమై ఉంటారని, పేద ప్రజల కష్టాలు తెలిసినవాడని, సమస్య పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తారని చెప్పారు. ఆనాటి ప్రజాప్రతినిధి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అన్ని వర్గాల పేదలకు సమన్యాయం దక్కుతుందన్నారు. ముందుగా ఆమెకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

క్రేన్ ద్వారా రేణుకకు గజమాల వేశారు. అనంతరం మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం పాల్వంచలోని కెటిపిఎస్ కర్మాగారాన్ని సందర్శించారు. అధికారులతో నూతన ప్లాంట్ ఏర్పాటుపై చర్చించారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు నూతనంగా 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభ మవుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె సాబీర్ పాషా, నాగసీతారాములు, వాసిరెడ్డి మురళి, మండే వీర హనుమంతరావు, నాయకులు నాగసీతారాములు, కొత్వాల శ్రీనివాసరావు, యడవెల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాదులు నిరంతరం సమర్థతను నిరూపించుకోవాలి

## నల్సార్ యునివర్సిటి స్నాతకోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** న్యాయవాద వృత్తి పలు సవాళ్లతో కూడుకొన్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ అన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ యునివర్సిటిలో శనివారం జరిగిన 22వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం తమకు తాము సమర్థతను నిరూపించుకోవాలని, దీనికోసం కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యను అభ్యసిస్తున్న వారి సంఖ్య ఏటా పెరుగుతోందని, మారుతున్న కాలానుగుణంగా సమాజంలో ప్రవేశించిన ఎఐ, డేటా ప్రైవసీ విషయాల్లో అనుకూల ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయని, సరైన మార్గదర్శకత్వం ఉంటేనే నైపుణ్యత మెరుగవుతుందని సూచించారు. మెంటార్ షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలని, వృత్తిని, చేసే పనిని ప్రేమించినప్పుడే సరైన ఫలితాలను సాధించగలుగుతామని జస్టిస్ గవాయ్ అన్నారు. న్యాయస్థానాల్లో పలు కేసులు దశాబ్దాల పాటు కొనసాగటం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. వర్ణ వివక్షత, సామాజిక వివక్షత వంటి అణచివేత వ్యవస్థలను సవాలు చేసిన న్యాయవాదుల వారసత్వాన్ని స్నాతకులు స్వీకరించాలని ఆయన ఉద్భోధించారు. పరివర్తన సాధనంగా చట్టానికి ఉన్న సామర్థ్యాన్ని న్యాయవాదులకు గుర్తు చేసారు. కేవలం ఉన్నత నైపుణ్యాల కారణంగానే కాకుండా సృజనాత్మకత, నిర్మాణాత్మకత ఉంటే న్యాయవాద వృత్తిలో విజయం సాధ్యమన్నా రు. బలమైన చట్టపరమైన పునాదులపై ఆధారపడాలని గ్రాడ్యుయేట్లను కోరారు. నైతికత, సమర్థులైన న్యాయవాదులను రూపొందించటంలో నల్సార్ యునివర్సిటి కీలకపాత్ర వహిస్తోందన్నా రు. దేశ న్యాయ వ్యవస్థ ప్రయోజనాలకోసం దేశంలో ఉత్తమ న్యాయవాదులను నిలుపుకోవటం, పెంపొందించుకోవటం ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు విశ్వవిద్యాలయ వార్షిక నివేదికతో పాటు గత ఏడాది సాధించిన విజయాలను తెలియచేసారు. విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు, సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉందన్నారు. డిగ్రీలు పూర్తి చేసుకొన్న విద్యార్థులు జీవితంలో తమ వృత్తిలో నిబద్ధతతో ముందుకు సాగాలని కాంక్షించారు.



తెలంగాణా రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటి ఛాన్సలర్ జస్టిస్ సుజోయ్ పాల్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పిఎస్ నరసింహలు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో 460 డిగ్రీలు, ఎల్‌ఎల్‌ఎం, ఎంబిఎ, ఎంఎ, బిఎఎల్‌ఎల్‌బి, బిబిఎలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 58 మందికి బంగారు పతకాల ను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా పిల్లల హక్కులు, తులనాత్మక క్రిమినల్ చట్టాలు, కాంట్రాక్టులపై చిత్రపరమైన హ్యాండ్ బుక్, నల్సార్ లా సమీక్ష, జర్నల్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎన్. వాసంతి బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ గవాయ్ రాజ్యాంగ ప్రధాన రక్షకులు

**ఎంపి మల్లు రవి**




**ప్రజాపక్షం/హైదరాబాద్:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ రాజ్యాంగ ప్రధాన రక్షకులు అని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి అన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం దేశంలో అతిపెద్ద సమస్య రాజ్యాంగం మీద దాడి జరగడం హేయమైన చర్య అని అన్నారు. ఈ విషయంపై పార్లమెంట్ లోపల, వెలుపల పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందన్నారు. ఇలాంటి తరుణంలో జస్టిస్ గవాయ్ ఉస్మానియా యూనివర్సిటీలో రాజ్యాంగం అంబేద్కర్ కంట్రిబ్యూషన్ మీద లెక్చర్ ఇవ్వడానికి రావడాన్ని ఆహ్వానిస్తున్నానన్నారు. గవాయ్ చెప్పిన వివరాలు అందరూ తెలుసుకోవాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వంలో కొంతమంది రాజ్యాంగ అతీత శక్తులుగా పనిచేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గవాయి పదవీ బాధ్యతలు చేపట్టాక.. ఎస్‌సిఎస్‌టి బిసి రిజర్వేషన్లు అమలు గురించి అనేకసార్లు మాట్లాడారు.గవాయి తండ్రి ఆర్‌ఎస్ గవాయి మహారాష్ట్ర నుంచి లోక్‌సభకు ఎంపికయ్యారు. అంతకుముందు లెజిస్లేటివ్ కౌన్సిల్‌గా పనిచేశారు. ఆ తర్వాత రెండుసార్లు గవర్నర్‌గా పనిచేశారని ఆయన గుర్తుచేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం ప్రభుత్వం ఒక్కో స్కూల్‌కి 200 కోట్లు ఖర్చు పెడుతున్నారని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యా వ్యవస్థలో సరికొత్త మార్పులకు సిఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. 7 లక్షల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు ఒకేసారి మెస్ చార్జీలు పెంచారన్నారు.

# బిసి మేధావులతో తెలంగాణ బిసి కమిషన్ చర్చలు

**రిజర్వేషన్ ఆర్డినెన్స్ అంశంపై**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అందుకు అనుగుణంగా ఒక ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించిన నేపథ్యంలో ఈ అంశంపై బిసి మేధావులతో తెలంగాణ బిసి కమిషన్ సమావేశమై వారి అభిప్రాయాలను, సలహాలను, సూచనలను తీసుకుంది.

హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ మేధావులు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఎదుర య్యే అవాంతరాలు, అందుకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహ రించాల్సిన తీరు గురించి సుదీర్ఘంగా కమిషన్ చర్చించింది. ఈ సమావేశంలో బిసి కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, స్పెషల్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్, పరిశోధన అధికారి జి.లక్ష్మి నారాయణలతో పాటు మేధావులు ఎ.శ్యామ్‌మోహన్, సి.ఆర్ .గౌరిశంకర్, రామనందన్ స్వామి, లక్ష్మణ్ యాదవ్, గంటి చంద్రుడు, పి.నరేంద్రబాబు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను

# ఉద్యమాలతో ఎండగడదాం

**సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి పిలుపు**




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గ సిపిఐ నాలుగవ మహాసభ శనివారం చిక్కడ పల్లిలోని సూర్య నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో ఛాయాదేవి మాట్లాడుతూ సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి, పార్టీ సిద్ధాంతాన్ని, లక్ష్యాలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ జిల్లా సహాయక కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పేదలపై ఆర్థిక భారాలు మోపుతూ, కార్పొరేట్‌కు ఊడిగం చేస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించారు. మత హింసను ప్రేరేపించడం లాంటి చర్యలకు మోదీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. రోజు రోజుకు అదుపు లేకుండా పోతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేందుకు, స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ చేసేందుకు రాష్ట్రంలో పనిగంగలను 8 నుంచి 10 గంటలకు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓను తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం నాయకులు శ్రీమన్, కుమార్ స్వామి, వసీం, హర్షిత్, రజిత, బాబార్, అలిగ మంజుల, సుజాత, మహేష్, కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మహాసభ ముషీరాబాద్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శిగా చెట్టుకింది శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా జె. సురేందర్, వెంకటస్వామిలు ఎన్నికయ్యారు.

# కార్పొరేట్ సంస్థలకు రాయితీలు... సామాన్యులపై ఆర్థిక భారాలు

**మోదీ ప్రభుత్వంపై సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు ఎ.విజయ రాఘవన్**




**ప్రజాపక్షం/హైదరాబాద్:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ, సామాన్యులపై ఆర్థిక భారాలు మోపుతుందని సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయ రాఘవన్ అన్నారు. కార్పొరేట్ సంస్థలు ఎన్నికల సమయంలో బిజెపికి సహకారం అందిస్తున్నాయని విమర్శించారు. హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లోని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతిలతో కలిసి విజయ రాఘవన్ మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనలో విఫలమైందన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిఎస్‌టి విధానం పేదలకు అనుకూలంగా లేదని, నిత్యావసర వస్తువులపై జిఎస్‌టి అధికంగా ఉంటుందన్నారు. బ్రిక్స్ సమావేశం తర్వాత భారత్‌పై అమెరికా సుంకాలను మరింత పెంచిందన్నారు. అమెరికా విధిస్తున్న టారిఫ్‌లపై భారత ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అస్సాం, బెంగాల్‌లో మైనార్టీలపై బిజెపి దాడి చేస్తుందన్నారు.

కేంద్ర మంత్రులు కొందరు విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారన్నారు.మావోయిస్టులను అంత మొందిస్తామని ప్రకటించడం మానవ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. కేరళలో 12 విశ్వవిద్యాలయాలు ఉంటే 11 వర్సిటీలకు విసిలు లేరని, గవర్నర్‌నియమించడం లేదని తెలిపారు. వర్సిటీలకు ఛాన్సలర్‌గా ఉన్న గవర్నర్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో స్వతంత్రంగా ఉద్యమాలు నిర్వహిస్తామని విజయ రాఘవ న్ ప్రకటించారు.. సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు మాట్లాడుతూ అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం లొంగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దక్షిణ తెలంగాణలో సోయా పంట కీలకంగా ఉందన్నారు. అమెరికా సుంకాలకు మోదీ ప్రభుత్వం లొంగిపోతే పంటలు, పాల ఉత్పత్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్ల వ్యాపారం, ఫార్మా పరిశ్రమ నష్టపోయే ప్రమాదం ఉందని, రాష్ట్ర సమస్యలపై డిల్లీకి వెళ్లి ప్రభుత్వ పెద్దలను కలుస్తున్న రేవంత్ రెడ్డి ఈ అంశాలను లేవనెత్తాలన్నారు.

జాన్ వెస్లీ కల్తీ కల్లు ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. బసవతారకం నగర్‌లో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమన్నారు.

# కల్లు కల్తీకి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

**తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కల్లు కల్తీకి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించి కల్లు గీతవృత్తిని రక్షించాలని తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లోని ధర్మబిక్షం భవన్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇటీవల హైదరాబాద్‌లో కల్లుకు బదులు లాభాపేక్షతో రసాయనంతో పానీయాలు తయారు చేయడాన్ని ప్రకృతి పానీయమైన కల్లుతో ముడి పెట్టరాదని కోరారు.

చెట్లపైనుంచి పడి చనిపోయిన వారు, క్షతగాత్రులకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.13కోట్ల బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగాపెండింగ్ లైసెన్సులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు చివరి వారంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి. సాయిల్ గౌడ్ కార్యదర్శులు వేదిక ప్రవేశపెట్టారు.

ఈ కార్యక్రమంలో బొమ్మగాని నాగభూషణం సమన్వయ కార్యదర్శి, కెవిఎల్, పి. రాములు, పి.వీరాస్వామి, చాపల అంజయ్య, బోడోగే సైదులి, వి.రామ్మూర్తి, సతీష్, నాగార్జున,కె, జయరాములు, పబ్బు యాదయ్య,డి జి. నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ ఎస్ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై

# అసెంబ్లీ వేదికపై చర్చకు సిద్ధం

**ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పదేళ్ల బిఆర్‌ఎస్ పాలన.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై అసెంబ్లీ సాక్షిగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ''హరీష్ రావు అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని, సమావేశాల్లో వారి కి సరైన అవకాశం ఇవ్వాలని ఏకపాత్రాభినయం వేయాలని గోదావరి–కృష్ణా జలాల మీద మాట్లాడటానికి సిద్ధం అని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవగాహన లేదు'' అని అంటున్న హరీష్ రావుకు ఆయన సవాల్ విసిరారు. 100 శాతం రండి చర్చించుకుందాం అని చామల అన్నారు. ఇరిగేషన్ మాత్రమే కాదు నీళ్లు, నిధులు, నియామకాలపై చర్చకు సిద్ధం అని అన్నారు. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా పదేళ్ల బిఆర్‌ఎస్ పాలన నీళ్లు, నిధులు, నియామకాలపై తుంగలో తొక్కారన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ ఎస్ నేతలు చిత్తశుద్ధితో పని చేస్తే తెలంగాణ అప్పుల కుప్పగా మారేదీ కాదన్నారు. పదేళ్ల పసిపాప ఎందుకు చిక్కిపోయింది. ఎందుకు ఐసియు కి పోవాల్సి వచ్చిందో ప్రజలకు తెలియాలన్నారు. గోదావరి, బనకచర్ల టాపిక్ తెచ్చి ఆంధ్ర సెంటిమెంట్ రెచ్చగొట్టాలని పిచ్చి ఆలోచనతో బిఆర్ ఎస్ నేతలు ముందుకు వెళ్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో బిఆర్‌ఎస్ నేతల ను 70 ఎంఎంలో వారు చేసిన నేరాలు, ఘోరాలు చూపిస్తాం అని అన్నారు. లోటు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎందుకు అప్పుల పాలయిందో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. నీళ్లకోసం పోరాటం చేసినప్పుడు కృష్ణ పరీవాహక ప్రాంతం 68 శాతం తెలంగాణలో ఉన్నప్పుడు అప్పుడు గాడిద పళ్లు తోమారా? అని ప్రశ్నించారు. 811 టిఎంసిల ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేటాయించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కంప్లీట్ చేయకముందే 22 కోట్ల రూపాయల యాడ్స్‌తో బిఆర్‌ఎస్ ప్రచారం చేసుకుంది ఇది వాస్తవం కాదా అని అన్నారు. నీళ్ల విషయంలో ఆంధ్ర ప్రాంతం వాళ్లు అన్యాయం చేస్తే.. బిఆర్ ఎస్ ద్రోహం చేసిందన్నారు.




**తెలంగాణకు 968టిఎంసిలు, ఆంధ్రకు 511 వాట కేటాయింపు**

పదేళ్లలో 968 టిఎంసిలను వాడుకునే ప్రయత్నం బిఆర్‌ఎస్ హయాంలో జరగలేదని స్పష్టం చేశారు. అధికారం ఉన్నపుడు...అధికారం లేనపుడు కూడా కెసిఆర్ అండర్ గ్రౌండ్‌లో దాక్కున్నాడని ఎద్దేవా చేశారు. తెరచాటున కవిత డ్రామా లు ఆడుతా అంటే ఎవరు నమ్ముతారన్నారు. కెసిఆర్ అతి తెలివితేటల వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందన్నారు.

# మహాలక్ష్మి పథకం అమలు చేయకుంటే ఉద్యమమే

**సోనియాగాంధీకి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్టుకార్డు**

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయకుంటే మహిళా ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం తిమ్మాపూర్ వద్ద జాగృతి నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి కేశంపేట మండలం కాకునూర్, వేములనర్వ గ్రామాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆరా తీశారు. కాకునూర్ గ్రామంలో మహాలక్ష్మి పథకం అమలుకోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి పోస్ట్‌కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.



మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి నెల మహిళలకు రూ.2500ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోస్టుకార్డులను పోస్టుబాక్స్‌లో వేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇస్తామన్న మహాలక్ష్మి పథకం ఎందుకు అమలు చేయడం లేదని, నెలకు రూ.2500ఎక్కడ ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పేరుతో మహిళలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారే తప్పా వారికోసం ప్రత్యేకంగా బస్సులు వేయిస్తున్నారా చెప్పాలని డిమాండ్ చేశారు. సన్న బియ్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారే తప్ప నాణ్యమైన బియ్యం ఎక్కడ ఇవ్వడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి పథకంతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.




## చిరుత ఈత



నదిలో ఈత కొడుతూ ఓ చిరుతపులి ఒడ్డుకు చేరిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో ఆకట్టుకుంటున్నది. ఫారెస్ట్ ఆఫీసర్ పర్వీన్ కస్వాన్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేసిన ఈ డ్రోన్ వీడియో ఈత కొట్టడంలో చిరుత చూపిన ప్రావీణ్యం అబ్బురపరుస్తున్నది. పశ్చిమ బెంగాల్ జల్దాపరా ప్రాంతంలో ఒక చిరుతను సంరక్షించిన అటవీ అధికారులు, అనంతరం దానిని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. సహజంగా ఈ విధంగా జంతువులను తిరిగి అడవుల్లోకి పంపినప్పుడు డ్రోన్ల సాయంతో వాటి కదలికలను పరిశీలిస్తుంటారు. ఆ క్రమంలోనే, చిరుత సిసామారా నదిలో ఈతకొట్టడం, ఆవలి ఒడ్డుకు చేరుకొని, అడవుల్లోకి వెళ్లడం కనిపించింది. సాధారణంగా చిరుతలు ఈత కొట్టవని కొంత మంది కామెంట్ చేస్తుంటే, ఈ దృశ్యం అద్భుతంగా ఉందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలావుంటే, గత సంవత్సరం నాటికి, భారతదేశంలో చిరుతపులి జనాభా 13,874గా నిర్ధారించారు. 2018–2022 మధ్య కాలంతో పోలిస్తే 1.08 శాతం వృద్ధి నమోదైంది. ఒక నివేదిక ప్రకారం ప్రకారం, మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 3,907 చిరుతపులులు ఉన్నాయి. మహారాష్ట్రలో 1985, కర్ణాటకలో 1,879, తమిళనాడులో 1,070 చిరుతలు ఉన్నాయి.

## ప్రకృతి హెచ్చరికలు..




పర్యావరణ మార్పులపై ప్రకృతి హెచ్చరికలు జారీ చేస్తున్నదా? తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు భయంకరంగా మారనుందా? అన్న ప్రశ్నలకు అవుననే సమాధానం చెప్పాలి. ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక ప్రాంతంలో ఆకస్మిక వరదలు, కొండ చెరియలు విరిగిపడడం వంటి ఘటనలు చోటు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. అమెరికాలోని న్యూ మెక్సికోను తాజాగా ఆకస్మిక వరద అతలాకుతలం చేసింది. ఒక ఇల్లు నీటిలో కొట్టుకుపోయిన దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అదృష్టవశాత్తు అందులో నివాసం ఉంటున్న వారు సెలవులకు విహారయాత్రకు వెళ్లడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ఈ ఘటనను, పర్యావరణానికి మనిషి చేస్తున్న నష్టాన్ని గుర్తుచేస్తూ ప్రకృతి పంపిన సందేశంగా కొంత మంది వ్యాఖ్యానిస్తున్నారు. కాలుష్య స్థాయి విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ పట్టించుకోకపోవడమే ఎన్నో ప్రకృతి వైపరీత్యాలకు కారణమని అంటున్నారు. వారి వాదనలో నిజం లేకపోలేదు.

## అమెజాన్ నిర్వాకం..



ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారందరికీ అమెజాన్ గురించి తెలిసే ఉంటుంది. అతిపెద్ద ఆన్‌లైన్ సేల్స్ నెట్‌వర్క్ కలిగిన సంస్థ అమెజాన్ కొన్ని సందర్భాల్లో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. కాలిఫోర్నియాలో చోటు చేసుకున్న ఘటన ఈ ఆరోపణలను నిజం చేస్తున్నది. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక మహిళ, తన ఇంటికి సుమారు ఏడాది కాలంగా అమెజాన్‌కు కస్టమర్లు రిటర్న్ చేసిన సీటు కవర్ల ప్యాకేజీలు వెళుతునే ఉన్నాయి. ఇవి ఎందుకు తన చిరునామాకు వస్తున్నాయో అర్థంగాక ఆమె, ఈ విషయాన్ని మీడియా దృష్టికి తీసుకెళ్లింది. శాన్‌జోస్‌లోని ఈమె ఇంటికి ఫాక్స్ లెదర్ కార్ సీట్ కవర్లు చేరుతునే ఉన్నాయి. వీటిని జెట్నిన్ సంస్థ తయారుచేయగా, చైనా అమెజాన్ అమ్మకాలు చేసింది. తాము ఆర్డర్ ఇచ్చి తెప్పించుకున్న సీటు కవర్లు నాసిరకంగా ఉన్నాయని కొందరు, అవి సరిగ్గా పట్టడం లేదని మరి కొందరు విమర్శిస్తున్నారు. ఈ కారణంగానే వాటిని రిటర్న్ చేసినప్పటికీ, ఆ స్థానంలో వేరే సీటు కవర్లు రాలేదని, అమెజాన్ కంపెనీ డబ్బు కూడా వాపసు చేయలేదని ఆరోపిస్తున్నారు. కాగా, గత ఏడాది తన ఇంటికి కూడా ఇదే విధంగా అమెజాన్‌కు రిటర్న్ చేసిన ప్యాకేజీలు వచ్చాయని కాలిఫోర్నియా, ఉడ్‌సైడ్‌కు చెందిన జాన్ డిఫోర్ తెలిపాడు. మొత్తం మీద అమెజాన్ నిర్వాకం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. దీనిపై స్పందించిన అమెజాన్, ఇలా ఎందుకు జరుగుతున్నదో పరిశీలించి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఒక ప్రకటనలో పేర్కొంది.

## తెలివైన పక్షి కాకి!



కాకిని చాలా తక్కువ అంచనా వేస్తారుగానీ, అనాదిగా కాకితో మనిషికి గట్టి సంబంధమే ఉంది. కాకులతో ఎన్నో సామెతలు కూడా ఉన్నాయి. 'పెంట తినెడికాకి పితరుడేలాయరా' అని వేమన విమర్శించినప్పటికీ, పితృదేవతలు కాకుల రూపంలో వస్తారన్న నమ్మకం ఇప్పటికీ చాలా మందిలో ఉంది. అత్యంత తెలివైన పక్షుల జాబితాలో కాకి మొదటి వరుసలో ఉంటుందని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నిర్వహించిన తాజా అధ్యయనాలు వెల్లడించాయి కాబట్టే ఇంత 'కాకి గోల'. ఒక అధ్యయన వివరాలను అనుసరించి, కాకుల జ్ఞాపక శక్తి ఆశ్చర్యకరంగా ఉంటుంది. వాటి మెదడు చాలా చిన్నదైనప్పటికీ, వాటిలోని న్యూరాన్లు మానవుల మెదడులో ఉండే వాటితో సమాన స్థాయిలో చురుకైన పనితీరును కలిగి ఉంటాయి. కాకులు తమను క్షోభ పెట్టిన వ్యక్తులను సంవత్సరాల తరబడి గుర్తుపెట్టుకుంటాయి. కొన్ని పరిశోధనల ప్రకారం, ఒక వ్యక్తి ఒక కాకుపై దాడి చేసినట్లయితే, ఆ కాకు ఆ వ్యక్తిని తరువాత కూడా గుర్తించి దాని మిత్ర కాకులతో కలసి హెచ్చరికలు ఇచ్చే అవకాశం ఉంది. విజ్ఞానశాస్త్ర పరిశోధనలలో, కాకులు మనిషి ముఖాన్ని గుర్తించగలవని కనుగొన్నారు. ఒక బహిరంగ ప్రయోగంలో శాస్త్రవేత్తలు వేర్వేరు ముఖాలను ధరించి కాకులను పరీక్షించారు. కాకులు ఆ ముఖాన్ని సంవత్సరాల తర్వాత కూడా గుర్తుపట్టగలిగాయి. అంతేకాదు... కాకులు ఒకసారి నేర్చుకున్న పనులను లేదా పరిస్థితేలును మరచిపోవు. ఉదాహరణకు, ఒక బిందెలో నీరు ఉందని తెలుసుకున్నాక, మళ్ళీ అదే పరిస్థితిలో నీటిని వెతకడం వంటి నైపుణ్యాలను మరిచిపోవు. మనుషుల మాదిరిగానే కాకులు తమ అనుభవాలను ఇతర కాకులతో పంచుకుంటాయి. ఒక ప్రాంతంలో ప్రమాదం ఉందని తెలిసిన కాకు, ఇతర కాకులకు కూడా హెచ్చరిస్తుంది. ఇది సామూహిక జ్ఞాపకశక్తికి, ఐక్యతకు ఉదాహరణ. కాకులు పజిల్స్‌ను పరిష్కరించగలవు. వాటి జ్ఞాపక శక్తి వలన, ఒక సమయంలో నేర్చుకున్న సమస్య పరిష్కార పద్ధతిని తర్వాత ఉపయోగించగలవు. కాకులు తమ తరానికి కొన్ని జీవన నైపుణ్యాలను బోధించగలవు. ఇది జ్ఞాపకశక్తితో పాటు, విజ్ఞాన సంక్రమణకు సూచన. కాకులు కేవలం పక్షులు మాత్రమేకాదు.. అవి సమర్థవంతమైన ఆలోచనశీలులు, పరిష్కారకులు, వ్యూహకర్తలుగా మారగలిగే శక్తి కలిగి ఉన్న జీవులు.

— బిఎస్ఎస్ మైత్రేయి

# సరికొత్త నియంత ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహార శైలి నియంతృత్వమా లేక వెర్రితనమా? ఈరోజు ఏమి మాట్లాడతారో, అదే అంశంపై రేపు ఉదయం ఏమి మాట్లాడుతారో అర్థం కాక ప్రపంచ నాయకులు గందరగోళ పడుతున్నారు. తాను అధికారంలోకి రాగానే ముగింపచేస్తానన్న గాజా–ఇజ్రాయెల్ యుద్ధం, ఉక్రేన్–రష్యా యుద్ధం కొనసాగుతూనే ఉన్నాయి. 'అమెరికాను తిరిగి గొప్ప దేశం చేయటం' ఆయన నినాదం కాబట్టి తొలుత సుంకాల ఆదేశాలతో ప్రపంచ దేశాలను భయకంపితం చేశారు, గందరగోళం సృష్టించారు. ఆ బెదిరింపులు ఇంకా కొనసాగుతూ ఉన్నాయి. ఇదిలా ఉండగా బ్రిక్స్ దేశాలపై, ఐరాసపై దాడికి దిగారు. ప్రజాస్వామ్యానికి పుట్టిల్లు అయిన అమెరికా సం యుక్త రాష్ట్రాలకు–(యుఎస్ఎ) ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఆధిపత్యం కోసం యుద్ధాలు ఎగద్రోయడం, ఆయుధాలు అమ్ముకోవడం, స్వయంగా దురాక్రమణ యుద్ధాలు చేయడం, సైనిక స్థావరాలు ఏర్పాటు చేయడం, సప్త సముద్రాల్లో యుద్ధం నౌకల మోహరింపుతో భీకరమైన శక్తిగా కొనసాగటం దాని విదేశాంగ నీతిలో అతి ముఖ్యాంశం. సోవియట్ యూనియన్ పతనం, అలీనోద్యమం నిర్జీవంతో ఏకధృవ ప్రపంచం కోసం అమెరికా చేస్తున్న సామ దాన భేద దండోపాయాలు ఫలించలేదు. ఇప్పుడు మిస్టర్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక అమెరికా పాలకుల విధానాలను విమర్శించే వారిని, డాలర్‌కు ఏదైనా దెబ్బ తగులుతుందేమోనన్న భయాన్ని భరించలేకపోతున్నారు. రష్యా, చైనా, బ్రెజిల్, భారత్, దక్షిణాఫ్రికా తదితర 10 దేశాలతో కూడిన బ్రిక్స్‌ను చూసే బెదురుతున్నారు. బ్రిక్స్‌తో సంబంధం పెట్టుకున్న దేశాలతో 10 శాతం అదనపు సుంకం విధింపును ప్రకటించారు. అంతటితో ఆగలేదు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు, ట్రంప్ ప్రియ మిత్రుడు జైర్ బోల్సానార్‌పై ఆ దేశంలో అక్రమంగా క్రిమినల్ కేసు నడుపుతున్నారని, ఆ కేసు ఉపసంహరించుకోకపోతే బ్రెజిల్‌పై 50శాతం సుంకాలు విధిస్తానని ఫర్మానా జారీ చేశారు. అమెరికాతో వాణిజ్య భాగస్వాముల్లో చైనా తదుపరి స్థానం బ్రెజిల్‌ది. తాము బెదిరేది లేదని, అంతే సుంకాలు విధిస్తామని అధ్యక్షుడు డిసిల్వా ప్రకటించారు. ఒక దేశంలో ఆరోపించబడిన నేరాలపై విచారణ జరపడం ఆ దేశ సార్వభౌమాధికార హక్కు అని తెలియని అమాయకుడు కాదు కదా ట్రంప్. 2026 లో అధ్యక్ష ఎన్నికలకు బోల్సానార్‌ను మితవాదుల అభ్యర్థిగా పోటీ చేయించడం ట్రంప్ ఉద్దేశం. అతనికి శిక్ష పడితే పోటీకి అనర్హుడవుతాడు. అందుకే ఈ బెదిరింపు. అలాగే అమెరికా– బ్రెజిల్ మితవాద వాచాలుల సోషల్ మీడియా అకౌంట్లు మూసివేతను ఉత్తర్వు చేసిన బ్రెజిల్ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ అలెగ్జాండ్రె డి మోరెస్‌పై ఇరు దేశాల మితవాదులు దాడి చేస్తున్నారు. బోల్సానార్‌పై కేసు విచారిస్తున్నదీ ఈ జడ్జినే. తమ యుద్ధోన్మాద మిత్రుడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అరెస్టుకు ఉత్తర్వు చేసిన అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును గుర్తించబోనని అన్న నిరంకుశుడు ట్రంప్.

ప్రజాపక్షం
13-07-2025, ఆదివారం

ట్రంప్ నిరంకుశత్వానికి మరో తాజా ఉదాహరణ గాజాలో ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఉద్యోగ ధర్మంలో భాగంగా విమర్శించిన ఐరాస ప్రత్యేక వార్తహరిపై అమెరికా ఆంక్షలు విధించటం. ఈ చర్యను 'ప్రమాదకరమైన సాంప్రదాయం'గా ఐరాస, యుఎన్ మానవ హక్కుల మండలి అధికారులు ఖండించారు. "1967 నుంచి ఆక్రమిత పాలస్తీనా భూ భాగాల్లో మానవ హక్కుల పరిస్థితిపై" ఐరాసకు నివేదించడం ఫ్రాన్సిస్కా ఆల్బనీస్ పని. గాజాలో ఇజ్రాయెల్ అతిక్రూరమైన మానవసామూహిక హననాన్ని, గాజా భూభాగాన్ని అది స్వాధీనం చేసుకోవడాన్ని ఆమె తరచూ తమ నివేదికల్లో విమర్శిస్తున్నారు. ఇజ్రాయెల్‌ను విమర్శించే కార్యకలాపాలను అనుమతిస్తున్నారనే సాకుతోనే అమెరికాలోని పలు విద్యాసంస్థలకు ట్రంప్ నిధులు నిలుపు చేశారు. ఇప్పుడు నెతన్యాహు ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్థాన్ తదుపరి ప్రతిపాదన పంపారు. ట్రంప్ కుషీ. పాలస్తీనియన్లు గాజా విడిచి పొరుగు దేశాలకు వెళతారో, ఆ శిథిలాల్లోనే ఉంటారో నిర్ణయించుకోవాలని వారి రువురు వంత పాడుతున్నారు.

ఉక్రేన్–రష్యా యుద్ధంలో కాల్పుల విరమణకు సహకరించని అధ్యక్షుడు జెలెన్స్కీపై కొద్దినెలల క్రితం విరుచుకుపడిన ట్రంప్ తాజాగా తన 'మిత్రుడు' రష్యా అధ్యక్షుడు పుతిన్ వైఖరిని విమర్శిస్తూ, మరికొన్ని ఆర్థిక ఆంక్షలు విధిస్తానని హెచ్చరిస్తూ, రెండోవైపున, ఉక్రేన్‌కు ఆయుధాల సరఫరా పునరుద్ధరించాడు. ఇటువంటి అధ్యక్షుని ఏలుబడిలో అమెరికా ప్రతిష్ట ఎగబాగుతుందా, దిగజారుతుందా?

# లక్ష్యాల సాధనలో జిఎస్‌టి విఫలం

**అరుణ్ కుమార్**

భారత ఆర్థిక వ్యవస్థను పరివర్తనగావిస్తుందనే వాగ్దానంతో జులై 1, 2017న జిఎస్‌టి ప్రవేశపెట్టబడింది. ఇది దేశాన్ని ఐక్యం చేస్తుందంటూ దాన్ని రెండవ స్వాతంత్ర్యోద్యమంగా అభివర్ణించారు. ఎనిమిదేళ్లు గడిచాయి, దాని పనితీరు మదింపునకు ఇది సందర్భం. ఈ పన్నును ప్రధానమంత్రి ప్రశంసించగా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈ పన్ను పేదలను మరింత పేదలు చేస్తుందని విమర్శించారు. జిఎస్‌టి17 రకాల వివిధ పన్నులను తనలో కలుపుతుంది. తద్వారా పరోక్ష పన్నును సరళీకరించింది. అంతేగాక, దేశమంతటా ఒకే పన్ను వర్తింపజేయబడుతుంది. కావున యావత్ భారతదేశం ఒక్క ఉమ్మడి మార్కెట్ అవుతుంది; సులభంగా వ్యాపారాలు చేసుకోవడానికి దారితీస్తుంది. పన్నుల మీద పన్నులు విధింపు రద్దవుతుంది, ఫలితంగా తక్కువ స్థాయిలో పన్నులుంటాయి, ద్రవ్యోల్బణం తగ్గుతుంది. నల్లధనం ఉత్పత్తి తగ్గుతుందని భావించబడుతున్నది. పన్నుల వసూళ్లు పెరుగుదల సామాజికాభివృద్ధికి తోడ్పడుతుంది తద్వారా వృద్ధి వేగవంతమవుతుంది, అదనంగా ఉద్యోగాలు సృష్టించబడతాయి.

అది పేద రాష్ట్రాలకు మేలు చేస్తూ అసమానత తగ్గిస్తుంది. ఉత్పత్తి, పంపిణీ ప్రతి దశలో జిఎస్‌టి వర్తించినప్పటికీ వస్తువు విక్రయం చివరి కేంద్రంలో అది వసూలు చేయబడుతుంది. తుది విక్రయం జరిగినప్పుడు వినియోగదారుడు మొత్తం పన్ను చెల్లిస్తాడు. పేద రాష్ట్రాలు అభివృద్ధిలో మెరుగ్గా ఉన్న రాష్ట్రాల కన్నా తక్కువ దామాషాలో ఉత్పత్తి చేస్తాయి కాబట్టి వాటి వినిమయం వాటా వాటి రాష్ట్ర జిడిపి (జిఎస్‌డిపి)లో హెచ్చుగా ఉంటుంది. అందువల్ల అవి తమ దామాషాకు మించి జిఎస్‌టి వసూలు చేస్తాయని భావించబడుతున్నది. తద్వారా అంతర్రాష్ట్ర అసమానతలు తగ్గుతాయి. వినిమయ రాష్ట్రాలకు మేలు చేకూర్చుతుందన్న ఈ అంచనా జిఎస్‌టి ప్రవేశపెట్టడానికి అవరోధమైంది. గుజరాత్, తమిళనాడు వంటి ఉత్పత్తి రాష్ట్రాలు పన్ను ఆదాయం కోల్పోతామన్న ఆందోళనలతో జిఎస్‌టిని వ్యతిరేకించాయి. వాటిని బాటలోకి తేవటానికై, బేస్ సంవత్సరం 2015–16 లో పన్ను ఆదాయంపై 14 శాతం పెంపుదల హామీ ఇవ్వబడింది. అంతేగాక, ఆదాయం పిండుకునే పెట్రోలియం ఉత్పత్తులు, సేవించే మద్యంలను జిఎస్‌టికి వెలుపల ఉంచి రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించారు. ఈ రెండింటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత ఎక్సైజ్ విధించుకోవచ్చు, తమ అవసరాలను బట్టి అదనపు పన్నులు వసూలు చేసుకోవచ్చు. కోవిడ్ మహమ్మారి కాలంలో పన్నుల వసూలు తగ్గినపుడు ఇది వాటికి అనువుగా పనిచేసింది.

క్లుప్తంగా చెప్పాలంటే, జిఎస్‌టితో పన్ను వసూళ్లు పెరుగుతాయి, ద్రవ్యోల్బణం తగ్గుతుంది, నల్లధనం అదుపులో ఉంటుంది, అంతర్ రాష్ట్ర అసమానత తగ్గుతుంది, సామాజిక రంగంపై వ్యయం పెరుగుతుంది; ఆ విధంగా పేద తరగతులకు జిఎస్‌టివల్ల మేలు జరుగుతుంది. ఇది ఉభయతారకంగా ఉంది. అలా వాగ్దానం మేరకు ఆచరణలో జరిగిందా? అధికార గణాంకాలను తీసుకుంటే, వృద్ధి వేగవంతమైందా? దీన్ని మదింపు చేయడంలో మూడు చిక్కులు తలెత్తుతాయి. ఒకటి, జిఎస్‌టి ప్రవేశపెట్టిన మూడు సంవత్సరాల తర్వాత 2020–21లో కోవిడ్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థ కొలబద్దలను మార్చివేసింది. అది పెద్ద ఎత్తున క్షీణించింది. 2021–22లో ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడం ప్రారంభించింది. అయితే మహమ్మారి దెబ్బకొట్టనట్లయితే అది ఉండవలసిన స్థాయికన్న తక్కువగా ఉంది. రెండు, ఆర్థిక వ్యవస్థకు చేటు చేసిన డిమానిటైజేషన్ తర్వాత 7 మాసాలకు జిఎస్‌టి అమలు మొదలుపెట్టారు. అంటే జిడిపి బేస్ అప్పటికే తక్కువ స్థాయిలో ఉంది. మూడు, జిఎస్‌టిలాంటి క్లిష్టమైన పన్ను అమలు తీరుకు కోవిడ్ మహమ్మారికి ముందు మూడు సంవత్సరాలు పరివర్తనకాలంగా పరిగణించబడతాయి. అదేవిధంగా, కోవిడ్ అనంతరం మూడు సంవత్సరాలు కూడా పరివర్తన కాలమే. ఇవి, ఇంకా ఇతర అంతర్జాతీయ, జాతీయ ఇబ్బందులను లెక్కలోకి తీసుకున్నప్పుడు జిడిపిపై జిఎస్‌టి ప్రభావాన్ని బేరిజు వేయటం సబబా? లభ్యమైన గణాంకాల ప్రకారం ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 2017–18 నాలుగవ త్రైమాసికంలో 8 శాతం ఉండగా, 2019–20 నాల్గవ త్రైమాసికంలో–మహమ్మారి దాడికి కొద్దిగా ముందు 3.1 శాతానికి తగ్గింది. మహమ్మారి అనంతరం, ఆర్థికవ్యవస్థ అతి తక్కువ స్థాయి నుండి తేరుకున్నది–కాబట్టి ఎక్కువ వృద్ధిరేటు ఆశించబడింది. అయితే అది 2024– 25లో గణనీయంగా నెమ్మదించింది. ఈ రెండు కాలాల్లో నెమ్మదించడానికి కారణం అసమానత పెరిగి డిమాండ్ తగ్గుదలకు దారితీసింది; పర్యవసానంగా ప్రభుత్వ పెట్టుబడి పెరిగినప్పటికీ ప్రైవేటు పెట్టుబడి తగ్గింది. అసమానతలు తీవ్రతరం కావడానికి జిఎస్‌టి గణనీయంగా తోడ్పడింది. 48శాతం కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న, వస్తూత్పత్తిలో 30శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయేతర అసంఘటిత రంగంపై జిఎస్‌టి ప్రతికూల ప్రభావం చూపింది. అది చాలా మేరకు జిఎస్‌టి వల వెలుపల ఉంది. అందువల్ల, సంఘటిత రంగానికి లభ్యమవుతున్న ఇన్‌పుట్ క్రెడిట్ దానికి దక్కలేదు. ఆ విధంగా ఉత్పత్తి వ్యయం సంఘటిత రంగానికి తగ్గింది కానీ అసంఘటిత రంగానికి కాదు. మరో దెబ్బ ఏమంటే, సంఘటిత రంగం అసంఘటిత రంగం నుంచి కొనుగోలు ఆపు చేసింది. ఎందుకంటే, అలా కొనుగోలు చేసినట్లయితే అది రివర్స్ చార్జీలు చెల్లించుకోవాలి. దానివల్ల అసంఘటిత రంగాన్ని దెబ్బతీసి వృద్ధి చెందుతున్న సంఘటిత రంగంవైపు డిమాండ్ మరలింది. పర్యవసానంగా అసమానతలు పెరిగాయి . సంఘటిత రంగంలో ఆటోమేషన్, యాంత్రికరణతో నిరుద్యోగం పెరిగింది.




అంతేగాక, వెనుకబడిన రాష్ట్రాల జిఎస్‌డిపిలో అసంఘటిత రంగం వాటా హెచ్చుగా ఉంది. అందువల్ల అసంఘటిత రంగం క్షీణింపు ప్రభావం అభివృద్ధి చెందిన రాష్ట్రాల కన్నా వాటిపై హెచ్చుగా పడింది. దామాషారీత్యా జిఎస్‌టి నుంచి అవి ఎక్కువ వాటా పొందుతున్నప్పటికీ వాటి వృద్ధి తగ్గుదల, అధిక నిరుద్యోగం ఆ మేలును నిరర్థకం చేసింది. పర్యవసానంగా, అంతర్రాష్ట్ర అసమానతలు పెరిగాయి. జిఎస్‌టి రెవెన్యూను తటస్థం చేసింది. స్థూలంగా చూస్తే, పన్ను రేటులో మార్పు లేదు, పన్నుల ప్రభావం తగ్గింది. అయినా ధరలు తగ్గలేదు. జిఎస్‌టి సంక్లిష్టత దృష్ట్యా, పన్నుల సర్వవ్యాప్త ప్రభావం తక్కువగా అయినా కొనసాగింది. అంతేగాక, అసంఘటిత రంగాన్ని దెబ్బతీసి సంఘటిత రంగం పెరుగుదల దానికి ధరల నిర్ణయంలో అధిక అధికారం ఇచ్చింది. దీన్ని కొవిడ్ మహమ్మారి తర్వాత చూసాం. ద్రవ్యోల్బణం తగ్గుదలను అది నిరోధించింది. పన్నుల విధింపు రేటు తగ్గినప్పటికీ లాభాల శాతం పెరుగుతుంది. ధర తగ్గినా వినియోగదారులకు ఆ లబ్ధి చేకూరదు. ఇండియన్ జిఎస్‌టి రూపం ఆదర్శవంతమైంది కాదు. ఇతర దేశాల విషయంలో కూడా ఇది వాస్తవం. అన్ని వస్తువుల పైన ఒకే పన్ను రేటు విధింపు ఆదర్శవంతమైన రూపం. భారతదేశంలో అది సాధ్యం కాదు. ఎందుకంటే పరోక్ష పన్నులు అణచివేత స్వభావంతో పేదలపై అనవసర భారాలు మోపుతాయి. ఆ తిరోగమనాన్ని తగ్గించాలంటే నిత్యాసరాలపై పన్నులు ఎత్తివేయాలి లేదా కనీస రేట్లకు తగ్గించాలి. మన దేశంలో అనేక రకాల పన్ను రేట్లు తప్పుడు లెక్కలు, పన్ను ఎగవేతకు వీలు కల్పిస్తున్నవి. ఇన్‌పుట్ క్రెడిట్ క్లెయిం చేస్తున్న నకిలీ కంపెనీలు కనుగొనబడుతున్నాయి. ఏటా కనీసం 2 లక్షల కోట్ల రూపాయలు పన్ను ఎగవేత కనుగొన్నట్లు పలు మార్లు పార్లమెంటులో చెప్పారు. వాస్తవ ఎగవేత అంతకన్నా ఎంతో ఎక్కువ ఉంటుంది.

జిఎస్‌టి పన్నుల ఎగవేతను అరికట్టలేకపోయింది. జిఎస్‌టి దాని ప్రస్తుత రూపంలో భారతదేశానికి అనువైనది కాదు; దేశ భిన్నత్వం, ప్రవేశపెట్టిన జిఎస్‌టిలోని సంక్లిష్టత , విచ్చలవిడి అవినీతి ఇందుకు కారణాలు. సంక్లిష్టమైన జిఎస్‌టి వైఫల్యానికి దారితీసి తీరుతుంది. ఇప్పటికి వందల సవరణలు చేశారు, అసంఖ్యాకంగా కోర్టు కేసులూ ఉన్నాయి. అప్పటికే కంప్యూటరీకరణ జరిగిన, అదనపు మార్కెట్లు సంపాదించుకున్న సంఘటితరంగం జిఎస్‌టివల్ల లబ్ధి పొందింది. చిన్న, సూక్ష్మ వ్యాపారాలు నష్టపోయాయి. జిఎస్‌టివల్ల పన్ను రేట్లు నిర్ణయించుకునే అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోవడంతో సమాఖ్య విధానం దెబ్బతింది. అది రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని దెబ్బతీస్తున్నది. భారతదేశంలో జిఎస్‌టి కొందరు వాదిస్తున్నట్లు ఆదరాబాదరా అమలులోకి తేవటం వల్ల గాక దాని నిర్మాణ స్వరూపంలో లోపం వల్ల అది సఫలీకృతం కాలేదు. ప్రభుత్వ పరిధికి వెలుపల ఉన్న అతిపెద్ద అసంఘటిత రంగం పరిష్కారానికి నోచని సమస్యను విసురుతున్నది. అందువల్ల వాగ్దానాలు నెరవేరలేదు, చిక్కులు అధిగమించడానికి తక్షణం జిఎస్‌టి సంస్కరణ అవసరం.

(ఐపిఎ సర్వీస్)

# గ్రామాల్లో ఎన్నికల సందడి

## రిజర్వేషన్లపై తర్జన భర్జన

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సంసిద్ధం కావడంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. ఓటర్లను సమీకరించుకునే పనిలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఔత్సాహికులు ఉన్నారు. రిజర్వేషన్లకు సంబంధించి మాత్రం తర్జనభర్జన పడుతున్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా బిసిలకు 42 శాతంతో కూడిన రిజర్వేషన్‌కు ఆర్డినెన్స్ జారీ చేస్తే అది నిలబడుతుందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఏది ఏమైనా మండల పరిషత్, జిల్లా పరిషత్‌లో పాటు గ్రామ పంచాయతీలకు సంబంధించి సంసిద్ధులవుతున్నారు. ఎప్పటి లాగానే తన పర బేధాలు మరిచి పదవి కోసం పోటీ పడుతున్నారు. ఏడాదిన్నరగా వాయిదా పడుతూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఆగస్టు మాసంలో జరుగుతాయని భావిస్తున్న నేతలు అందుకు అనుగుణంగా ఓటర్ల సమీకరణలో నిమగ్నమయ్యారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ద్వారానైనా 42 శాతం బిసి రిజర్వేషన్‌కు అవకాశం కల్పిస్తూ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సందడి మొదలైంది. గ్రామ పంచాయతీలు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలకు ఎన్నికలు జరుగుతాయన్న ప్రకటనతో ఔత్సాహికులు తమ సమీకరణను ముమ్మరం చేశారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత హడావుడి పడే కంటే ఇప్పుడే ముందు జాగ్రత్త తీసుకుని ఓటర్లను తమ వైపుకు తిప్పుకునే పనిలో ఉన్నారు. ఏదో ఒక రకంగా ఓటర్లను ఆకర్షించేందుకు ఇప్పుడే ప్రయత్నాలు మొదలయ్యాయి. కొందరు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఇంటింటికి వెళుతూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వాటిని పరిష్కరించేందుకు హామీలు ఇస్తున్నారు. మొత్తంగా పచ్చని పల్లెల్లో రాజకీయం క్రమేపి వేడెక్కుతుంది. అయితే రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చే ఆర్డినెన్స్ నిలబడుతుందా లేదా అన్నదానిపై తర్జన భర్జన పడుతున్నారు. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే ఏమిటన్న ప్రశ్నకు సరైన సమాధానం దొరక్క, ఒక వేళ తొందరపడి ఖర్చుపెడితే ఇబ్బందిపడక తప్పదన్న ఆలోచనలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు.




స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్న వార్త నేపథ్యంలో గ్రామాల్లో పార్టీల వారీగా విభజన మొదలైంది. నిన్న మొన్నటి వరకు వరుసలు పెట్టి పిలుచుకుంటూ అన్యోన్యంగా ఉన్న వారు ఇప్పుడు మీ తరుపు మా తరుపు అంటూ రచ్చబండల వద్ద చర్చలు ప్రారంభించారు. ఎన్నికలు దగ్గర పడేకొద్ది ఇది ముదురుతుంది. అన్న, తమ్ముళ్లు, ఇతర బంధుత్వాల మధ్య సైతం బేదాభిప్రాయాలు పొడచూపుతాయి.

రెండు దశాబ్దాలుగా ఆ ఈ ఎన్నికలనే బేధం లేకుండా ఏ ఎన్నికలైనా డబ్బుతోనే ముడిపడుతున్నాయి. ధారాళంగా ఖర్చు చేసిన వారు విజయం సాధిస్తుండడంతో సామాజిక సేవ ఇతర అంశాలు ఓటర్లు పరిగణలోకి తీసుకోవడం లేదు. ఎన్నికల ముందు ఎవరు ఎక్కువ పంచగలిగితే వారి వైపు మొగ్గుతుండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ముందుగా ఆర్థిక వనరులను వెతుకులాడుకుంటున్నారు. ముఖ్యంగా కొందరైతే, డబ్బు ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారు. ఓటరుకు రెండు వేల నుంచి పది వేల రూపాయల వరకు పంపిణీ చేసినా గ్రామ పంచాయతీలను మనం గతంలో చూశాం. ఈసారి కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండే అవకాశం లేదు.

### ముందుగా పరిషత్ ఎన్నికలు :

రాష్ట్ర ప్రభుత్వం పార్టీ గుర్తులపై జరిగే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను ముందుగా నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. వీటిలో కూడా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌తో పాటు ఇతర రిజర్వేన్లను కూడా అమలు చేయనున్నారు. ఎంపిటిసిలకు మండలం ప్రాతిపదికగా, జెడ్పిటిసిలకు జిల్లా ప్రాతిపదికగా రిజర్వేషన్లను నిర్ణయిస్తారు. జిల్లా పరిషత్‌లకు రాష్ట్రం ప్రాతిపదికగా రిజర్వేషన్లను నిర్ణయిస్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగా మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు కావడం, కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటు కావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, ఎంపిటిసిల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 282 ఎంపిటిసిలు ఉండగా కల్లూరు, ఏదులాపురం మున్సిపాలిటీలు ఏర్పడడంతో ఈ మున్సిపాలిటీల పరిధిలోని ఎంపిటిసిలు రద్దు కానున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 244 ఎంపిటిసిలు ఉండగా కొత్తగూడెం కార్పోరేషన్ పరిధితో పాటు అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలోని ఎంపిటిసిలు జాబితా నుంచి తొలగించబడతాయి. మణుగూరు మున్సిపాలిటీనా, పంచాయతీనా అన్నది తేలడం లేదు. రెండు దశాబ్దాలకు పైగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదు. ఈసారైనా ఎన్నికలు జరిపించాలని గ్రామ పంచాయతీలుగా విడగొట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌ల ఏర్పాటు నేపథ్యంలో ఇవి కూడా తగ్గే అవకాశం ఉంది.

— ఏనుగు వెంకటేశ్వరరావు
ఖమ్మం ప్రజాపక్షం ప్రతినిధి



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## గగన్‌యాన్ కోసం ఎస్ఎంపిఎస్ అభివృద్ధి విజయవంతం

**బెంగళూరు :** అర్హత పరీక్ష కార్యక్రమం పూర్తికావడంతో గగన్‌యాన్ మిషన్ ప్రొఫైల్ కోసం సర్వీస్ మాడ్యుల్ ప్రొపెల్షన్ సిస్టమ్ (ఎస్ఎంపిఎస్) అభివృద్ధిని విజయవంతంగా పూర్తి చేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శనివారం తెలిపింది.శుక్రవారం సర్వీస్ ఆధారిత మిషన్ అబార్ట్ యొక్క ఫ్లైట్ ఆఫ్‌నామినల్ మిషన్ ప్రొఫైల్ కోసం ఎస్ఎంపిఎస్ సమగ్ర పనితీరును ఉల్లంఘించడానికి 350 సెకన్లపాటు ఎస్ఎంపిఎస్ పూర్తి వ్యవధి హాట్ టెస్ట్ నిర్వహించబడింది. గగన్‌యాన్ మిషన్ భారతదేశానికి చెందిన మొట్టమొదటి మానవ అంతరిక్ష విమాన మిషన్. అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రకారం...గగన్‌యాన్ సర్వీస్ మాడ్యుల్ అనేది నియంత్రిత ద్విప్రొపెల్లెంట్ ఆధారిత ప్రొపల్షన్ సిస్టమ్. ఇది ఆరోహణ దశలో కక్ష్య ప్రసరణ, కక్ష్య నియంత్రణ, డీ బూస్ట్ యుక్తి, సర్వీస్ మాడ్యూల్ ఆధారిత అబార్ట్ కోసం కక్ష్య మాడ్యుల్ అవసరాలను తీరుస్తుంది. కక్ష్య సర్క్యులేషన్ , డీ బూస్ట్ దశలలో లిక్విడ్ అపోజీ మోటార్ ఇంజిన్లు ప్రధాన చోదక శక్తిని అందిస్తాయి. అయితే రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్ (ఆర్‌సిఎస్)థ్రస్టర్లు ఖచ్చితమైన వైఖరి నియంత్రణను నిర్ధారిస్తాయని ఇస్రో తెలిపింది.

## మసకబారిన విద్యాస్థితి సూచీలను ‘పరీక్షాపే’ చర్చ చెరిపేయదు

### మోదీ సర్కార్‌పై మల్లికార్జున ఖర్గే ధ్వజం



**న్యూఢిల్లీ :** పాఠశాల విద్యార్థులలో పేలవమైన అభ్యాస ఫలితాలను వెల్లడించిన ప్రభుత్వ సర్వేపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మోదీ సర్కార్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ప్రధానమంత్రి ప్రధాన కార్యక్రమాలైన పరీక్షా పే చర్చా, పరీక్షా వారియర్స్‌పై ప్రశ్నలు సంధించారు. ఇటువంటి సంచలనాత్మక పదాలు, స్వీయ ప్రచార కార్యక్రమాలు భారతదేశంలో మసకబారిన విద్య వాస్తవ స్థితిని వర్ణించే స్పష్టమైన సూచికలను తెల్లగా చేయలేవన్నారు. ప్రభుత్వం ఉదాసీనతతో వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈమేరకు శనివారం ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే ఫలితం పెర్ఫార్మెన్స్ అసెస్‌మెంట్, రివ్యూ అండ్ అనాలిసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్ (పరాఖ) రాష్ట్రీయ సర్వేక్షన్ 2024 పై వీడియోను కూడా ఖర్గే ఎక్స్‌లో జత చేశారు. ‘జాతీయ అభ్యాస సంక్షోభం కొవిడ్ పూర్వానికంటే దారుణంగా ఉంది’ అని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఫౌండేషన్ కోర్సులో వైఫల్యాలను, మధ్య, మాధ్యమిక స్థాయిలలో అభ్యాస అంతరాలను పెంచడాన్ని ఎత్తి చూపారు. విద్యను నిర్లక్ష్యం చేయగా, విద్యా ఖర్చును సగానికి తగ్గించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ఇప్పుడు మనం తెలుసుకున్నాము’ అని ఆ వీడియో పేర్కొంది. గతంలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే అని పిలువబడే పరాఖ రాష్ట్రీయ సర్వేక్షణ్ గత సంవత్సరం డిసెంబర్ 4న నిర్వహించబడింది. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 781 జిల్లాల్లోని 74,229 పాఠశాలల్లో 3, 6, 9 తరగతుల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 21,15,022 మంది విద్యార్థులను కవర్ చేసింది. 3వ తరగతి విద్యార్థులలో 55 శాతం మంది మాత్రమే 99 వరకు సంఖ్యలను ఆరోహణ లేదా అవరోహణ క్రమంలో అమర్చగలరని, వారిలో 58 శాతం మంది మాత్రమే రెండు అంకెల సంఖ్యలను కూడిక, తీసివేత చేయగలరని సర్వేలో తేలింది. 6వ తరగతి విద్యార్థులలో కేవలం 53 శాతం మంది మాత్రమే అంకగణిత క్రియలను, వాటి సహసంబంధాలను అర్థం చేసుకోగలరని, కనీసం 10 వరకు కూడిక, గుణకార పట్టికలను తెలుసుకోగలరని, రోజువారీ జీవిత సమస్యలను పరిష్కరించడానికి పూర్ణ సంఖ్యలపై నాలుగు ప్రాథమిక క్రియలను వర్తింపజేయగలరని ఇది కనుగొంది. 6వ తరగతిలో, భాష, గణితంతో పాటు పర్యావరణం, సమాజాన్ని కవర్ చేసే ది వరల్డ్ ఎరౌండ్ అస్ అనే అదనపు సబ్జెక్టు ప్రవేశపెట్టబడింది. విద్యార్థులు గణితంలో అత్యల్ప స్కోరు (46 శాతం), భాష సగటున 57 శాతం, ది వరల్డ్ ఎరౌండ్ అస్ జాతీయ స్థాయిలో 49 శాతం స్కోర్ సాధించారు. విద్యా మంత్రిత్వ శాఖ అధికారుల ప్రకారం, 50 శాతం కంటే తక్కువ మంది విద్యార్థులు సరిగ్గా సమాధానం చెప్పగలిగిన సందర్భాలు అభ్యాస అంతరాలను సూచిస్తాయి.

## మధ్యవర్తిత్వం ఎలా ఉండాలన్న విషయమై... భారతదేశం పునరాలోచిస్తోంది

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఉద్ఘాటన

### స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగం



**న్యూఢిల్లీ :** భారతదేశం ఇక పై మధ్యవర్తిత్వ కేంద్రాల నిర్వహణకు మాత్రమే పరిమితం కాకుండా న్యాయవ్యవస్థ క్రియాశీలకంగా ఉండటానికి, అవి ఎలా ఉపయోగపడతాయన్నదానిపై పునరాలోచన చేస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌లో గురువారం జరిగిన ‘అంతర్జాతీయ మధ్యవర్తిత్వాన్ని పున:రూపకల్పన చేయడం: ప్రపంచ మధ్యవర్తిత్వ గమ్యస్థానంగా భారతదేశం ఆవిర్భావం’అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో జస్టిస్ సూర్యకాంత్ ప్రసంగించారు. మధ్యవర్తిత్వం కేవలం అంతర్జాతీయమే కాదు, భారతీయమైనది కూడా అని పేర్కొన్నారు. దేశం పరిష్కరించాల్సిన అమలు సంబంధమైన ఆందోళనల వంటి క్లిష్టమైన సవాళ్లను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. సంస్థాగత వృద్ధిని పెంపొందించడానికి ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యాల కోసం కృషిసల్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కుండబద్దలు కొట్టారు. మధ్యవర్తిత్వాన్ని ఇకమీదట పరిధీయ లేదా ప్రత్యామ్నాయ యంత్రాంగంగా చూడటం లేదని, అందుకు బదులుగా ఇది వివాద పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చే విధానంగా మారుతోందని జస్టిస్ సూర్యకాంత్ వివరించారు. లక్ష్య సంస్కరణలు, న్యాయపరమైన పునర్వ్యవస్థీకరణ, సంస్థాగత పరిణామం, , మధ్యవర్తిత్వం, మధ్యవర్తిత్వానికి లోతైన సాంస్కృతిక నిబద్ధత ద్వారా భారతదేశం ప్రపంచ ప్రమాణాలకు ప్రతిస్పందించడమే కాకుండా దాని ప్రత్యేకమైన చట్టపరమైన ఆర్థిక సంబంధాన్ని ప్రతిబింబించే నమూనాను రూపొందిస్తోందని తెలియజేశారు.‘నేను మీకు ఇవ్వాలనుకున్న సందేశ ం స్పష్టంగా ఉంది.‘భారతదేశం ఇకపై స్థాపించబడిన మధ్యవర్తిత్వ కేంద్రాలను చేరుకోవడానికి ప్రయత్నించడం లేదు కానీ, మధ్యవర్తిత్వం ఒక క్రియాశీలక, బహుళధ్రువ చట్టపరమైన క్రమంలో ఎలా ఉండాలనే విషయమై చురుకుగా పునర్ ఊహించుకుంటోంది’ అని జడ్జి సూర్యకాంత్ అన్నారు.ఈ పరివర్తన కేవలం చట్టమౌలిక సదుపాయాల ద్వారానే సాధించబడదన్నారు. భారతదేశ మధ్యవర్తిత్వ పర్యావరణ వ్యవస్థలో ప్రభుత్వ మధ్యవర్తిత్వ, మధ్యవర్తిత్వ సంస్థలు, అభ్యాసకులు, విద్యావేత్తల సమష్టి పెట్టుబడి అవసరమన్నారు. అంతేకాకుండా విశ్వాసా న్ని పెంపొందించడం, అంతర్జాతీయ సంభాషణ ను పెంపొందించడం కూడా చాలా అవసరమని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మన ం ఆలోచనాత్మక నిశ్చితార్థంతో ఈ వేగాన్ని కొనసాగించగలిగితే, నిరంతర ఆవిష్కరణలు, భారతదేశ మధ్యవర్తిత్వానికి సమర్థవంతమైన వేదికగా పనిచేయడమే కాకుండా దాని భవిష్యతర్తును రూపొందించడంలో కూడా సహాయపడుతుందని ఆయన చెప్పారు. సవాళ్లు ముందుకు సాగే మార్గం గురించి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ భారతదేశం ఒక ప్రముఖ ప్రపంచ మధ్యవర్తిత్వ గమ్యస్థానంగా తన సామర్థ్యాన్ని నిజంగా గ్రహించాలంటే అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. అనేక మధ్యవర్తిత్వ సంస్థలు స్థాపించబడినప్పటికీ సింగపూర్ లేదా లండన్ వంటి పరిణతి చెందిన అధికారపరిధితో పోల్చినప్పుడు పర్యావరణ వ్యవస్థ ఇప్పటికీ విచ్ఛిన్నమై ఉన్నదని, అక్కడ సంస్థాగత మధ్యవర్తిత్వం అస్తవ్యస్త ప్రమాణాలతో ఉన్నదన్నారు. భారతదేశ ప్రధాన మధ్యవర్తిత్వ గమ్యస్థానంగా మారే దిశగా సాగే ప్రయాణంలో దీర్ఘకాలిక నిర్మాణాత్మక, సాంస్కృతిక మార్పులలో లంగరు వేయాల్సిన అవసరంఉందన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఇన్‌వెస్ట్ ఇండియా అనే కార్యక్రమాలు వ్యాపార సౌలభ్యాన్ని, పెట్టుబడిదారుల రక్షణను నొక్కిచెబుతాయన్నారు. వీటి మధ్యవర్తిత్వ సంస్కరణలతో అనుసంధానించడం వల్ల భారతదేశం యొక్క ప్రపంచ సామర్థ్యం పెరుగుతుందని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

## ‘కునో జూ’లో మరో చిరుత మృతి

షియోపూర్/బెంగళూరు : నమీబియా నుండి మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్ (కెఎన్‌పి)కు తరలించిన ఎనిమిదేళ్ల నభా అనే చిరుత శనివారం గాయాలతో మరణించిందని ఒక అధికారి తెలిపారు. వారం క్రితం సాఫ్ట్ రిలీజ్ ఎన్‌క్లోజర్ లోపల వేటాడే ప్రయత్నంలో నభా తీవ్రంగా గాయపడి ఉండవచ్చని, దాని ఎడమ వైపున ఉల్నా, ఫైబులా రెండింటిలోనూ ఇతర గాయాలతో పాటు పగుళ్లు ఉన్నాయని చిరుత ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టర్ ఉత్తమ్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చిరుతకు వారంపైటు చికిత్స అందించినప్పటికీ ఫలింత లేకుండా పోయిందని, శనివారం మృతి చెందిందన్నారు. పోస్ట్‌మార్టం తర్వాత మరిన్ని వివరాలు తెలుస్తాయయన్నారు. నభా మరణం తరువాత కెఎన్‌పిలో ఇప్పుడు 26 చిరుతలు ఉన్నాయి. వాటిలో తొమ్మిది పెద్దవి కాగా, (ఆరు ఆడ, మూడు మగ) కెఎన్‌పిలో జన్మించిన 17 పిల్లలు ఉన్నాయి. అన్నీ ఆరోగ్యంగానే ఉన్నాయి, కెఎన్‌పి నుంచి గాంధీసాగర్‌కు తరలించిన రెండు మగ చిరుతలు కూడా బాగానే ఉన్నాయని ఆయన అన్నారు. కెఎన్‌పిలోని 26 చిరుతలలో 16 అడవిలో ఉన్నాయన్నారు. ఆవాసాలకు బాగా అలవాటు పడ్డాయని, సహమాంసాహారు జీవులతో జీవించడం నేర్చుకున్నాయని, క్రమం తప్పకుండా వేటాడుతున్నాయని శర్మ తెలిపారు. అన్ని చిరుతలకు యాంటీ ఎక్టోపరాన్నజీవి మందులను వేయడం పూర్తయిందన్నారు.

## బిహార్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

### ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ ఫైర్



**పాట్నా :** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ విరుచుకుపడింది. బిహార్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాష్ట్రంలో అధికార యంత్రాంగాన్ని నియంత్రించడం లేదని ఆరోపించింది. శనివారం బిహార్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారు విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించకుండా ఎన్నికల కమిషన్ ఆధార్ కార్డు, రేషన్ కార్డును ఎన్నికల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కోసం ఆమోదయోగ్యమైన పత్రాల జాబితాలో చేర్చకపోతే ఆందోళనను ప్రారంభిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాష్ట్రంలో అధికార యంత్రాంగాన్ని నియంత్రించరని, రాష్ట్రంలో మోదీ, అమిత్ షా ఆదేశాలే పనిచేస్తున్నాయన్నారు. బీహార్ భారతదేశ నేర రాజధానిగా మారుతుండడానికి ఈ ఇద్దరు వ్యక్తులు బాధ్యత వహించాలన్నారు. ఇటీవల బిహార్‌లో నేరాలు తీవ్రంగపై పెరగడంపై అడిగిన ప్రశ్నలకు అల్లవారు సమాధానమిచ్చారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డులను ఆమోదయోగ్యమైన పత్రాల జాబితాలో చేర్చాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన తర్వాత, కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తాము నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం తగిన అవసరమైన చర్య తీసుకోకపోతే తాము మళ్ళీ వీధుల్లోకి వస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హెడ సుప్రియా శ్రీనాటే మరో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీవ్రమైన నేరాలకు పాల్పడిన నిందితులకు న్యాయం చేయడం కంటే పాలక సంకీర్ణ ఎంపి తప్పిపోయిన కుక్కను గుర్తించడంలో ఎక్కువ ఆసక్తి చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ ఎన్‌డిఏ పాలనలో ఉన్న 20 సంవత్సరాల కాలంలో హత్య, హత్యాయత్నం, మహిళలపై నేరాలు బాగా పెరిగాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు తెలియజేస్తున్నాయని శ్రీనాటే పేర్కొన్నారు. పరిస్థితి తీవ్రతను గ్రహించలేనంతగా ముఖ్యమంత్రి మానసికంగా ఉన్నారా అని తాము ఆశ్చర్యపోతున్నామన్నారు. రాజస్థాన్ కోర్టు జారీ చేసిన నకిలీ ఔషధ వ్యాపారంలో జిబేష్ మిశ్రా దోషిగా తేల్చిన కేసులో బిజెపి నాయకుడు, రాష్ట్ర మంత్రి జిబేష్ మిశ్రా రాజీనామా చేయాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యంగా, రాజ్‌సమంద్ (రాజస్థాన్) కోర్టు అభియోగం మోపిన ఔషధ కంపెనీ డైరెక్టర్లలో మిశ్రా ఒకరు. బిహార్ మంత్రికి కోర్టు జైలు శిక్ష విధించలేదు, కానీ కొంత కాలం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని తీర్పు ఇచ్చింది. సిఎం మానసిక స్థితిని బట్టి ఆయనను ప్రశ్నించడం వల్ల ప్రయోజనం లేదు. అయినప్పటికీ, కోర్టు దోషిగా నిర్ధారించినప్పటికీ మంత్రిని క్యాబినెట్‌లో ఎందుకు కొనసాగిస్తున్నారో తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నామని శ్రీనేట్ అన్నారు.రాష్ట్రంలో ఇటీవల తీవ్రమైన నేరాల కేసులు పెరగడంపై బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా శనివారం విలేకరులతో మాట్లాడుతూ, ‘బీహార్‌లో పెరుగుతున్న నేర సంఘటనలలో ఇసుక మాఫియా, భూ మాఫియా, మద్యం మాఫియా ఉన్నాయి. ఈ మాఫియాలు ఆర్‌జెడితో ముడిపడి ఉన్నాయి. ఎన్నికలకు ముందు బిహార్‌లో అరాచకాన్ని వ్యాప్తి చేయాలనుకుంటున్నారు’ అని అన్నారు.

## ఉపాధికల్పనపై దృష్టి

### రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని మోదీ ఉద్ఘాటన

### 51,000కుపైగా అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ



**న్యూఢిల్లీ :** ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉపాధి కల్పనపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని, గత 11 సంవత్సరాలలో దేశం ప్రతి రంగంలోనూ పురోగతి సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పుకొచ్చారు. 51,000కు పైగా మంది అభ్యర్థులకు శనివారం మోదీ ఉద్యోగ నియామక లేఖలను పంపిణీ చేశారు. అనంతరం వర్చువల్‌గా ఆయన ప్రసంగిస్తూ పేదల కోసం 4 కోట్లకు పైగా ఇళ్లను నిర్మించడం, 10 కోట్లకు పైగా కొత్త ఎల్‌పిజి కనెక్షన్లను పంపిణీ చేయడం లేదా రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్ వంటి తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వల్ల లక్షలాది కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించాయని, ఇతర అనేక ఇతర కార్యక్రమాలు కూడా తయారీ రంగంలో వృద్ధికి దారి తీశాయని ఆయన అన్నారు. తన ఇటీవలి ఐదు దేశాల పర్యటన గురించి మాట్లాడుతూ భారతదేశ జనాభా, ప్రజాస్వామ్య బలాన్ని ప్రపంచం ఇప్పుడు గుర్తించిందన్నారు. భారతదేశ యువత సామర్థ్యమే దేశానికి అతిపెద్ద పెట్టుబడని, దేశ ఉజ్వల భవిష్యత్తుకు హామీ అని ఆయన అన్నారు. ‘భారతదేశం రెండు అనంత శక్తులను కలిగి ఉందని ప్రపంచం నేడు గుర్తిస్తోంది. ఒకటి జనాభా, మరొకటి ప్రజాస్వామ్యం. మరో మాటలో చెప్పాలంటే, అతిపెద్ద యువ జనాభా, అతిపెద్ద ప్రజాస్వామ్యం’ అని ఆయన అన్నారు. తన పర్యటన సందర్భంగా కుదిరిన ఒప్పందాలు దేశంలోనూ, విదేశాలలోనూ భారతీయ యువతకు ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. ఈ ఒప్పందాలు రక్షణ, ఔషధాలు, డిజిటల్ టెక్నాలజీ, శక్తి, అరుదైన భూ ఖనిజాలు వంటి కీలక రంగాలను కవర్ చేస్తాయి, సుదూర ప్రయోజనాలను సృష్టిస్తాయని పేర్కొన్నారు. ఈ చొరవలు భారతదేశ ప్రపంచ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాకుండా తయారీ, సేవలు రెండింటిలోనూ యువ భారతీయులకు అర్థవంతమైన అవకాశాలను కూడా సృష్టిస్తాయని ఆయన అన్నారు. గత 10 సంవత్సరాలలో 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడినట్లు పేర్కొన్నారు. ఈ పేద ప్రజలు గతంలో కష్టతరమైన జీవితాన్ని గడిపేవారు, మరణానికి భయపడే వారు కానీ ఇప్పుడు వారు పేదరికాన్ని ఓడించేంత బలంగా మారారన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదికను ఉటంకిస్తూ, గత దశాబ్దంలో 90 కోట్లకు పైగా ప్రజలు సంక్షేమ పథకాల పరిధిలోకి వచ్చారని మోదీ తెలిపారు. గిని సూచిక ఆధారంగా భారతదేశం అత్యధిక సమానత్వం కలిగిన దేశాలలో ఒకటి అని చెప్పారు. తన ప్రభుత్వ ప్రజానుకూల విధానాలే కారణమన్నారు. తయారీ రంగాన్ని పెంచడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించడం ఫలించిందని మోదీ అన్నారు. ఎలక్ట్రానిక్ తయారీ 11 సంవత్సరాలలో ఐదు రెట్లు పెరిగి రూ. 11 లక్షల కోట్లకు చేరుకుందని, మొబైల్ తయారీ యూనిట్లు దాదాపు 300గా ఉన్నాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ తయారీ గురించి గర్వంగా చర్చిస్తున్నారని, పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణ సమయంలో భారతదేశం స్వదేశీ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడాన్ని ఆయన స్పష్టంగా ప్రస్తావిస్తూ చెప్పారు. రక్షణ ఉత్పత్తి విలువ రూ. 1.25 లక్షల కోట్లకు మించిందని, భారతదేశం ఇప్పుడు మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద లోకోమోటివ్ ఉత్పత్తిదారుగా అవతరించిందని, రైలు, మెట్రో కోచ్‌లు బలమైన ఎగుమతులను నమోదు చేశాయని మోదీ అన్నారు. ఆటోమొబైల్ రంగం కేవలం ఐదు సంవత్సరాలలో యుఎస్‌డి 40 బిలియన్ల ఎఫ్‌డిఐని ఆకర్షించిందని, ఫలితంగా కొత్త కర్మాగారాలు, కొత్త ఉద్యోగ అవకాశాలు, రికార్డు వాహన అమ్మకాలు జరిగాయన్నారు. ప్రభుత్వం, ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని ప్రస్తావించినట్లుగా, కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై కూడా దృష్టి సారిస్తోందని ఆయన అన్నారు. దీని కింద ప్రైవేట్ రంగంలో వారి మొదటి ఉద్యోగంలో ఉన్న వ్యక్తులకు రూ. 15,000 ఇవ్వబడుతుంది. వారి మొదటి ఉద్యోగానికి సంబంధించిన మొదటి జీతానికి ప్రభుత్వం విరాళం ఇస్తుందని, దాదాపు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించిందని, ఇది దాదాపు 3.5 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టికి సహాయపడుతుందని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. కాగా, ప్రభుత్వ రోజ్‌గార్ మేళాలో భాగంగా ఉద్యోగ నియామక లేఖలను అందిస్తున్నారు. దీని కింద ఇప్పటివరకు 10 లక్షలకు పైగా నియామక లేఖలు జారీ చేయబడ్డాయి.

**నియామక పత్రాలను అందించిన మంత్రి జి.కిషన్‌రెడి**

దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో 16వ రోజ్‌గార్ మేళాను సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి 114 మందికి నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా దేశానికి సేవ చేసే ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన నూతన ఉద్యోగులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రోజ్‌గార్ మేళా కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని, యువత సాధికారత, ఉపాధి కల్పన పట్ల ప్రధానమంత్రి నిబద్ధతను ప్రదర్శించే నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు రోజ్‌గార్ మేళాల ద్వారా సుమారు 10,50,000 ఉద్యోగాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు. శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించిందని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమం,దేశ అభివృద్ధి కోసం ప్రారంభించిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విశ్వకర్మ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకం, ముద్ర యోజన వంటి వివిధ పథకాల గురించి వివరించారు. ప్రపంచంలోనే లోకోమోటివ్ ఉత్పత్తిలో నంబర్ 1గా ఉండటంతో సహా వివిధ విభాగాలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే... తొక్కిసలాట

### ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో ఘటనపై నివేదిక

### ఆర్‌సిబి, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ నిర్వాహకులు డిఎన్ఎ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులే బాధ్యులని వెల్లడి



**బెంగళూరు :** ఐపిఎల్‌లో తొలి ట్రోఫీ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ తాజాగా రిపోర్ట్ వెల్లడించింది. ఈ రిపోర్ట్‌ను కమిషన్ సిఎం సిద్ధరామయ్యకు సమర్పించింది. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు ఆర్‌సిబి, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ నిర్వాహకులు డిఎన్ఎ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులే బాధ్యులని వెల్లడించింది. జన సమూహాన్ని నియంత్రించడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ వారు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారని పేర్కొంది. విధి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణంగా పేర్కొంది. ఈ ఘటనలో ప్రణాళిక, సమన్వయం, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపాలపై కమిషన్ దాదాపు నెల రోజుల పాటూ విచారణ జరిపింది. ఘటనాస్థలిని సందర్శించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసు అధికారులు, కెఎస్‌సిఎ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ విచారణలో స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని గుర్తించింది. అంతేకాదు స్టేడియం లోపల 79 మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపింది. స్టేడియం బయట ఒక్క పోలీసు, చివరికి అంబులెన్స్‌లు కూడా లేవని విచారణలో గుర్తించింది. అంతేకాకుండా, కీలక అధికారులు ఘటనపై తక్షణమే స్పందించడంలో విఫలమయ్యారని విచారణలో తేలింది. కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపిఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత నెల 4న నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బిజెపి ఆరోపించింది. తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తొలుత మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్‌సిబి, కెఎస్‌సిఎ, డిఎన్ఎ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఎఫ్ఆర్‌లు కూడా నమోదు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. ఇక ఈ ఘటన నేపథ్యంలో బెంగళూరు పోలీస్ కమిషనర్, మరో ఇద్దరు ఐపిఎస్ అధికారులు సహా ఐదుగురు పోలీసు అధికారులను తమ విధుల నుంచి ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనలో ఇప్పటికే పలువురు అరెస్టయ్యారు.

## సుక్మాలో 23 మంది నక్సల్స్ లొంగుబాటు



సుక్మా : ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం మూడు జంటలు సహా 23 మంది కరుడుగట్టిన నక్సలైట్లు లొంగిపోయారు. వీరి తలలపై మొత్తంగా రూ. 1.18 కోట్ల రివార్డు ఉన్నట్లు ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. లొంగిపోయిన నక్సలైట్లలో 11 మంది సీనియర్ క్యాడర్లు ఉన్నారని, వీరిలో ఎక్కువ మంది పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నంబర్–1లో చురుకుగా పనిచేస్తున్నారన్నారు. ‘బోలు’ మావోయిస్టు భావజాలం, అమాయక గిరిజనులపై నక్సలైట్లు చేసిన దురాగతాలు, నిషేధిత సంస్థలో పెరుగుతున్న అంతర్గత విభేదాల పట్ల తమ నిరాశను వ్యక్త పరుస్తూ వారు సీనియర్ పోలీసు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) అధికారుల ముందు లొంగిపోయారని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. లొంగిపోయిన క్యాడర్లలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారని ఆయన చెప్పారు. లోకేష్ అలియాస్ పోడియం భీమా (35), రమేష్ అలియాస్ కల్లు కేసా (23), కవాసి మాసా (35), మద్కం హుంగా (23), నుప్పో గంగి (28), పునేం దేవే (30), పరాస్కి పాండే (22), మాద్వి జోగా (20), నుప్పో లచ్చు (25), పోడియం సుఖ్‌రామ్ (24) మరియు దుధి భీమాలకు ఒక్కొక్కరికి రూ. 8 లక్షల రివార్డు ప్రకటించారని అధికారి తెలిపారు. లోకేశ్ ఒక డివిజనల్ కమిటీ సభ్యుడు కాగా, మరో ఎనిమిది మంది పిఎల్‌జిఎ బెటాలియన్ నంబర్–1లో సభ్యులు. మరో నలుగురు కేడర్లు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, ఒక కేడర్‌కు రూ. 3 లక్షలు, ఏడుగురు కేడర్లకు రూ. లక్ష చొప్పున రివార్డు ప్రకటించారని ఆయన చెప్పారు. లొంగిపోయిన నక్సలైట్లలో కొందరు మావోయిస్టుల ఆమ్దాయి, జాగర్గుండ, కెర్లపాల్ ఏరియా కమిటీలలో చురుగ్గా ఉన్నారని అధికారి తెలిపారు. కాగా, లొంగిపోయిన నక్సలైట్లందరికీ ఒక్కొక్కరికి రూ. 50,000 సహాయం అందించామని, ప్రభుత్వ విధానం ప్రకారం వారికి మరింత పునరావాసం కల్పిస్తామన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం, అభుజ్‌మడ్ ప్రాంతంలో చురుకుగా ఉండి రూ. 37.5 లక్షల సమష్టి రివార్డును కలిగి ఉన్న 22 మంది నక్సలైట్లు నారాయణ్‌పూర్ జిల్లాలో లొంగిపోయారు.

## గోకర్ణ గుహలో రష్యన్ మహిళ

### ఇద్దరు పిల్లలతో కలిసి కొన్ని రోజులుగా అడవిలో నివాసం?

### గస్తీలో గుర్తించిన పోలీసులు



**బెంగళూరు:** రష్యాకు చెందిన మహిళ తన ఇద్దరు కూతుళ్లతో కలిసి దట్టమైన అడవిలోని గుహలో చాలా కాలం నివసిస్తున్నది. ఇటీవల అక్కడ గస్తీ నిర్వహించిన పోలీసులు వీరిని గమనించారు. విషపూరిత పాములు, మృగాలతో పాటు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ఆ ప్రాంతం నుంచి వారిని తరలించారు. కర్ణాటకలోని గోకర్ణలో ఈ సంఘటన జరిగింది. దట్టమైన అటవీ ప్రాంతంలోని రామతీర్థ కొండపై ఉన్న ప్రమాదకర గుహలో రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నది. ఈనెల 9న పర్యాటకుల భద్రత కోసం గోకర్ణ పోలీసులు రామతీర్థ కొండ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి గుహలోని గుడిసెలో నివసిస్తున్న రష్యా మహిళ, ఆమె కుమార్తెలను గమనించారు. కాగా, రష్యా మహిళను 40 ఏళ్ల నీనా కుటినా, ఇద్దరు కుమార్తెలను 6 ఏళ్ల ప్రేమ, 4 ఏళ్ల అమాగా పోలీసులు గుర్తించారు. ఆమెను ప్రశ్నించగా గోవా నుంచి ఇక్కడకు చేరుకుని గుహలో ఆధ్యాత్మిక జీవితం గడుపుతున్నట్లు తెలిపింది. పాస్‌పోర్ట్, వీసా పత్రాలు ఆ గుహలో ఎక్కడో పోయినట్లు చెప్పింది. అయితే ఆ ప్రాంతం ప్రమాదకరమని పోలీసులు తెలిపారు. రష్యా మహిళ అభ్యర్థన మేరకు బంకికోడ్ల గ్రామంలోని మహిళా సన్యాసి యోగరత్న సరస్వతి ఆశ్రమానికి తొలుత వారిని తరలించారు. మరోవైపు గోకర్ణ పోలీసులు, అటవీ శాఖ అధికారులు కలిసి ఆ గుహలో సోదా చేయగా రష్యా మహిళ పాస్‌పోర్ట్, వీసా పత్రాలు లభించాయి. 2017 ఏప్రిల్ 17 వరకు గడువు ఉన్న బిజినెస్ వీసాపై నీనా భారత్‌కు వచ్చినట్లు వాటి ద్వారా తెలిసింది. 2018 ఏప్రిల్ 19న గోవాలోని విదేశీ కార్యాయలం భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆమెకు చెప్పింది. దీంతో నేపాల్ వెళ్లిన రష్యా మహిళ అదే ఏడాది సెప్టెంబర్ 8న తిరిగి భారత్‌కు వచ్చినట్లు ఆమె రికార్డుల ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. కాగా, వీసా నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో రష్యా మహిళ, ఆమె ఇద్దరు కుమార్తెలను కార్వార్‌లోని మహిళా రిసెప్షన్ సెంటర్‌కు పోలీసులు తరలించారు. వారిని రష్యాకు తిరిగి పంపేందుకు బెంగళూరులోని విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సంప్రదించినట్లు ఉత్తర కన్నడ పోలీస్ అధికారి వెల్లడించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## సెల్ఫీ దిగుదామని భర్తను నదిలోకి తోసేసిన భార్య.. రక్షించిన స్థానికులు

**ప్రజాపక్షం/కృష్ణ:** సెల్ఫీ దిగుదామని నమ్మించి భర్తను నదిలోకి తోసేసిన ఘటన రాయచూరు జిల్లా కాద్లురుగురజాపూర్ మధ్య గల కృష్ణ బ్రిడ్జి దగ్గర జరిగింది. వివరాల ప్రకారం శక్తినగర్ చెందిన తాతప్ప అతడి భార్య మోటర్ సైకిల్ వెళ్తు బ్రిడ్జి దగ్గర ఆపారు. సెల్ఫీ దిగుదామని చెప్పి నీళ్లలోకి తోసేసింది. ఆ ప్రవాహానికి కొట్టుకు పోతుండగా, ఈత రావడంతో అతను నది మధ్యలో ఉన్న ఒడ్డు పై గడ్డకు చేరుకున్నాడు ఈ క్రమంలో స్థానికులు గమనించి పొడవాటి తాళ్ళను నదిలోకి వేసి అతడిని సురక్షితంగా బయటకు తీశారు. కాగా తన భార్య హత్య చేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. ఈ ఘటన నారాయణపేట్, జిల్లా కృష్ణ మండలంలోని చేగుంట గ్రామం కర్ణాటక సరిహద్దులో జరిగింది.



## కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు
### ముషీరాబాద్‌లో దుకాణం సీజ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా కల్లు కంపౌండ్లపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కల్లు తయారీ, కల్తీ కల్లు విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలకు దిగింది. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కల్లు కంపౌండ్లపై దాడులు నిర్వహించి, అనుమతులు లేని కల్లు తయారీ కేంద్రాలను సీజ్ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇదివరకే మూడు అక్రమ కల్లు కంపౌండ్లపై కేసులు నమోదు చేయగా.. తాజాగా ముషీరాబాద్లో అనుమతులు లేని ఒక కల్లు కంపౌండ్ను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. ఈ దాడుల్లో అక్రమంగా తయారు చేసిన కల్లు, జాగరీ వాష్, ఇతర సామగ్రిని, పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్టేట్ టాస్క్ ఫోర్స్ , డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ బృందాల సమన్వయంతో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, శంషాబాద్ వంటి ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.

## బిసి రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారు
### బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసి రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారని, మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీం కోర్టు అంగీకరించవని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బిసిలను మోసం చేస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఆర్డినెన్సు తీసుకురాకుండానే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదని ఆరోపించారు. శాసనసభ సమావేశాలను ఏర్పాటు చేసి, బిసి రిజర్వేషన్లను ఏ విధంగా అమలు చేస్తారో చర్చించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా, బిసిలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడాలన్నారు.

## అంతర్రాష్ట్ర బైక్ దొంగల అరెస్ట్
### 13 బైక్‌ల స్వాధీనం



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** వివిధ ప్రాంతాలలో పార్క్ చేసిన బైక్‌లను దొంగలించే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జహీరాబాద్ పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి 13 బైక్‌లను స్వాదీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ సైదా నాయక్ ,సీఐ శివలింగం లు వివరాలు వెల్లడించారు. జహీరాబాద్ పట్టణ సమీపంలోని బీదర్ రోడ్డు జాతీయ రహదారి బ్రిడ్జ్ కింద శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పల్సర్ బైక్ పై ముగ్గురు వ్యక్తులు బీదర్ వైపు వెళ్తుండగా అనుమానం వేసి పట్టుకుని విచారించారు. వారు నడుపుతున్న బైక్ కు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు వారిని లోతుగా విచారించగాబైక్ ల దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. కర్ణాటకలోని బీదర్ కు చెందిన ఎండిఫారుక్ అంజద్ పాషా లాహిక్ లు ఓ ముఠాగా ఏర్పడి జహీరాబాద్ సదాశివపేట,సంగారెడ్డి ,హైదరాబాద్ ప్రాంతాలలో బైక్ లను దొంగలించినట్లు విచారణలో తేలింది .వారి నుండి 10 లక్షల విలువ చేసి 13 బైక్ లను స్వాదీనం చేసుకుని ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. బైక్ దొంగలను పట్టుకోవడంతో జహీరాబాద్ ఎస్ఐ వినయ్ కుమార్ సిబ్బంది నర్సింలు సంజీవరావు, ఓందేవ్ ఆస్లాం , ఆనంద్, హరినేత్రలను డిఎస్పీ సైదా సిఐ శిలింగంలు అభినందించారు.

## యూరప్,మెక్సికోలపై ఆగస్టు 1 నుండీ 30 శాతం టారిఫ్‌లు

**బ్రిడ్జ్‌వాటర్:** యూరోపియన్‌యూనియన్(ఇయు) , మెక్సికోలపై 30 శాతం అదనపు టారిఫ్‌లు ట్రంప్ విధించారు. ఆగస్టు 1వ తేదీ నుండి ఆ టారిఫ్‌లు అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. ఇ.యు, మెక్సికో రెండు అమెరికాతో వాణిజ్యం చేస్తున్న అతిపెద్ద భాగస్వాములు. ఈ టారిఫ్‌లు అన్నింటికీ వర్తిస్తాయి. వారికి ఈ మేరకు లేఖు వెళ్ళాయి. సోషల్ మీడియాలో ఈ లేఖలను ట్రంప్ పోస్టు చేశారు. మిత్రులకు, శత్రుదేశాలకు టారిఫ్‌లు ఒకేవిధంగా అమలులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రచారం సందర్భంగా మళ్ళీ గెలిస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు పునాదులు వేస్తానని వాగ్దానం చేశారు. ‘‘మాగా’’ ప్రణాళికలో భాగమే ఇదంతా. శనివారంనాడు తాజాగా పంపిన టారిఫ్ లేఖలతో ట్రంప్ ఇప్పటివరకూ యూరోపియన్ యూనియన్ సహా మొత్తం 24 దేశాలకు లేఖలు పంపారు. ఒక్క ఇ.యులోనే 27 సభ్యదేశాలున్నాయి. కాగా మెక్సికో దేశాధ్యక్షుడికి రాసిన లేఖలో ట్రంప్, ఎలాంటి అధికారిక పత్రాలు లేని అనధికార వలస ప్రజలను అమెరికాలోకి రాకుండా అడ్డుకోవాలని, అదేవిధంగా అత్యంత ప్రమాదకరమైన ఫెంటానైల్ డ్రగ్స్‌ను కూడా అక్రమంగా అమెరికాలోకి రవాణా చేయకుండా తగిన చర్యలు తీసుకోగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అక్రమంగా మాదకద్రవ్యాలను రవాణాచేయడంలో ఉత్తర అమెరికా ఒక కీలక ప్రాంతంగా మారకుండా అడ్డుకునేందుకు ఇప్పటివరకూ ఎలాంటి ప్రయత్నాలూ జరగలేదని పేర్కొన్నారు. ‘‘అమెరికాతో ఉన్న సరిహద్దులను కాపాడటంలో మెక్సికో నాకు సహాయం చేస్తోంది, కానీ మెక్సికో ప్రభుత్వం కావాల్సినంతస్థాయిలో చేయడంలేదు’’ అని ట్రంప్ పేర్కొన్నారు. ‘‘యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య సంబంధాల కార్యకలాపాల గురించి చర్చించడానికి మనకు బోలెడంత సమయం ఉంది, కానీ అంతదూరం సాగదీయకుండా తక్కువ సమయంలోనే మేం ఒక ముగింపు ఇచ్చాం,మీ టారిఫ్‌లవల్ల, నాన్–టారిఫ్ విధానాలు, వాణిజ్య ఆటంకాలవల్ల అమెరికా వాణిజ్య లోటు పెరుగుతోంది’’ అని ట్రంప్ యూరోపియన్ యూనియన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

### చర్చలకు కట్టుబడ్డాం : వోండర్‌లేయన్

ట్రంప్ పంపిన టారిఫ్ లేఖలపై యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వోండర్‌లేయన్ స్పందిస్తూ, ట్రంప్‌తో చర్చలకు, వాణిజ్య సుస్థిరతకు, అమెరికా,యూరప్ మధ్య నిర్మాణాత్మకమైన వాణిజ్య భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అదేసమయంలో, యూరప్ ప్రయోజాలను కూడా కాపాడుకునేందుకు ప్రతీకార చర్యల ద్వారా తాము కృషి చేస్తామన్నారు. కాగా ఇటలీ ప్రభుత్వం శనివారంనాడు ఒక ప్రకటన చేస్తూ, యూరోపియన్ కమిషన్ చేస్తున్న కృషికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపింది. అందరిభాగస్వాములతోనూ న్యాయబద్ధమై ఒప్పందాలు చేసుకోవడం ద్వారా సంబంధాలను పటిష్టం చేసుకునేందుకే తాము ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంది.

## గురుకుల భవన నిర్మాణాలకు స్థల సేకరణ చేస్తే
# నిధులు మంజూరు చేస్తాం

**నార్కెట్‌పల్లి బస్‌డిపోను దత్తత తీసుకొని పూర్వ వైభవం తీసుకొస్తాం**

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బిసి సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు.శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 32 బిసి సంక్షేమ పాఠశాలలు,కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు చూసి ప్రతిపాదనలు పంపించాలన్నారు.కులవృత్తులను కాపాడటంలో భాగంగా ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు, 5 లక్షల తాటి చెట్లను నాటడం రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద ఈ 18 నెలల కాలంలో 195 కోట్ల మంది మహిళలు రాను పోను 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్‌టిసిలో 3035 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని, హైదరాబాదులో కాలుష్యం తగ్గించేందుకుగాను ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, త్వరలోనే 2,800 బస్సులు హైదరాబాద్లో తిరిగే ఏర్పాటు చేస్తున్నామని, నల్లగొండ జిల్లాకు 77 ఈవి బస్సులను మంజూరు చేయగా, శనివారం సుమారు 40 బస్సులను ప్రారంభించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. నిజాం కాలం నాటి నార్కెట్‌పల్లి బస్‌డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్‌ను సెట్ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ ,మిర్యాలగూడ, నార్కెట్పల్లి బస్సులను పెంచాలని, బీసీ సంక్షేమ హాస్టల్లు, భవనాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ,నకిరేకల్ బస్ డిపోను పట్టిష్టం చేయాలని కోరారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణముఖ్యం అనే నినాదాలను ప్రతి వాహనం వెనుక తప్పనిసరిగా రాయించాలని ,డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే సమయంలో కఠినంగా ఉండాలని ,తప్పనిసరిగా వ్యక్తులు లేకుండా లైసెన్స్ ఇవ్వవద్దని, దండు మల్కాపూర్ లోని ఫిట్నెస్ సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాల ,సంక్షేమ వసతి గృహాలను పూర్తిచేసి వినియోగం లోకి తేవాలని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్,నాగార్జునసాగర్ శాసనసభ్యులు కొందూరు జైవీర్ రెడ్డి,బత్తుల లక్ష్మా రెడ్డి,వేముల వీరేశం,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాట్లాడరూ. రవాణా, బీసీ సంక్షేమ వసతి గృహాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,జిల్లా ఎస్‌పి శరత్చంద్ర పవర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు.







### బస్ స్టేషన్ లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్ లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. జిల్లాకు 40 బస్సులు రాగా,శనివారం 10 బస్సులకు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ వరకు బస్సు నడిపిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,పాల్గొన్న రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎం పి రఘువీర్ రెడ్డి,ఎం ఎల్ సి శంకర్ నాయక్,ఎం ఎల్ ఏ లు బత్తుల లక్ష్మా రెడ్డి,వేముల వీరేశం,కుందూరు జై వీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలు ఉన్నారు.

## ఫిట్ ఫార్ములా కార్యక్రమాలు అభినందనీయం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆటిజం, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం క్రీడాకారులు నిర్వహిస్తున్న ఫిట్ ఫార్ములా సంస్థ అభినందనీయమైన పాత్ర పోషిస్తుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణలో క్రీడల అభివృద్ధిలో భాగం గా వివిధ స్వచ్ఛంద సంస్థలు క్రీడా సంస్థలు చేసే కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు ఎప్పటికీ ఉంటుందని ఆయన అన్నారు.శనివారం తనను కలిసిన ఫిట్ ఫార్ములా సంస్థ ప్రతినిధులు ఆయనను కలిసి తమ కార్యక్రమాలు వివరించారు. ఫిట్నెస్ యోగ స్విమ్మింగ్ పోటీలు వంటి క్రీడా కార్యక్రమాలతో పాటు రక్త దాన శిబిరాల నిర్వహిస్తున్ననిర్వాహకులు వినోద్ పాశ్వాన్, మెగా టెర్సే, యంబి సంజయ్ సోనారేలను ఆయన అభినందించారు. ఆటిజం మరియు పారా క్రీడాకారుల కోసం వివిధ కార్యక్రమాలునిర్వహించాలని ఎమ్మె ల్యే వారికి సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల స్విమ్మింగ్ ఛాంపియన్షిప్2025 నిర్వహించినందుకు వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.

## దక్షిణ మధ్య రైల్వే జిఎంగా సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్‌సర్వీస్(ఐఆర్ఎంఎస్)కు చెందిన సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు.1988 బ్యాచ్ ఇండియన్ రైల్వే ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఆర్ఎస్ఈ) కు చెందినన సంజయ్‌కుమార్ సెంట్రల్ ఆర్గనైజేషన్ ఆఫ్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (సిఒఆర్ఇ) జనరల్ మేనేజర్‌గా పనిచేశారు.సివిల్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు,విధానాలనుఅమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆర్‌డిఎస్ఓ, ఆర్ఐటిఈఎస్, రైల్వే బోర్డులో విశిష్టమైన కెరీర్‌తో, ఆయన రైల్వే మౌలిక సదుపాయాలు, మెట్రో ప్రాజెక్టులు,అధునాతన రైలు సాంకేతికతల అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతూ తన నాయకత్వ పటిష్ట లక్షణాలను సుస్థిరం చేసుకున్నారు. తొలుత శ్రీవాస్తవ వల్సాద్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గాతన కెరీర్‌ను ప్రారంభించి, తరువాత ముంబై, వడోదరలో డివిజనల్ ట్రాక్ ఇంజనీర్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వంటి వివిధ కీలక పదవులను నిర్వహించారు.కోల్‌కతా, కొచ్చి, నాగ్‌పూర్ మెట్రోలతో సహా మెట్రో ప్రాజెక్టులకు కృషి చేశారు.

## భూమికి తిరిగొచ్చాక వారం రోజులు ఫ్లయిట్ సర్జన్ పర్యవేక్షణలో శుక్లా

**న్యూఢిల్లీ :** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఐఎస్ఎస్) తిరిగి వచ్చిన తర్వాత వారం రోజుల పాటు ఫ్లయిట్ సర్జన్ పర్యవేక్షణలోనే గడపాల్సి ఉంటుంది. భూవాతావరణానికి అలవాటుపడేందుకు, భారత రహిత పరిస్థితి నుండి భూమ్యాకర్షణశక్తిని పొంది పూర్తిబలం పుంజుకోవడానికి ఆయనకు అంత సమయం పడుతుంది. శుక్లా ప్రయాణం నిమిత్తం ఇస్రో రూ.550 కోట్లు ఐఎస్ఎస్‌కు చెల్లించింది. ఈ నెల 15వ తేదీన అంటే మరో మూడు రోజుల్లో శుక్లా తిరిగి వస్తారు. డ్రాగన్ అంతరిక్ష నౌక ఈ నలుగురినీ తీసుకుని ఈనెల 14వ తేదీ సాయంత్రం 4.35 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి విడివడి తిరుగు ప్రయాణం ప్రారంభిస్తుంది. నిర్ణీత ప్రకారం ఆ మరునాడే మధ్యాహ్నం మూడుగంటలకు కాలిఫోర్నియా తీరం సమీపంలో దిగుతారని నాసా అంచనా. భారతకాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.25 గంటలకే వ్యోమగాములు డ్రాగన్ నౌకలోకి ప్రవేశిస్తారు. గంటకు 28,000 కి.మీ వేగంతో ఐఎస్ఎస్ భూమిచుట్టూ తిరుగుతూ ఉంటుంది. ఆ సమయంలో డ్రాగన్ నౌక తనకుతానుగా నిర్ణయం తీసుకుని మెల్లిగా ఐఎస్ఎస్ నుండి విడిపోవడం ప్రారంభించి తిరుగు ప్రయాణమవుతుంది.

‘‘వ్యోమగాములు భూమికి చేరుకున్న వెంటనే వారిని నౌకలోంచి బయటకు తీసుకువచ్చిఏడురోజులపాటు పునరావాసానికి పంపుతారు. ఈ కాలంలో ఆయన ప్రత్యేక సర్జన్ పర్యవేక్షణలో గడపాలి. భారతదేశం రాబోయే సంవత్సరాలలో రోదసీలోకి వరుసగా మానవ సహిత ప్రయాణాలు సొంతంగా చేపట్టానికి అవసరమైన అనుభవాన్ని సమకూర్చుకోవడానికి శుక్లా యాత్ర ఒక మైలురాయి ఘట్టం. ఈ అనుభవాలను ఇస్రో ప్రామాణికంగా తీసుకుని మనకు అనుకూలమైన విధంగా కొత్త ఆలోచనలతో పరిశోధనలు చేపట్టేందుకు విభిన్న ప్రణాళికలు చేసుకోవడానికి ఈ యాత్ర తొలిపాఠంగా ఉపయోగపడుతుంది. వచ్చేటప్పుడు డ్రాగన్ నౌక 580 పౌండ్ల బరువైన సరుకులను కూడా భూమికి తీసుకువస్తుంది. ఐఎస్ఎస్‌కు వెళ్ళిన నలుగురు వ్యోమగాములూ ఈ 15 రోజుల్లో వివిధ రకాల 60 ప్రయోగాలు చేశారు. దానికి సంబంధించిన డేటా, సామాగ్రిని కూడా వారు వెంట తెస్తారు. జూన్ 26న ఆయన కాలిఫోర్నియా తీరంలో ఉన్న ప్రయోగకేంద్రం నుండి మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి శుక్లా ఐఎస్ఎస్‌కు ఎక్స్–4 మిషన్‌లో భాగంగా వెళ్ళారు.

## తక్కువ ఆర్థిక భారం గల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
### ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తక్కువ ఆర్థిక భారం గల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు అన్నారు. హైదరాబాద్ సచివాలయం సమీపంలోని మింట్ కాంపౌండ్ వద్ద ఉన్న ఎస్‌టిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పీడకలగా మిగిల్చిన 317 జి.ఓ బాధితులు వేలాదిమంది తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం వెంటనే ఉపశమనం కలిగించాలన్నారు. వారిని స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని, రాష్ట్రంలో సుమారు 700 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, దానికంటే ముందుగా బదిలీలను చేసి, పదోన్నతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలో 24 జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఒకేషనల్ అధ్యాపకులకు క్వాలిఫికేషన్ నిర్ధారణ చేసి, పోస్టులను కూడా మంజూరు చేస్తూ టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. కెజిబివి మహిళా ఉపాధ్యాయులకు సెలవులను 27 వరకు పెంచాలన్నారు. ఉద్యోగ నియామకాలలో వారికి వెయిటేజ్ కల్పించాలన్నారు.

## బిహార్ అసెంబ్లీ ఎన్నికల సీట్ల పంపకాలపై...
## ఇండియా కూటమి భాగస్వాముల ‘సమావేశం షురూ’

**పాట్నా :** అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ఈ ఏడాది చివర్లో జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో అధికారం చేజిక్కించుకునేందుకు ఇండియా కూటమి భాగస్వాములు కూడా సంఘటితమవుతున్నారు. భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకంతోపాటు, ఇతర అంశాలపైనా చర్చించేందుకు బిహార్‌లో ఇండియా కూటమి భాగస్వాములు శనివారం ఇక్కడ మారథాన్ మేథోమథన సమావేశాన్ని నిర్వహించారు. బిహార్ శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్ నివాసంలో ఈ సమావేశం జరిగింది. దాదాపు ఆరుగంటలపాలు ఈ సమావేశం కొనసాగింది. అనంతరం సంకీర్ణ సమావేశానికి నాయకత్వం వహిస్తున్న తేజస్వీ యాదవ్ విలేకరులతో ముచ్చటించారు. ‘ఔను, సీట్ల పంపకాల చర్చలు ప్రారంభం అయ్యాయి. కానీ ఇప్పుడే ఆ వివరాలను నేను వెల్లడించలేను. చర్చలు అంతర్గత విషయం. విషయాలు ఖరారైన తర్వాతే మేం ఆ వివరాలు వెల్లడిస్తాం’ అని ఇండియా కూటమి నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థిగా రంగంలో ఉన్న ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ చెప్పారు. ఈ ఇండియా కూటమి భాగస్వాముల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బిహార్ ఇన్‌చార్జి కృష్ణ అల్లవారు. వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ ప్రెసిడెంట్ ముఖేష్ సహానీ, వామపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు నాయకులు హాజరయ్యారు.

# విద్యార్థులను చదువుతో పాటు ఆటల్లోనూ ప్రోత్సహించాలి
### మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్ధిపేట ప్రతినిధి :** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ ఆడే క్రీడ వాలీబాల్ అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. అన్ని గ్రామాల్లో వాలీబాల్ నెట్ వేసుకొని ఆడుకునేవారన్నారు. చిన్ననాటి నుండి వాలీబాల్ ఆటపై ఎంతో ఆసక్తి ఉండేదన్నారు. శనివారం రాత్రి సిద్ధిపేట సిటిజన్స్ క్లబ్‌లో రాష్ట్ర స్థాయి ఉమెన్ వాలీబాల్ పోటీలను మాజీ మం త్రి హరీష్‌రావు ప్రారంభించి మాట్లాడారు. సిద్ధిపేట వాలీబాల్ ఆసోసియేషన్ వాళ్లు మంచి క్రీడకారులను రాష్ట్రానికి,దేశానికి ఆందించినట్లు తెలిపారు. ఇప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదువుకొని ఇంజనీర్లు, డాక్టర్లు అయి బయట దేశాలకు వెళ్లాలని కోరుకుంటున్నారన్నారు. కాని ఆరోగ్యం గురించి మరచిపోతున్నారన్నారు. చిన్న వయస్సులో మధుమేహం లాంటి వ్యాధులు వచ్చి బాధపడుతున్నారన్నారు. ఎంత ఆస్థి సంపాదించమని, ఎంతబాగ చదివించామని, ఎంత తొందరగా విదేశాలకు పంపించాలని ఆలోచిస్తున్నారని.మంచి ఆరోగ్యం అందించాలని ఆలోచించాలని సూచించారు. పిల్లలపై నిజమైనవారి శారీర ధృడత్వానికి కృషిచేయాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారని, ఆరోగ్యం లేకుండ ఎన్ని ఆస్తిపాస్తులు సమకూర్చిన వృధా అవుతాయన్నారు. రోజు ఉదయం పాఠశాలలకు తీసుకెళ్లినట్లుగా..సాయంత్రం స్టేడియం తీసుకెళ్లాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ఏంతో ముఖ్యమన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండి ఆటలను ఆలవాటు చేయాలన్నారు. కార్పోరేట్ విద్యలో ఎసీల్లో చదువుకున్న వారు ఆటలపై శ్రద్ధ తగ్గిపోతుందన్నారు. విద్యార్థులు అనుకున్నమార్కులు రాలేదని, ర్యాంకు రాలేదని మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. పిల్లలు ఆటలు ఆడినప్పుడు గెలుపు ఓటమిలు వారు సమీక్షించుకోగలుగుతారన్నారు. మానసిక సంసిద్ధతకు ఆటలు నేర్పుతాయన్నారు. కోవిడ్ సమయంలో క్రీడకారులు ఆరోగ్యంగా ఉన్నారని, క్రీడకారుల డేత్ రేట్ తక్కువ నమోదైందన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ గెమ్‌లు ఆడటం వల్ల మానసికంగా దెబ్బతింటున్నారన్నారు. ఈరోజు ప్రపంచం ఎదురుకుంటున్న పెద్ద సమస్యల్లో ఇది ఒకటి అన్నారు. సిద్ధిపేటలో జాతీయ స్థాయి వాలీబాల్ సౌకర్యాలతో పాటు ఇంకా మంచి సౌకర్యాలను ఏర్పాటు చేసుకుందామన్నారు. సిద్ధిపేటలో జూనియర్స్,సబ్ జూనియర్స్ నేషనల్ పోటీలను నిర్వహించాలని నేషనల్ వాలీబాల్ ఆసోసియేషన్ వారిని కోరారు. జాతీయ స్థాయి పోటీలు జరిగితే విద్యార్థులకుఏంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. వాలీబాల్ టౌర్నమెంట్‌లో పాల్గొనానికకి వచ్చిన వివిధ జిల్లా ల క్రీడకారులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వాలీబాల్ ఆసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులుహన్మంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, సిద్ధిపేట సిటిజన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎంఎస్ రమేశ్,ఉపాధ్యక్షులు చెంది రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,కోశాధికారి చందా వెంకటేశ్వర్లు, ప్రతినిధులు బాలకిషన్,కాముని శ్రీకాంత్, జిజి గౌడ్, పాల సాయిరాం. రవీందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి.మచ్చవేణుగోపాల్‌రెడ్డి,మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిద్ధిపేట క్యాంపు కార్యాలయంలో 167 లబ్ధిదారులకు 38లక్షల 54 వేల సిఎం సహాయనిధి చెక్కులను మాజీ మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు.



## పెన్షనర్స్‌కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/మక్తల్:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పెన్షనర్స్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి రిటైర్మెంట్ అయినా పెన్షనర్స్‌కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో చెల్లించాలని రిటైర్డ్ అయినా పెన్షనర్స్ చాలా అప్పులు చేసి వడ్డీ చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వము వెంటనే గమనించి వారికి రావలసిన బెనిఫిట్స్ చెల్లించాలని, అలాగే ఐదు డీఏలను కొత్త పీఆర్సీని వెంటనే అమలు చేయాలని రిటైర్డ్ అయినా ఎంప్లాయ్ యునైట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందించాలని కోరారు. పెన్షనర్స్ కు రావాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం పెన్షనర్స్ సంఘం సభ్యులు, బి.భాస్కర్, సూర్యప్రకాష్, సిద్ది లింగయ్య, జనార్దన్, తులసప్ప, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, అరుణ, సుజాత, నర్సమ్మ, దేవేంద్రప్ప, సురేందర్, రాములు పాషా, తిప్పన్న, కిష్టయ్య గౌడ్, జగదీష్, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఫ్రీ బస్ పాస్' ఇవ్వాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/ఉట్కూర్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని విద్యార్థులు పట్టణాలకు వెళ్లి చదువుకోవడం కోసం 12 సంవత్సరాలలోపు విద్యార్థులకు 35 కిమీ వరకు ఫ్రీ బస్ పాస్ ఇవ్వాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి సామాజిక కార్యకర్త హెచ్ నరసింహ వినతి పత్రం సమర్పించారు. మినీ పాస్ విద్యార్థులకు 35 కిమీ వరకు ఇచ్చినట్లు ఫ్రీ బస్ పాస్ కూడా 12 సంవత్సరాలలోపు విద్యార్థులకు 35 కిమీ వరకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బిజ్వార్‌రెడ్డివ్వాడ్, బిజ్వార్ మక్తల్‌కు ప్రయాణికులకు, విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని కోరారు.

## ఆటో, బైక్ ఢీకొని బాలుడు మృతి



**ప్రజాపక్షం/ధన్వాడ:** ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామం నుంచి ఆటో మందారం వైపు వెళ్తుండగా బైకు ఎదురెదురుగా ఢీకొని నిలుగుర్తి గ్రామంకు చెందిన శంకర్ కుమారుడు గణరాజుని 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీనికి కారణం ఉట్కూరు మండలం ఆవుసలోని పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వడ్ల శేఖర్ నిర్లక్ష్యంగా రావడంతో నా కుమారుడు మృతి చెందని నా భర్తకు కూడా బలమైన గాయాలు అయ్యాయని బాలుని తల్లి ధన్వాడ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగింది.

## విద్యార్థులకు అన్నిసౌకర్యాలు




**ప్రజాపక్షం/బిజినేపల్లి :** ప్రభుత్వపరంగా విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపాల్ సుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్నిరకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తున్నామని తెలిపారు. దీనికితోడుగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యను బోధించడం జరుగుతుందని, విద్యార్థులు ఎప్పుడు పాఠశాలలో ఉండేవిధంగా తమ పిల్లలని ప్రోత్సహించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శంకర్, విద్యార్థుల కమిటీ వైస్‌చైర్మన్ విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

## సెలవురోజున రెవెన్యూ సిబ్బంది విధులు



**ప్రజాపక్షం/వెల్దండ :** సెలవుదినాల్లో కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని అనుకుంటూ కొందరు ప్రభుత్వ ఉద్యోగులు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బిశ్వకార్తీక్‌కుమార్, సిబ్బంది రెండో శనివారం సెలవు దినమైనా విధులకు హాజరై భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆగస్టు 15వరకు పరిష్కరించాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సెలవు దినంరోజు నిర్వర్తించినట్లు తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలు, 16 రెవెన్యూ గ్రామాల్లో రైతుల నుంచి 333 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు సాదాబైనామా, కొత్త అసైన్‌మెంట్, నోషన్ ఖాతాలకు మినహా 230మంది రైతులకు నోటీసులు జారీచేశారు. రైతులనుంచి వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఉపతహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐలు శంకర్‌నాయక్, శైలజ, ఇతరసిబ్బంది పత్రాలతోపాటు రెవెన్యూ దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## జాతీయ కథక్ నృత్య కళాకారిణి మంగళాభట్ సంస్మరణ సభ



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** జాతీయ ప్రముఖ కథాక్ నృత్య కళాకారిణి మంగళాభట్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందినందుకు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించిన నాయీబ్రహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లయన్ సనాతన బాలరాజు, సంఘం సభ్యులు అంతకు ముందు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమం నందు మంగళభట్ చిత్రపటానికి పూలమాల వేసి సంఘం సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లయన్ సనాతన బాలరాజు, కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు ఎం.రాములు, కర్వేన నర్సిములు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా నాయకులు రమేష్, శ్రీకాంత్, సనాతన బాలస్వామి, రాఘవేందర్, ఆంజనేయులు, బస్వరాజ్, సంగీత నృత్య కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నాగార్జున, పాండు, రామచంద్రయ్య, ఈశ్వర్, గంగన్న పాల్గొన్నారు.

## కొత్త భవనాల నిర్మాణానికి మంత్రికి వినతి

**ప్రజాపక్షం/మక్తల్:** కమ్యూనిటీ హాల్ అంగన్‌వాడీ సెంటర్‌ల కొరకు కొరత భావనాలను నిర్మించాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాడి పరిశ్రమ మత్స్య యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పృధ్వీరాజ్ మాట్లాడుతూ దళిత, బహుజన ప్రజల విద్య, సామాజిక చైతన్య కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన కేశవ నగర్ కమ్యూనిటీ హాల్ 1981లో ప్రభుత్వంచే నిర్మించబడిందని, కమ్యూనిటీ హాల్ భవనంలో కేశవనగర్ ప్రాంతానికి చెందిన ఎంతోమంది విద్యావంతులు వయోజన విద్యను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు అక్షరాలు ఓనమాలు నేర్పించిందని, వారందరు నేడు విద్య, రాజకీయ, సామాజిక రంగాలలో ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారన్నారు. అంతటి ప్రత్యేకత కలిగిన కేశవ నగర్ కమ్యూనిటీ హాల్ భవనం ప్రస్తుతం శిథాలావస్థకు చేరిందన్నారు. మూడో వార్డులోని 1వ నెంబర్ అంగన్‌వాడీ సెంటర్‌కు సొంత భవనం లేకపోవడంతో చాలా కాలంగా రెంట్ రూములలో నడుస్తుందని సరైన వంటగది, తరగతిగది, బాత్రూం వంటివి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఆధునిక వసతులతో మూడో వార్డులో అంగన్వాడి సెంటర్ కు సొంత భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ కోశాధికారి త్రిమూర్తి, తల్వార్ నరేష్ పాల్గొన్నారు.

# అచ్చంపేట బిటి రోడ్డుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/మాగనూర్:** మాగనూరు మండల కేంద్రం నుండి అచ్చంపేట వరకు బిటి రోడ్డు వేసేందుకు మూడు కోట్ల ఎనభై లక్షల పనులకు శనివారం భూమి పూజ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కట్టబెట్టిన బాధ్యతతో మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పొలాలను సాగునీరు అందించేందుకు కృష్ణా నదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. మాగనూరు పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిలకు బ్రిడ్జి కం బ్యారేజ్‌తో పాటు వాగులో చౌక్ డ్యాం నిర్మిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేసే విధంగా కార్యచరణ ఉందన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో తన నియోజకవర్గాన్ని ప్రతి రోజు 18 గంటలు కష్టపడుతూ అభివృద్ధి చేస్తానని గర్వంగా చెప్పుకున్నారు. రోడ్డుకు భూమి పూజ చేసిన మంత్రికు అచ్చంపేట, పెగడబండ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, దండు ఆనంద్, దుళ్ల తిప్పయ్య, రవీందర్, శివరాంరెడ్డి, నరసింహారెడ్డి, ముష్టి లక్ష్మన్న, వేణు, పెగడబండ నరసింహరెడ్డి, శ్రీనివాసులు, నరేష్, భాస్కర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతికతతో కేసుల పరిష్కారానికి కృషి


ఎస్‌పి రావుల గిరిధర్

**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్దతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్లలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు, కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ పని విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు, కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో కేసులు పెండింగ్ లేకుండా పని చేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు సిసిటివిన్ఎస్ అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్ఐఆర్ నుండి చార్జీషీట్ రిపోర్టు వరకు ఉండవాల్సిన మెలకువలు గురించి ఎఫ్ఐఆర్, పంచనామా, నేరస్తుల ఒప్పుకోలు పంచనామా స్టేట్మెంట్ రికార్డు చేయు విధానం అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని, నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి, నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏఏ పద్దతులని వాడవలెను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ ఎస్ఐ తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ, ఐటి కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, గోవింద్, రవీందర్ బాబు, పోలీస్ సిబ్బంది, మహిళా సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జడ్చర్ల :** భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులు విచారణ చేసి త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తహశీల్దార్‌లను అదేశించారు. శనివారం అదనపు తహశీల్దార్ కార్యాలయం లను ఆకస్మిక తనిఖీ చేశారు. మహబూబ్ నగర్ అర్బన్, రూరల్, కోయిల్ కొండ, హన్వాడ, మహమ్మదాబాద్, నవాబ్ పేట, బాలానగర్, జడ్చర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, రేషన్ కార్డులు జారీకి విచారణ, సీఎం ప్రజావాణి దరఖాస్తులు, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు దరఖాస్తులు పెండింగ్ ఆయా తహశీల్దార్‌లతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఏ సమస్యలపై వచ్చాయి. వాటి పరిష్కారంపై నోటీస్, విచారణ చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ లాగిన్‌లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, నమోదు దరఖాస్తులు బిఎల్ఓ.లు, సూపర్వైజర్‌లు త్వరగా విచారణ చేసి పరిష్కరించాలని కోరారు.



# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి


సైబర్ నేరాలపై ఎంవిఎస్ కళాశాల మైదానంలో అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగోట్టుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. జాగ్రత్తగా ఉండాలని భారతీయ స్టేట్ బ్యాంక్ మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ రామమూర్తి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఎంవిఎస్ కళాశాల మైదానంలో బ్రాంచి మేనేజర్లతో కలిసి ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రామమూర్తి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రతి రోజు కొత్త పద్ధతులతో ప్రజలకు మోసం చేస్తున్నారని తెలిపారు. కొందరికి మీ బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ కార్డ్ లింక్ లేదు, కింద ఇచ్చిన లింక్‌లో మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు పొందుపర్చమని లింకులు పంపుతున్నారు. సైబర్ నేరగాళ్లు పంపిన లింక్‌పై క్లిక్ చేసి వివరాలు ఇస్తే, బ్యాంకు ఖాతా ఖాళీ చేస్తున్నారు. కొందరికి మీ ఖాళీ స్థలంలో సెల్ టవర్ పెట్టి మీకు ప్రతి నెల కిరాయి చెల్లిస్తాం యువతకు, గృహిణులకు మీకు ఆన్‌లైన్‌లో పని చేసే ఉద్యోగం మరి కొందరికి మీకు కొందరికి మీకు ఆన్‌లైన్‌లో ముద్ర రుణం అని ముందుగా కొంచెం ప్రాసెసింగ్ ఫీజు కట్టమంటారు. మనం డబ్బు పంపితే, ఇంకా లాయర్ వెరిఫికేషన్ చార్జీలు అని, ఇతర ఛార్జీలు అని రకరకాల పేర్లతో డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారని ఆయన రకరకాల సంఘటనలు సోదాహరణంగా వివరించారు. ఒక వేళ పొరపాటున మోసపోతే, వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సైబర్ నేరం యొక్క వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రామమూర్తితో పాటు వారి కార్యాలయ సిబ్బంది నళిని, బాల సుబ్రమణ్యం, జగన్, భూషణ్, ప్రవీణ్, స్థానిక పట్టణర బ్రాంచి మేనేజర్లు, కల్వ భాస్కర్, అల్లాఫ్, మోహన్, విఐడిఎస్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సభ్యులు ప్రభావతి, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులకు త్వరగా పరిష్కారం

డిఎస్‌పి ఎస్ లింగయ్య

**ప్రజాపక్షం/నారాయణపేట్:** కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డీఎస్పీ ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డీఎస్పీ, మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి, కేసుల్లో, శిక్షల శాతం పెంచాలి ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాటపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్ స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసుల త్వరగా చేదించాలి అని తెలిపారు. సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించరు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఎస్ఐలు విజయ్ కుమార్, బాలరాజు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** పిల్లల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని సద్దలగుండు ప్రాంతంలో నెలకొల్పిన కలాం డ్రీమ్ ఫోర్స్ సైన్స్ ల్యాబ్ ను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక అధునాతనమైన సైన్స్ ల్యాబ్ మన మహబూబ్‌నగర్‌కు అవసరం ఉందన్నారు. వాస్తవంగా పిల్లల్లో ఉత్సాహం కనిపిస్తోంది అని వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కలాం డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్, జనార్ధన్, రవీందర్ గౌడ్, మోహన్ రెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్వరమ్మ, బాను కుమారి, చక్రవర్తి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్ అలీ, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## శ్రీశైలం–హైదరాబాద్ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీభ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దర్శనంతోపాటు శ్రీశైలండ్యాం నాలుగుగేట్లను ఎత్తి నీరు విడుదల చేయడంతో శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో హైదరాబాద్‌నుండి అధికసంఖ్యలో భక్తులు వెళ్లడంతో మూడుగంటలుగా దోమలపెంట , సున్నిపెంట గ్రామాల రహదారిపై వాహనాలు పోయాయి.

## చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్‌లు అమలు చేశాకే ఎన్నికలు



**ప్రజాపక్షం/నారాయణపేట్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో బీసీ డిక్లరేషన్‌లో బీసీ రిజర్వేషన్‌లు పెంచుతామని ప్రకటించింది. తప్పా బీసీలపై ప్రేమతో కాదని, స్థానిక సంస్థల ఎన్నికలలో కంటి తుడుపు చర్యలా కాకుండా చట్ట బద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్‌ల అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధతలేని ఆర్డినెన్స్‌ల ద్వారా బీసీలకు ఒరిగేదేమీ లేదని, గతంలో కేరళ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను పెంచాలని చేసిన ప్రయత్నాన్ని 50% రిజర్వేషన్ల సీలింగ్ విధానానికి వ్యతిరేకమవుతుందని కోర్టులు అడ్డుకున్న సంగతి తెలిసిందే, రిజర్వేషన్లు పెంపును వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళితే ఎన్నికలు ఆగిపోతాయన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనిది కాదని అన్నారు. రిజర్వేషన్లు అమలు కాకముందే బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం వెనుక మతలబ్ ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ ముదిరాజ్, మద్దూర్ మండల అధ్యక్షులు వెంకటప్ప, దామరగిదద మండల అద్యక్షులు గజలప్ప, రమేష్, గొడుగు నర్సిములు, వెంకటయ్య, లక్ష్మప్ప, శ్రీనివాస్, రాం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/కొత్తకోట :** కొత్తకోట మండలంలోని విలియంకొండ గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, మాజీ చర్లపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అంతేకాకుండా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఇది చరిత్రలో మొదటిసారని, ప్రతి ఒక్కరు కూడా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు అన్నారు. వనపర్తి పట్టణంలోని 1వ వార్డు రాయిగడ్డలో సీసీరోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవన్న నాయుడు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల గత పాలకులు అభివృద్ధిని విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో శరవేగంగా పతి రోడ్డు సీసీ రోడ్లు కన్నుల పండుగగా అభివృద్ధి జరుగుతుందని దేవన్న నాయుడు అన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉందేకోటి శ్రీకాంత్ , రాము, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో కాంగ్రెస్‌కు అధికారం

మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** సాధారణ ఎన్నికలలో అబద్ధపుహామీలు, డిక్లరేషన్ల పేరుతో పేదలను మోసం చేయడంతోనే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని, రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో లబ్దిపొందేందుకే మరోమారు అబద్ధపు హామీలతో చేసిన పనులకే మళ్లీమళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విమర్శించారు. పట్టణకేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లమల ముద్దుబిడ్డ అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి పథకానికి పైసా మంజూరు చేయలేదని, ఉమ్మడి పాలమూరు జిల్లాపై ప్రేమ ఉంటే 22లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలో ముగ్గురు మంత్రులు పర్యటనలుచేసి చేసిన శంకుస్థాపనలకు మళ్లీ శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపాలిటి మాజీ చైర్మన్ సత్యం, వ్యవసాయ మార్కెట్ మాజీచైర్మన్ విజయ్‌గౌడ్, సర్పంచులసంఘం మాజీ అధ్యక్షులు జంగయ్య, మాజీవైస్ ఎంపిపి గోవర్ధన్, మాజీ కోఆప్షన్ మెంబర్ మనోహర్‌రెడ్డి, మాజీకౌన్సిలర్లు సూర్యప్రకాష్, సైదులు, టిఆర్ఎస్ నాయకులు తాహేర్‌ఆలీ, రామకృష్ణ, కిశోర్, శ్రీధర్ పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి దొడ్డా నారాయణ రావు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి దొడ్డా నారాయణ రావు మృతికి సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ప్రగాఢ సంతాపం,అరుణాంజలిని ప్రకటించారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా నిలబడ్డ మహోన్నత వ్యక్తి నారాయణ రావు అని కొనియాడారు. 1940వ దశకంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా తన అన్న దొడ్డ నర్సయ్య తో కలసి పోరాడిన యోధుడు అన్నారు. దొడ్డ నారాయణ రావు సిపిఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా , జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, చిలుకూరు గ్రామానికి సర్పంచ్ గా 25 సం. రాలు,చిలుకూరు మండలానికి రెండు పర్యారాలు మండల పరిషత్ అధ్యక్షులుగా, చిలుకూరు మండల సింగల్ విండోకు చైర్మన్ గా నిరంతరం ప్రజాసేవలో ఉన్నారు.అయన మరణం ప్రజా ఉద్యమానికి తీరనిలోటని అన్నారు.

## కుసుమ కుమార్‌కు ఘనస్వాగతం

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం కార్యక్రమంలో భాగంగా గద్వాల్ జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి కుసుమకుమార్‌కి ఎర్రవల్లి చైరస్తా వద్ద ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు అనంతరం బాల బ్రమేశ్వర స్వామి దేవాలయ పూజారులు వారిరువురికీ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని హరిత టూరిజం గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన గద్వాల్ జిల్లా లోని మండల అధ్యక్షులు కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు.





## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే

ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంతుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం సాహోసోపేతే నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శంకర్, జూలకంటి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు, మారగోని నవీన్ గౌడ్, ఆలకుంట్ల నాగరత్నం రాజు, ఇంతియాజ్, శ్రీనివాస్, ఆమీర్ పాల్గొన్నారు.

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో బిసిలకు తీవ్ర అన్యాయం : జాజుల



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం ఈడబ్లుఎస్ రిజర్వేషన్లతో పేరుతో బడుగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గతంలో ఈడబుబ్లస్ రిజర్వేషన్ల వల్ల ఉపాధ్యాయ పోస్టుల ఎంపికలో అగ్ర కులాల వారికి ఉపాద్యాయ పోస్టుల్లో ఉద్యోగాలు సాధించారని అన్నారు. అతి తక్కువ మార్కులతో అగ్రవర్ణాలు సీట్లు పొందుతుండగా సామాజిక, ఆర్థిక వివక్షకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఎక్కువ మార్కులు వచ్చిన సీట్లను కోల్పోతున్నారని అన్నారు. ఈడబ్లుఎస్ రిజర్వేషన్ కోటా వల్ల బడుగు, బలహీనవర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఈడబ్లుఎస్ రిజర్వేషన్ ఎత్తి వేయాలని లేని పక్షంలో అన్ని కులాల వారికి ఈడబ్లుఎస్ రిజర్వేషన్లలో అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, గుండెబోయిన నాగేశ్వర్ రావుయాదవ్, దొనేటి శేఖర్, నక్క నాగరాజు, బంటు సైదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి ఆత్మహత్యాయత్నం

**ప్రజా పక్షం /నల్లగొండ టౌన్ :** తనని ఉద్యోగం నుంచి తొలగించారని మనస్థాపం చెంది శనివారం నల్లగొండ పట్టణంలోని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది. బాధితుడు ఆత్మహత్య చేసుకుంటున్న ప్రయత్నంలో క్యాంపు కార్యాలయంలో విధుల్లో ఉన్న టూ టౌన్ పోలీసులు గమనించి అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా బాధితుడు ముకిరాల కరుణాకర్ మాట్లాడుతూ తాను కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నాడు. తనను అకారణంగా తొలగించి, కుటుంబాన్ని ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుండడంపై మనస్తాపం చెంది ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు బాధితుడు తెలిపాడు. ఏడాది క్రితం మంత్రి కోమటిరెడ్డి అనుచరుల ఒత్తిడి కారణంగా అధికారులు తనను విధుల నుండి తొలగించినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ విషయమై మంత్రికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదనను వెలిబుచ్చాడు. కుటుంబ పోషణ భారమై మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నానని పేర్కొన్నాడు. అనంతరం ఆ బాధితుడిని పోలీసులు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## అభివృద్ధి చేశాకే ఓటు అడుగుతా



**ప్రజాపక్షం /హాలియా:** ఐదేళ్ల పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని సంతృప్తి చెందాకనే మళ్లీ ఓటు అడుగుతానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హజారి గూడెం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2008లో గ్రామంలోని 355 సర్వే నెంబర్ లో మూడు ఎకరాల 19 గుంటల భూమిని అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు అప్పటి హోం మంత్రి కుందూరు జానారెడ్డి కొనుగోలు చేశారని తెలిపారు. అనివార్య కారణాల వలన కొంత ఆలస్యం జరిగిందని చెప్పారు. గ్రామంలో మొత్తం 85 మంది లబ్ధిదారులకు ఈ ఇంటి స్థలాల పట్టాలను శనివారం అందజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అనుపమ నరేందర్ రెడ్డి, తాసిల్దార్ రఘు పాల్గొన్నారు.

## జగదీష్‌రెడ్డి శాసనసభ్యత్వం రద్దు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** తన ఫోన్ ట్యాపింగ్ చేయించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మాజీ డిసిఎంఎస్ చైర్మన్, బిసి జెఎసి సమన్వయకర్త వట్టె జానయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 ఎన్నికల ముందు ఆనాడు మంత్రిగా ఉన్న జగదీష్‌రెడ్డి తనపై కక్షపూరితంగా వ్యవహరించి అనేక అక్రమ కేసులు పెట్టడంతో పాటు తన ఫోన్ ట్యాపింగ్ చేయించారని అన్నారు. బిసి వాదాన్ని ఎత్తుకోవడం వల్లే తనను రాజకీయంగా అణగదొక్కాలని కుట్రపన్నారని అన్నారు. దాదాపు 60 కేసులు పెట్టి పిడియాక్ట్‌లు బనాయించిన తాను ఎదురునిల్చి ప్రజల్లో ఉన్నానని అన్నారు. ఆనాడు అధికారాన్ని అడ్డంపెట్టుకుని కొట్ల రూపాయలు సంపాదించుకున్న ఆయన ఎవరిని రాజకీయంగా ఎదగకుండా చేశారని అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ చేయించిన ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, నాయకులు వల్లాల సైదులుయాదవ్, కుంభం వెంకన్న, సుంకరబోయి రాజు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా

భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/వలిగొండ :** భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చినా దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తు భూభారతిలో తప్పక నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చూడాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వలిగొండ తాహసిల్దార్ దశరథ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## 15న సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ

జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/దేవరకొండ:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్గొండ జిల్లా 23వ మహాసభ కామ్రేడ్ మందడి నర్సింహారెడ్డి ప్రాంగణం సాయి రమ్య ఫంక్షన్ హాల్ ముదిగొండ రోడ్డు దేవరకొండలో ఈనెల 15న మహాసభ జరగునున్నాయని ఈ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన రాష్ట్ర, కేంద్ర సంబంధాలకు నెలవుగా వున్న సమాఖ్య వ్యవస్థ విచ్చిన్నానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని రాష్ట్ర జాబితాలోని అధికారాలైన విద్య, విద్యుత్, వ్యవసాయం లాంటి అన్ని అంశాలను కేంద్రం లాగేసుకోవడంతో పాటు జిఎస్టి లాంటి కేంద్రీకృత పన్ను విధానం ద్వారా రాష్ట్రాలను ఆర్థికంగా కూడా బలహీన పరుస్తుందన్నారు. నల్గొండ జిల్లాకు శాశ్వత కరువు నివారణలో భాగంగా చేపట్టిన ఎస్ఎల్‌బిసి సొరంగ నిర్మాణం, డిండి ఎత్తిపోతల పథకం, బి వెల్లెంల ఎత్తిపోతల, పిల్లాయిపల్లి ధర్మారెడ్డి ఫీడర్ ఛానల్స్, మైనర్ ఇరిగేషన్ పథకాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వీటిని ప్రస్తుత ప్రభుత్వం త్వరగా పూర్తి చేయుటకు అధిక నిధులు కేటాయించి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, వెంకట్రాములు, రాంరెడ్డి, యాదయ్య, పందుల యాదయ్య, మండల కౌన్సిల్ సభ్యులు మైనోద్దిన్, జ్యోతిబసు, గోవర్ధన్, పుల్లయ్య, కృష్ణయ్య, మోహన్‌రెడ్డి, వెంకటయ్య, మల్లయ్య, అంజయ్య, భారీములు, పర్వతాలు, జంగయ్య పాల్గొన్నారు.

## భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి : ఆర్‌డిఒ



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని భూ భారతి సదస్సు దరఖాస్తులు పరిశీలిస్తూ సత్వర పరిష్కారానికి కృషి చేయాలనీ ఆర్డీఓ శేఖర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలం తహసీల్దారు కార్యాలయంను శనివా రం ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి అవగాహన సదస్సు లో వచ్చిన దరఖాస్తు లను ఆయాన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భూ భారతి రెవిన్యూ సదస్సు లో మండలం, మున్సిపాలిటీ కలిపి మొత్తం 691 అర్జీలు అందాయని, వాటిలో 8 పరిష్కారం అయ్యాయని, మరో 71 అర్జీలు పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన 612 అర్జీలు రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు నోటీసులు అందజేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించడం జరుగుతుందని ఆర్డీఓ శేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం మండలంలోని ధర్మోజీగూడెం గ్రామాన్ని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. మొత్తం 15 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాగా అందులో 14 నిర్మాణ పనులు జరుగుతున్నట్లు గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహిసిల్దార్ పి.సిద్ధార్థ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీ లక్ష్మి లతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు


రూ. లక్ష విలువైన 4 కేజీల గంజాయి సీజ్

మూడు సెల్‌ఫోన్లు ఓ మోటార్ సైకిల్ స్వాధీనం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** నిషేదిత గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను సూర్యాపేట పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ.లక్ష విలువైన నాలుగు కేజీల గంజాయిని సీజ్ చేసి, మూడు సెల్‌ఫోన్లు, ఒక మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 11వ తేదీన నిర్మల ఆసుపత్రి ఎదురుగా కమటాల వెంకటేశ్వర్లు నివాసంలో ఇద్దరు వ్యక్తులు గంజాయితో ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ సిఐ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ తన సిబ్బందితో కలిసి దాడిచేసి వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా నల్లగొండ జిల్లా కట్టంకూర్ మండలం చెర్వు అన్నారం గ్రామానికి చెందిన గండమల్ల దుర్గప్రసాద్, సూర్యాపేట పట్టణంలోని చర్చి కాంపౌడ్‌కు చెందిన మహ్మద్ జానీ లు గుర్తించారు. వీరితో పాటు గంజాయి అమ్ముతున్న వారిలో ఇందిరమ్మ కాలనీ చెందిన చెరకు దీపక్ కూడా ఉన్నట్లు గుర్తించారు. ఐదు రోజుల క్రితం మోటర్ సైకిల్ టిఎస్085489 నెంబర్ గల పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు ప్రాంతానికి వెళ్లి అక్కడ 4 కేజీల గంజాయి కొనుగోలు చేసి 11వ తేదీన సూర్యాపేటకు తీసుకుని వచ్చారు. ఈ గంజాయిని ఎవరు వాటాలు వారిగా తీసుకునేందుకు దుర్గప్రసాద్ రూమ్ వద్దకు రమ్మనగా అక్కడికి వెళ్లగా జానీపాషాని పట్టుకున్నారు. దీపక్‌ను తన ఇంటి వద్ద ఉండగా అరెస్టు చేశారు. వారి నుండి గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలించారు. గంజాయి కేసు చేధించిన పోలీసులను డిఎస్‌పి అభినందించారు.

## సాగర్‌కు తగ్గుతున్న వరద ప్రవాహం

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ జలాశయానికి ఎగు వనుంచి వస్తున్న వరద స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. గత నాలుగు రోజులుగా లక్షకు పైగా క్యూసెక్కుల నీరు శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ రిజర్వాయర్ కి వచ్చి చేరుతూ ఉండటంతో సాగర్ రిజర్వాయర్ వేగంగా పెరగసాగింది.శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి గరిష్ట మట్టానికి చేరుకోవాలనే ఉద్దేశంతో శనివారం ప్రాజెక్టు ఒక గేటును 10 అడుగుల మేర ఎత్తి అవుట్ ఫ్లో సగానికి పైగా తగ్గించారు. దీనితో నాగార్జునసాగర్ కు శని వారం సాయంత్రానికి 62400 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్ కి వచ్చి చేరుతుంది ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్ వచ్చి చేరుతుంది ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట నీటి మట్టం 590 అడుగులకు శనివారం సాయంత్రానికి 548.60 అడుగులుగా ఉండి 206.7042 టీఎంసీల నీటి నిల్వ తో ఉంది.కుడి ఎడమ కాలువల నుంచి ఎటువంటి నీటి విడుదల కొనసాగడం లేదు. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి జరగటం లేదు. ఎస్ఎల్ బి సి ఏ ఎం ఆర్ పి నుంచి మాత్రం 1650 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో గా విడుదలవుతుంది. అయితే నాగార్జునసాగర్ కు శనివారం సాయంత్రానికి ప్రస్తుత ఇన్ ఫ్లో 62400vక్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుంటే 1650 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో గా విడుదలవుతుంది.



# కవిపుత్రుడు... పెద్దిరెడ్డి గణేశా!



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** కవి, రచయిత, విద్యాధికుడు, ఆర్థిక రంగ నిపుణులు, సామాజిక, సాంస్కృతిక సేవకుడు, బహుముఖప్రజ్ఞశాలిగా పేరొందిన పెద్దిరెడ్డి గణేష్ సూర్యాపేట పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి రంగారావు, రత్నాబాయ్ దంపతులకు మొదటి సంతానంగా 27 ఆక్టోబర్ 1959లో జన్మించాడు. పాఠశాల విద్యను సూర్యాపేటలో పూర్తి చేసుకొని, హైద్రాబాద్, మద్రాస్, తిరుపతిలో ఉన్నత విద్యను అభ్యసించాడు. ఎంకామ్ (సిఏ) విద్యను పూర్తి చేశాడు. తాను ఉన్నత విద్య అభ్యసిస్తున్న సమయంలోనే సినీ నటుడు తనికెళ్ల భరణి, మల్లావఝల శివాజీ, శైలకుమార్ లు సహచరులుగా ఉన్నారు. మద్రాసులో ఉన్నప్పుడే అతనిలో దాగివున్న కళతష్ట, భావకత వెలుగుచూసింది. అనేక మంది సాహితి అభిమానులతో సాహిత్య సమ్మేళనాలు నిర్వహిస్తూ తనలోని భావాలను పంచుకునేవారు. విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని సూర్యాపేటకు తిరిగి వచ్చిన గణేష్ తన తండ్రి రంగారావు రైస్‌మిల్లు, మ్యాన్ ఫ్యాక్చరింగ్, ఇంజనీరింగ్ వర్క్స్ నిర్వహిస్తున్నాడు. ఆనాడు ఈ ప్రాంతంలో వారిదే అతిపెద్ద ఇంజనీరింగ్ వర్క్సషాపు పేరొందింది. ఈ వర్క్సషాపును మరింత ఆధునీకరించి రైస్‌మిల్లు మ్యాన్‌ఫాక్చరింగ్ ఇంజనీరింగ్ వర్క్స్, మరింత ఆధునికరించి కొత్తపుంతలు తొక్కించారు. దీంతో పెద్దిరెడ్డి కుటుంబానాకి వ్యాపారం రంగంలో మంచి గుర్తింపు వచ్చింది. ఇదే సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మీలా సత్యనారాయణ సహకారంతో చార్టెడ్ అకౌంటెన్సీ (సిఏ) చదివిన గణేష్. సూర్యాపేట పట్టణంలో సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకును స్థాపింపజేసి దానికి పౌండర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే శ్రీరామ ఇంజనీరింగ్ వర్క్స్ పార్టనర్‌గా, గణేష్ రైస్‌ఇండస్ట్రి ఫార్‌బాయిల్డ్ ప్రొఫెరేటర్‌గా వ్యాపార రంగంలో ముందుకు దూసుకుపోతున్నాడు. ఇది ఇలా ఉంటే తనలోని కవి, రచయితను ప్రజలకు మరింత పరిచయం చేసి సాహితి రంగానికి పేరు తెచ్చేందుకు మనం వికాస్ వేదికను తన సన్నిహితులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా ప్రముఖ కవులు, రచయితలు, గాయకులు, కళాకారులైన పద్మభుషణ్ పి.సుశీల, ఎస్‌పి బాలసుబ్రమణ్యం, పద్మశ్రీ నూకల సత్యనారాయణ, పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు, రచయిత, నటుడు గొల్లపూడి మారుతిరావు, తనికెళ్ల భరణి హైద్రాబాద్ బ్రదర్స్, హైద్రాబాద్ సిస్టర్స్, మల్లాది బ్రదర్స్, సుద్దాల అశోక్‌తేజ, గోరేటి వెంకన్న లను సూర్యాపేటకు తీసుకవచ్చి అనేక కార్యక్రమాలను నిర్వహించి సూర్యాపేట పట్టణానికి కళా పోషకుడిగా ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చాడు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా 'తెలంగాణ ఉద్యమం సాహితి సందర్భం' అనే అంశంపై తెలంగాణ కవులతో చర్చావేదిక ఏర్పాటు చేశారు. సుధా బ్యాంకు వార్షికోత్సవాల్లో భాగంగా సూర్యాపేటలో ఏన్నో ఏళ్ల క్రితం నిలిచిపోయిన త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను పునఃరుద్దరించేందుకు నడుం బిగించారు. బ్యాంకు వార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ అర్టిస్టులు, కార్టూనిస్టులు లక్ష్మణ్ ఏలే, మోహన్, బలి, చంద్ర, బాబు, అక్బర్, శంకర్, శేఖర్, సురేంద్ర, పాండు లాంటి వారితో చిత్రకళ ఆధునీకత సదస్సు ఏర్పాటు చేశారు. వీరు 2006లో సూర్యాపేటలో వెలువరించిన గొల్లపూడి మారుతిరావు 'ఎలీజీలు'ను ప్రముఖ గాయకుడు ఎస్‌పి బాలసుబ్రమణ్యంతో సూర్యాపేటలో ఆవిష్కరించడం జరిగింది. తన స్వీయ కావ్యం' గాన గాత్రం 2013లో గాన గాంధర్వుడు ఎస్‌పి బాలసుబ్రమణ్యంకు సభక్తిపూర్వకంగా అంకితమిచ్చాడు.



**గణేష్ రచనలు...** గానగాత్రం కవిత సంపూటి, మాఊరు కవితసంపూటి, అశ్రుస్వరం కవిత సంపూటి, సూర్యాపేట జిల్లా సంస్కృతి చరిత్ర (సంకలనం) వివిధ దినపత్రికలలో రాజకీయ సామాజిక వ్యాసాలు, వివిధ గ్రంధాలకు పీటికలు, సూర్యాపేట జిల్లాపై సంగీత రూపకం పాటల రికార్డులు.

**అధిరోహించిన పదవులు...** మనం వికాస్ వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రాండ్ అంబాసిడర్ సూర్యాపేట పట్టణ మున్సిపాలిటి, సూర్యాపేట మాజీ పబ్లిక్ క్లబ్ సెక్రటరీ, నల్లగొండ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ, ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ ట్రెజరర్, సూర్యాపేట పన్ను చెల్లింపుదారుల సంఘం అర్గనైజింగ్ సెక్రటరీ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు2004, రైలు సాధన సమితి సూర్యాపేట సెక్రటరీ, ఉండ్రుగొండ గిరి దుర్గం అర్గనైజింగ్ సెక్రటరీ, లయన్స్ కంటి ఆసుపత్రి ట్రస్టీ.

**సంఘసేవకుడిగా...** పెద్దిరెడ్డి గణేష్ సూర్యాపేట పట్టణంలో సంఘ సేవకుడిగా కొనసాగుతూ తనకంటూ ఒక మంచి స్థానం సంపాదించుకున్నారు. సమాజంలో తాను ఎదుగుతున్న కొద్ది అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నాడు. లయన్స్ కంటి ఆసుపత్రి ట్రస్టీగా, ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ సూర్యాపేట శాఖ కోశాధికారిగా, వివేకానంద వృద్దాశ్రమ వ్యవస్థాపక సభ్యునిగా ఇలా ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకు సాగుతున్నాడు.

**సేవకు గుర్తింపు...వరించిన అవార్డులు...** కవి, రచయిత, విద్యాధికుడు, ఆర్థిక రంగ నిపుణులు, సామాజిక, సాంస్కృతిక సేవకుడు, బహుముఖప్రజ్ఞశాలిగా పేరొందిన పెద్దిరెడ్డి గణేష్ కు సేవకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు, సత్కారాలు సొంతం చేసుకున్నారు. 2023 సంవత్సరంలో ఆప్త (యుఎస్ఎ ఎన్‌టిఆర్ శతజయంతి అవార్డును అందుకున్న ఆయన 2025లో ఎక్స్‌రే సాహితి సంస్థ విజయవాడ ఎన్‌టిఆర్ అవార్డుకూడా గణేష్‌కు దక్కింది.

## విద్యార్థులకు స్నాక్స్ పెట్టండి

ఎస్‌సి బాలుర వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడగగా తమకు సాయంత్రం స్నాక్స్ పెట్టడం లేదని చెప్పడంతో ప్రతి రోజు సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాం వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో బాత్‌రూమ్‌లకు డోర్స్ సరిగా లేవని, ఫ్యాన్లు తిరగడం లేదని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. దీంతో స్పందించిన కలెక్టర్ రిపేర్ చేయిస్తానని విద్యార్థులకు చెప్పారు. ఆడుకోవడానికి గేమ్స్ కిట్ కావాలని కోరడంతో క్యారంబోర్డు, చెస్‌బోర్డ్, వాలీబాల్ పంపిస్తానని విద్యార్థులకు చెప్పారు. హాస్టల్‌లో వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని తెలుసుకోని వెంటనే మరమ్మతులు చేయించాని వార్డెన్‌కు తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి సైకిల్స్ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సందర్శించి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, భూభారతి దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడ

## వరల్డ్ కప్ బెర్తుతో చరిత్ర సృష్టించిన ఇటలీ!



యూరప్‌లో ఒకటైన ఇటలీ పేరు చెబితే ఫుట్‌బాల్, టెన్నిస్ వంటి ఆటల్లోని రికార్డులే గుర్తుకు వచ్చేవి. కానీ, ఇప్పుడు క్రికెట్‌లో కూడా ఇటలీ సంచలనాలు సృష్టిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న ఆ జట్టు ఏకంగా పురుషుల టీ20వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించింది. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్‌లో ఈ పసికూన ఆడనుంది. ఐసీసీ మెగా టోర్నీ బరిలో నిలవడవం ఇదే మొదటి సారి. టీ 20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో ఇరగదీసిన ఇటలీ.. విశ్వ వేదికపై తమ ఆగమనాన్ని ఘనంగా చాటాలని ఆరాటపడుతోంది.

టీ 20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో జో బరన్స్ కెప్టెన్సీలోని ఇటలీ అద్భుత విజయాలతో అదరగొట్టింది. నెదర్లాండ్స్, స్కాట్లాండ వంటి బల మైన జట్లను వెనక్కి నెట్టి చరిత్రలో తొలిసారి పొట్టి ప్రపంచకప్‌లో ఆడే అవకాశాన్ని దక్కించుకుంది. స్విట్జర్లాండ్‌లోని ది హేగ్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ చేతిలో ఇటలీ ఓడిపోయింది. కానీ, నెట్ రన్ రేటు మెరుగ్గా ఉండడంతో అందర్నీ ఆశ్చర్యపరుస్తూ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంది. దాంతో, ఆ జట్టు ఆటగాళ్ల సంబురాలకు హద్దే లేకుండా పోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇటలీ నిర్ణీత ఓవర్లలో 134 రన్స్ చేసింది. అనంతరం డచ్ టీమ్ లక్ష్యాన్ని ఛేదించినప్పటికీ అనుకున్న రన్‌రేటు సాధించ లేదు. అయినా సరే వరల్డ్ కప్ బరిలో నిలిచింది.

### ఇప్పటివరకూ 15

భారత్, లంక వేదికగా జరుగబోయే వరల్డ్ కప్ పోటీలకు ఇప్పటివరకూ 15 జట్లు అర్హత సాధించాయి. ఆతిథ్య భారత్, లంకతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, దక్షిణాఫ్రికా, కెనడా, బంగ్లాదేశ్, ఐర్లాండ నెదర్లాండ్స్ వెస్టిండీస్ న్యూజిలాండ్ యూఎస్ఏ, ఇటలీ జట్లు క్వాలిఫై అయ్యాయి. త్వరలో జరుగనున్న ఆసియా క్వాలిఫయర్, ఆఫ్రికా క్వాలిఫయర్ ఫలితాలతో మరో ఐదు బెర్తులు ఖాయం అవుతాయి.



## మెరిసిన సురేఖ, ప్రీతికా..
### ఒకేరోజు భారత్‌కు రజతం, కాంస్యం

స్పెయిన్ వేదికగా జరుగుతున్న ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్ 4లో భారత మహిళా బృందం పతకాల వేట కొనసాగిస్తోంది. జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్, ప్రీతికా ప్రదీప్‌లతో కూడిన త్రయం శనివారం జరిగిన కాంపౌండ్ టీమ్ ఈవెంట్లో రజతం కొల్లగొట్టింది. పోడియం మీద మువ్వన్నెల జెండాను ఈ ముగ్గురు రెపరెపలాడించగా.. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సురేఖ గురి అదరడంతో కాంస్యం కూడా వచ్చి చేరింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 16 ఏళ్ల ప్రీతికా 2,116 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. దాంతో, భారత బృందం ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే.. పసిడి పోరులో ఒత్తిడికి లోనైన త్రయం రెండో స్థానంతో సిల్వర్ మెడల్‌కే పరిమితమైంది. చైనీస్ తైపీ బృందం స్వర్ణం ఎగరేసుకుపోయింది.

అనంతరం జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో సురేఖ, రిషభ్ యాదవ్ ద్వయం 1,431 పాయింట్లతో వరల్డ్ రికార్డు నెలకొల్పారు. పదో సీడ్ జంటను చిత్తు చేసి దేశానికి కాంస్యం అందించారు. అయితే.. మహిళల కాంపౌండ్ టీమ్ సెమీఫైనల్లో మాత్రం భారత ఆర్చర్లు తీవ్రంగా నిరాశపరిచారు. నెదర్లాండ్స్‌కు చెందిన12వ సీడ్‌ల ముందు నిలువలేక నిష్క్రమించారు.



## వింబుల్డన్ క్వీన్ స్వియాటెక్..
### పోలాండ్ తొలి ఛాంపియన్‌గా రికార్డు!



వింబుల్డన్‌లో మరో కొత్త ఛాంపియన్. పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ ఈ మెగా టోర్నీలో విజేతగా అవతవరించింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో అద్భుత విజయంతో టైటిల్ కైవసం చేసుకుంది. శనివారం ఏకపక్షంగా సాగిన రెండు సెట్లలో జోరు చూపించిన పోలాండ్ భామ అమెరికా సంచలనం అమందా అనిస్మోవాకు చెక్ పెట్టింది. రెండో సెట్ గెలుపొందిన తర్వాత సంతోషం పట్టలేకపోయిన స్వియాటెక్ కోర్టులోనే గెంతులు వేస్తూ సంబురాలు చేసుకుంది. ఆ తర్వాత గ్యాలరీలోని తనటీమ్, కుటుంబ సభ్యులతో తన విజయానందాన్ని పంచుకుంది. మొత్తంగా ఆమెకిది ఆరో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఇక తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరిన అమెరికా ప్లేయర్ అమందా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఫేవరెట్‌గా వింబుల్డన్ టోర్నీలో అడుగు పెట్టిన స్వియాటెక్ తన కలను సాకారం చేసుకుంది. సెంటర్ కోర్టులో తొలి నిమిషం నుంచి ధాటిగా ఆడిన పోలాండ్ బ్యూటీ 6–0తో తొలి సెట్‌ను అలవోకగా గెలుచుకుంది. అయితే.. అమందా ఎంత ప్రయత్నించినా ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయింది. అదే జోరును చూపించిన స్వియాటెక్ రెండో సెట్‌ను కూడా 6–0తో ముగించి విజేతగా అవతరించింది. దాంతో, వింబుల్డన్ 114 ఏళ్ల చరిత్రలో ఒక్క పాయింట్ కూడా గెలవకుండా ఫైనల్లో ఓడిన క్రీడాకారిణిగా అమందా రికార్డు నెలకొల్పింది.

## ఫోకస్ స్పోర్ట్స్

### తొలి మ్యాచ్.. తొలి గోల్.. తొలి విజేత



లూసియన్ లారెంట్ (1907-2005)

మొదటి ప్రపంచ కప్ చాంపియన్‌షిప్‌లో తొలి మ్యాచ్ ఫ్రాన్స్, మెక్సికో జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌ని ఫ్రాన్స్ 4–1 ఆధిక్యంతో గెల్చుకొని బోణీ చేసింది. వరల్డ్ కప్‌లో మొదటి మ్యాచ్‌ని సాధించిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఫ్రాన్స్ ఆటగాడు లూసియన్ లారెంట్ తొలి గోల్ చేసిన ఘనత సొంతం చేసుకున్నాడు. బెల్జియంపై 3–0 తేడాతో గెలిచిన అమెరికా తరఫున ఆడిన జమీ డగ్లస్‌కు మొదటి 'క్లీన్ చిట్' లభించింది. పరాగ్వేపై అమెరికా ఆటగాడు బర్ట్ పటెనాడ్యూ హ్యాట్రిక్ సాధించాడు. ప్రపంచ కప్ సాకర్‌లో అదే తొలి హ్యాట్రిక్. నాలుగు గ్రూపుల నుంచి మొదటి స్థానాన్ని సంపాదించిన అర్జెంటీనా (గ్రూప్ 1), అమెరికా (గ్రూప్ 2), ఉరుగ్వే (గ్రూప్ 3), యుగస్లావియా (గ్రూప్ 4) సెమీస్‌కు అర్హత సంపాదించాయి. యుగస్లావియాను 6–1 తేడాతో ఓడించిన ఉరుగ్వే ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. మరో మ్యాచ్‌లో అమెరికాపై అర్జెంటీనా కూడా ఇదే ఆధిక్యంతో గెలిచింది. ఈ విధంగా ఉరుగ్వే, అర్జెంటీనా ప్రపంచ కప్ చాంపియన్‌షిప్‌లో మొదటి సారి ఫైనల్ చేరిన జట్లుగా అవతరించాయి. ఇక, అందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఫైనల్ జులై 30న, 68,346 మంది ప్రేక్షకుల సమక్షంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఉరుగ్వే 4–2 తేడాతో గెల్చుకొని, తొలి ప్రపంచ కప్ చాంపియన్‌గా నిలిచింది. ఉరుగ్వే తరపున పాబ్లో డోరాడో, పెడ్రో సెల్, సాంటోస్ ఇరియార్ట్, హెక్టోర్ క్యాస్ట్రో, అర్జెంటీనా తరపున కార్లోస్ పెయూసెలెలే, గిల్లెర్మో స్టాబిల్లీ గోల్స్ సాధించారు.

## జులై 13
### సాకర్ చరిత్రను మలుపుతిప్పిన రోజు

'సాకర్'గా సుపరచితమైన ఫుట్‌బాల్ క్రీడల ఒక మహోజ్వల ఘట్టానికి, స్వర్ణ యుగానికి పునాది పడిన రోజుగా జులై 13వ తేదీకి అభిమానుల గుండెల్లో సుస్థిర స్థానం ఉంది. 1930 సంవత్సరంలో ఇదే రోజు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య 'ఫిఫా' ఆధ్వర్యంలో ప్రపంచ సాకర్ చాంపియన్‌షిప్ ప్రారంభమైంది. స్వదేశంలో జరిగిన ఈ మెగా ఈవెంట్‌ను ఉరుగ్వే గెల్చుకొని, చరిత్ర పుటల్లో చోటు దక్కించుకుంది.



అంతకు ముందు ఒలింపిక్స్ క్రీడగా అత్యంత ప్రజాదరణ పొందిన సాకర్‌లో ఉరుగ్వే అసాధారణ ప్రతిభ కనబరచింది. 1924, 1928 ఒలింపిక్స్‌లో టైటిళ్లు సంపాదించింది. అప్పటి 'ఫిఫా' అధ్యక్షుడు జూల్స్ రిమెట్ మొదటి ప్రపంచ కప్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాడు. అప్పుడే, ఉరుగ్వే తన రాజ్యాంగ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుండగా, ఒక కొత్త ప్రపంచ ఛాంపియన్‌షిప్‌గా ఈ టోర్నమెంట్‌ను ప్లాన్ చేశారు. మొత్తం 13 జట్లు బరిలోకి దిగాయి. దక్షిణ అమెరికా నుంచి ఉరుగ్వే, అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ, బోలివియా, పెరూ, పరాగ్వే (మొత్తం 7 జట్లు), ఉత్తర అమెరికా నుంచి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, మెక్సికో (మొత్తం 2 జట్లు) పాల్గొన్నాయి. ఐరోపాలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్న కారణంగా, ఫ్రాన్స్, బెల్జియం, రొమేనియా, యుగోస్లావియా (4 జట్లు మాత్రమే) హాజరయ్యాయి. ప్రపంచ కప్ కోసం 'ఎస్టాడియో సెంటెనారియో' స్టేడియాన్ని 90,000 సీటింగ్ సామర్థ్యంతో నిర్మించారు. దీని నిర్మాణం కేవలం ఆరు నెలల్లో పూర్తి చేయడం విశేషం.

## బ్రెజిల్ 'టాప్'



మొదటి ఫిఫా ప్రపంచ కప్ చాంపియన్‌షిప్‌లో మొత్తం 18 మ్యాచ్‌లు జరిగాయి. 70 గోల్స్ నమోదయ్యాయి. అంటే, సగటున మ్యాచ్‌కి 3.9 గోల్స్. ఇక టాప్ స్కోరర్‌గా అర్జెంటీనా ఆటగాడు గిల్లెర్మో స్టాబిలే నిలిచాడు. ఈ టోర్నీలో అతను 8 గోల్స్ సాధించాడు. ఉరుగ్వే గోల్‌కీపర్ ఎన్‌రిగ్ బాలెస్టెరియా అత్యుత్తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించిన ఆటగాడిగా అవార్డు తీసుకున్నాడు. ఉత్తమ ఆటగాడిగా జోసే నసాజీ ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్‌ను, మ్యాచ్‌కి సగటున 32,800 మంది చొప్పున మొత్తం 5,90,549 మంది వీక్షించారు. ఫైనల్‌లో ఎవరి బంతిని వాడాలి అనే విషయంపై వివాదం చెలరేగింది. దీనితో మొదటి హాఫ్‌కు అర్జెంటీనా బాల్, రెండవ హాఫ్‌కు ఉరుగ్వే బాల్ వాడాలని ఫిఫా నిర్ణయించింది. 1924–28 ఒలింపిక్స్ విజయాలతోపాటు,1930 ఫిఫాకప్‌లోనూ గెలిచిన ఉరుగ్వే నాలుగు స్టార్లు సంపాదించిన తొలి జట్టుగా ఫిఫా చరిత్రలో చోటు దక్కించుకుంది. ఇలావుంటే, మొదటి ప్రపంచ కప్‌ను సాధించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2030లో ఒక భారీ సంబరానికి ఉరుగ్వే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నది.

### స్థూలంగా..

ఫిఫా ప్రపంచ కప్ సాకర్ చాంపియన్‌షిప్‌ను 1930 నుంచి, చివరిగా జరిగిన 2022 వరకూ మొత్తం 22 పర్యాయాలు నిర్వహించారు. తర్వాతి చాంపియన్‌షిప్ 2026లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ చరిత్రలోనే తొలిసారి 48 జట్లు తలపడతాయి. కెనడా, మెక్సికో, అమెరికా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తాయి. కాగా, ఇప్పటి వరకూ అత్యధిక పర్యాయాలు టైటిల్ సాధించిన ఘనత బ్రెజిల్‌కు దక్కుతుంది. మొత్తం 5 సార్లు (1958, 1962, 1970, 1994, 2002) బ్రెజిల్ విజేతగా నిలిచింది. జర్మనీ (పశ్చిమ జర్మనీగా 1954, 1974, 1990 – కలిసిపోయిన జర్మనీగా 2014), ఇటలీ (1934, 1938, 1982, 2006) చెరి నాలుగు పర్యాయాలు ట్రోఫీని కైవసం చేసుకోగా, అర్జెంటీనా మూడు సార్లు (1978, 1986, 2022) కప్‌ను దక్కించుకుంది. ఆతిథ్యం విషయానికి వస్తే, ఇటలీ ఇటలీ (1934, 1990), ఫ్రాన్స్ (1938, 1998), జర్మనీ (1974 – పశ్చిమ జర్మనీ, 2006), బ్రెజిల్ (1950, 2014), మెక్సికో (1970, 1986) తలా రెండు సార్లు ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించాయి.

---

## దారి మూసివేయడం అన్యాయం..

- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్
- రోడ్డుకు అడ్డంగా తీసిన కాలువను పూడ్చాలని జిఎం ఆఫీస్ ముందు సిపిఐ ధర్నా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** : 30 సంవత్సరాల క్రితం నుండి కాలనీ ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న రహదారిని సింగరేణి యాజమాన్యం అర్థాంతరంగా మూసివేయడం అన్యాయమని, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ 25వ వార్డ్ ఇంచార్జ్ క్యాతరాజు సతీష్ అన్నారు. స్థానిక కారల్ మార్క్స్ కాలనీ 25 వార్డులో ఉన్న సింగరేణి స్కూల్ 6వ గని ఈ మధ్యలో ఉన్న రోడ్డుకు అడ్డంగా సింగరేణి యాజమాన్యం తీసిన కాలువను వెంటనే పూడ్చాలని, 25వ వార్డు కాలనీవాసులు జిఎం ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ పాల్గొని సంఘీభావం తెలిపి అనంతరం జిఎం పర్సనల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం నుండి కాలనీ ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న రహదారిని అర్థాంతరంగా సింగరేణి అధికారులు మూసివేయడం తగదన్నారు. స్కూలుకు వెళ్లే పిల్లలకు 6 ఇంక్లైన్ గనికి వెళ్లే కార్మికులకు, అదే విధంగా కాలనీ వాసుల కోసం నిర్మించిన సులబ్ కాంప్లెక్స్‌కి అనేక అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న రహదారిని ఏదో సాకు చూపి మూసివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా లేని అభ్యంతరం ఇప్పుడెందుకు వచ్చిందో చెప్పాలన్నారు. రోడ్డుకిరువైపులా చెట్లు ఉండడం మూలాన ఆ చెట్లు గుబురుగా పెరగడం జరిగిందన్నారు. దాన్ని పరిశుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దాన్ని పరిశుభ్రం చేయకుండా చెత్త చెదారం తొలగించకుండా ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసుకున్న రోడ్డును అర్థాంతరంగా మూసివేయడం అన్యాయం అన్నారు. ప్రజల సౌకర్యం కోసం పాటుపడాల్సిన అధికారులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఏంటని నిలదీశారు. వెంటనే సింగరేణి యాజమాన్యం ఆ గుంతను పూడ్చి రోడ్డును పునరుద్ధరించాల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుపతి రెడ్డి, మెండు రవి, పల్లెర్ల రాజు, బుర్ర మహేష్,సక్రు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కడుపు కొడుతున్న మోదీ సర్కార్

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- జిల్లా రాష్ట్ర మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
- పాల్వంచ పట్టణ 19వ మహాసభలో కూనంనేని



**ప్రజాపక్షం/పాల్వంచ/తిరుమలాయపాలెం** : అన్ని వర్గాల ప్రజలకు ఎర్రజెండానే అప్పటికి ఇప్పటికి ఎప్పటికీ అండగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్లో పాల్వంచ పట్టణ సిపిఐ 19వ మహాసభ ఘనంగా జరిగింది. ముందుగా మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అరుణ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్న చరిత్ర సిపిఐకి ఉందని, పోరాటాలు, త్యాగాలతో నిర్మింతమైన ఎర్రజెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీలపోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం కాదని స్పష్టం చేశారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజాహక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా ఒక్కకమ్యూనిస్టులకే ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పాలక వర్గాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని సిపిఐ రగిలించిందన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజాహక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఐ కట్టుబడి ఉందని, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీఠ వేస్తున్నామని, ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వంతో మాట్లాడి కోట్లాది రూపాయల నిధులను రప్పించి పనులు చేయిస్తున్నట్లు చెప్పారు. పాల్వంచను మరింత పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేంచుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కార్ కార్మికుల కడుపు కొడుతోందని, పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి ఏకపక్షంగా నాలుగు లేబర్‌కోడ్‌లు కార్మికలోకంపై రుద్ది దుర్మార్గపు పాలన సాగిస్తోందన్నారు. మోదీపాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని మండిపడ్డారు. పార్టీ శ్రేణులు జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంఎల్ఎ కూనంనేని సారథ్యంలో నీతివంతమైన పాలన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పూర్తి పారదర్శకత పాటిస్తూ నిజమైన అర్హులకే పథకాలు చేరవేస్తునట్లు తెలిపారు. ముందుగా అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వాడే లక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మీ కుమారి, పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమెల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వి.పద్మజ, డి.సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, వరక అజిత్, చెన్నయ్య, శెనగారపు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### మానవ మనుగడ ఉన్నంత వరకూ కమ్యూనిజం సజీవం

మానవ మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని, కమ్యూనిజానికి అంతం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో 1942లో పురుడుపోసుకున్న కమ్యూనిజం వంద సంవత్సరాలు గడుస్తున్నా సజీవంగా పేద ప్రజల తరుపున పోరాడుతూ పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జరిగిన సిపిఐ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి సాయుధ తెలంగాణ పోరాట యోధులు చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో వారు మాట్లాడుతూ ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నత వరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని, కమ్యూనిజానికి అంతం లేదని, ప్రపంచదేశాల్లో వందల సంవత్సరాలు సజీవంగా ఉన్న పార్టీ కమ్యూనిజం అని, కమ్యూనిజం భావాలు కలిగిన వ్యక్తి తుదిశ్వాస వరకు కమ్యూనిజం కోసం పోరాడుతాడని ఆయన అన్నారు. తిరుమలాయపాలెం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీ 30మంది సభ్యులతో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా చీమ రామకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ మౌలానా, జిల్లా సమితి సభ్యులు దండి సురేష్, పగిళ్ళ వీరభద్రం, దంతా ల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, చావా వెంకట్రావు, సో మనపల్లి కమలమ్మ, చీమ రామకృష్ణ, మల్లేపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## సంపన్న దేశంలో పేదోడికి ఒరిగిందేమిటీ?

దేశ సంపదను దేశద్రోహులకు దోచి పెడుతున్న మోదీ : చాడ వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం / హుస్నాబాద్** : సకల సంపదలకు నిలయమైన భారతదేశంలో పేదవాడికి ఓరిగింది ఏమిలేదని దేశంలో ఉన్న సంపదను మొత్తం దేశద్రోహులకు ప్రధాని మోది దోచి పెడుతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అరోపించారు. శనివారం అయన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలోని సిపిఐ భవన్‌లో జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అన్ని రకాల వనరులు ఉన్న నాటి నుండి నేటి వరకు పేదవాడు పేదవాడిగానే ఉంటున్నాడని వారికి న్యాయం జరిగే వరకు సిపిఐ పోరాటం చేస్తుందని అన్నారు. దేశంలో 2026 వరకు నక్సలైట్లు ఏరివేత పూర్తి చేస్తామని కేంద్ర హోం మంత్రి చేపట్టిన అపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన నక్సలైటున్లు కాల్చి వేస్తున్న ఏరివేతను వెంటనే నిలిపి వేసి ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో లోకల్ బాడి ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన తరువాత పోత్తులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడేందుకు సిపిఐ రాష్ట్ర కార్యద ర్శి సాంబశివరావు కొంత మంది సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడుతామని అన్నారు. సిపిఐకి బలం ఉన్న చోట సర్పంచులకు, ఎంపిటిసిలుగా పోటీ చేస్తామన్నారు.తెలంగాణ ప్రభుత్వం నేడు మంత్రి మండలిలో బిసిలకు 42 శాతం రిజర్వేష న్లు అమలుకు తీర్మాణం చేయడం సంతోషంగా ఉందని వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మండల కార్యదర్శి గడిపే మల్లేశ్ , ఎడల వనేశ్, బాస్కర్, జనార్ధన్, పద్మ, సత్యానారయణ, రాజ్‌కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

### 16న జరిగే సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయండి : మంద పవన్

ఈ నెల 16వ తేదిన హుస్నాబాద్‌లో జరుగు సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపు నిచ్చారు. శనివారం అయన హుస్నాబాద్ సిపిఐ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సభకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శాసన సభ పక్ష నేత సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు.

## సిఆర్‌పిఎఫ్ కేటాయించిన స్థలంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్ డిమాండ్



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** సిఆర్‌పిఎఫ్ కేటాయించిన స్థలంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించాలని, కాకతీయ యూనివర్సిటీలో కబ్జాకు గురైన భూములను వెంటనే రికవరీ చేయాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్, భాష బోయిన సంతోష్‌లు మాట్లాడుతూ యూనివర్సిటీకి దాదాపు మొత్తం ఉండవలసిన భూమి 700 ఎకరాలు దానిలో కొంత భాగం రేడియో స్టేషన్, ఫిల్టర్ బెడ్, పోలీస్ స్టేషన్, గురుకులాలు తదితర వాటికోసం కేటాయించిందని, ఇందులో కొంత భూమి కబ్జా కూడా గురైందని, ఇందులోనే కొంత భూమి గతంలో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ అవసరాలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 650 ఎకరాల పైచిలుకు భూమి యూనివర్సిటీ చేతిలో ఉందని, దీని వెంటనే హద్దులు గుర్తించి కబ్జాకు గురైన భూమిని వెంటనే రికవరీ చేసి ఫెన్సింగ్ వాల్ నిర్మించాలని ఎఐఎస్‌ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామన్నారు.అదేవిధంగా వర్సిటీ భూముల నుండి గతంలో ఎకరాలు సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ అవసరాలకు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం సిఆర్పిఎఫ్ బెటాలియన్ మణిపూర్‌కు తరలి వెళ్లడం జరిగిందని, ఆ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించడంలో తప్పులేదని, ఎందుకంటే ఈ భూములు యూనివర్సిటీ పరిధిలోవి అయినప్పటికీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన మరో ప్రభుత్వ విద్యాసంస్థనే కదా అని చెప్పారు. అయినా ఇన్ని సంవత్సరాలు సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ శాఖ చేతిలో వర్సిటీ భూమి ఉన్నప్పుడు ఒక్క ప్రెస్ మీట్ కానీ , ఈ భూమి యూనివర్సిటీ తిరిగి కైవసం చేసుకోవాలని ఒక్క డిమాండ్ పెట్టని నాయకులు ఇంటిగ్రేటెడ్ స్కూల్ అనగానే గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానించి విచ్చలవిడిగా పెంచి పోషించి, వర్సిటీ కనీస అవసరాలను పట్టించుకోకుండా సరైన బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, కబ్జాలకు గురైన యూనివర్సిటీ భూములను రికవరీ చేయకుండా, తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో విద్యారంగాన్ని గాలికి వదిలేసి,ప్రస్తుతం ఈ ప్రభుత్వం, వర్సిటీ పాలకమండలి ఖాళీ అయిన సిఆర్పిఎఫ్ స్థలాన్ని కైవసం చేసుకుని అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఉపయోగపడే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం ప్రపోజల్స్ పంపగానే బిఆర్ఎస్ లాంటి విద్యార్థి సంఘం వ్యతిరేకించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కాబట్టి ఎఐఎస్ఎఫ్ కెయు కౌన్సిల్, హన్మకొండ జిల్లా సమితి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సాదరంగా ఆహ్వానిస్తున్నదని, వెంటనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రతిపాదనలు పూర్తి చేసి నిర్మాణాలు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## సిసి కెమెరాతో నేరాల నియంత్రణ



ప్రజాపక్షం/చర్లపల్లి: సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చునని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎసిపి వెంకట్‌రెడ్డిలు అన్నారు. శనివారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌బి కాలనీ తిరుమల నగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎసిపి వెంకట్ రెడ్డి, సిఐ భాస్కర్ రెడ్డితో కలసి సిసి కెమెరాలను ప్రారంభించారు. ప్రతి కాలనీలో రక్షణ కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు జి. శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించిన సిఎం

**ప్రజాపక్షం / కొడంగల్ :** నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ యూత్ కాంగ్రెస్ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. శనివారం కొడంగల్ యూత్ కాంగ్రెస్ తాలుక అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ సమక్షంలో నాయకుల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాదాపు 20 నిమిషాల పాటు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు, అభివృద్ధిపై చర్చించినట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగులు సమస్యలను పరిష్కారించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని, నియోజకవర్గంలో ఏ గ్రామానికి ఎటువంటి నిధులు అవసరమో తెలపాలని కోరినట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాల కొసం ప్రత్యేకంగా ట్రైనింగ్‌లతో పాటు ఉద్యోగాలు కల్పించాలని సూచించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అందుకు పుష్కలమైన నిధులు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. సిఎంను కలిసిన వారిలో తాలుక ఉపాధ్యాక్షుడు కృష్ణంరాజు, శరణ్, రాజగోపాల్, మద్దూర్ మండల అధ్యక్షుడు నరేష్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు మహిపాల్, బోంరాస్‌పేట మండల అధ్యక్షుడు విజయ్, అమర్నాథ్‌రెడ్డి, షఫీ, రమేష్‌నాయక్, గోపాల్ రాథోడ్, నరేష్‌నాయక్, ఉద్దాం రెడ్డి, మహిపాల్, అశోక్, శ్రీను, వెంకట్‌లతో పాటు తదితరులున్నారు.



## ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ లో పర్యటించరూ గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా 100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపివెయ్యాలని సంబంధిత అధికారులను కోరారు..ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దన్నారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటుచేసే రహదారి ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. రియల్ ఎస్టేట్ భడా వ్యాపారులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుత్రోవ పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170 మరియు ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని, అదే విధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్/ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజ్ రెడ్డి లతో పాటు కమ్యూనిటీ వాసులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సెరినిటీ స్కూల్‌లో బోనాల సంబురాలు

**ప్రజాపక్షం/నాగారం:** మన సంస్కృతి,సాంప్రదాయాలు భావితరాలకు అందివ్వడం మన బాధ్యతని సెరినిటీ పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో బోనాల పండుగను పురస్కరించుకుని శనివారం సెరినిటీ పాఠశాల విద్యార్థు లు బోనాల పండుగ జరుపుకున్నారు. పోతరాజులు, అమ్మవార్ల వేషధారణ లో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి:** మహబూబ్ నగర్ పట్టణం లోని రైల్వే స్టేషర్ వద్ద ఉన్న టాస్క్ శిక్షణా కేంద్రాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా టాస్క్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులను అడిగి శిక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు. టాస్క్ శిక్షణా కేంద్రంలో ఇచ్చే శిక్షణా చాలా ఉపయోగపడుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, సంజీవ రెడ్డి, టాస్క్ సిబ్బంది సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు చేపట్టిన హైడ్రా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నాలాల్లో పేరుకుపోయిన పూడికతీత పనులను హైడ్రా చేపట్టింది. నాలాల్లో, కల్వర్టుల వద్ద పూడికతీత పనులు జరుగుతున్నాయి. హైడ్రా వర్షాకాల అత్యవసర బృందా లు, డిఆర్‌ఎఫ్ బృందాలు సంయుక్త ఆధ్వర్యంలో కల్వర్టుల వద్ద చిక్కుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, థర్మోకోల్, చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడంతో పూడుకు పోయిన నాలాలు, కల్వర్టులు తెరుచుకున్నాయి. తొలగించిన చెత్తను వెంటనే ఆ పరిసరాల్లోంచి తరలించడంతో నివాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ముంపు ప్రాంతాల్లో నాలాల్లో పూడికతీత**

ఈ నెల 1వ తేదీ నుంచి హైడ్రా వర్షాకాల అత్యవసర బృందాలు, డిఆర్‌ఎఫ్ బృందాలు సంయుక్తా ఆధ్వర్యంలో ఆపరేషన్ నాలా, కల్వర్టుల క్లీనింగ్ పనులు మొదలయ్యాయి. జిహెచ్‌ఎంసి పరిధి లో మొత్తం నాలాలను, కల్వర్టులను, ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలను ఈ బృందాలు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాయి. జిహెచ్‌ఎంసి, జలమండలి సహకారంతో నాలాలు, కల్వర్టుల క్లీనింగ్ పనులను ముమ్మరం చేశాయి. వర్షం కురిసినప్పుడు వరద నీరు నిలబడకుండా, రోడ్లపై ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా పర్యవేక్షించే బృందాలు, వర్షం లేని ఖాళీ సమయాన్ని నాలాలు, కల్వర్టులు, మ్యాన్ హోల్స్‌లలో పూడికను తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యాయి. హైడ్రా డిఆర్‌ఎఫ్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్కిళ్లవారీగా ఈ బాధ్యతలను పర్యవేక్షి స్తున్నారు. దీంతో నాలాలు, కల్వర్టులు రూపు రేఖలు మారాయి. పిచ్చి మొక్కల తో, పేరుకుపోయిన చెత్తతో ఉన్న మ్యాన్‌హోల్స్, కల్వర్టులు ఇప్పుడు ఊపిరి పీల్చుకుంటున్నాయి. కాలువ పరిసరాల్లో నివాసముంటున్న ప్రజలు కూడా ఊపిరి పీల్చుకుంటున్నారు. కాలువల్లో నీరు సాఫీగా సాగిపోవడాన్ని చూసి హమ్మయ్య అనుకుంటున్నారు.

**నాలాల్లో ఆక్రమణల తొలగింపు**

నాలాల్లో చెత్త తొలగింపుతోనే కాకుండా ఆక్రమణలను కూడా హైడ్రా తొలగిస్తోంది. ఖైరతాబాద్ శ్రీధర్ ఫంక్షన్ హాల్ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలను తొలగించింది. కూకట్‌పల్లి ఐడిఎల్ చెరువు నాలా ఆక్రమణలను తొలగించింది.

ఖైరతాబాద్ చౌరస్తా వద్ద నాలా కల్వర్టులో పెద్దఎత్తున పేరుకుపోయిన వ్యర్థాలను యుద్ధప్రాతిపదికన తొలగించారు. లాంగ్ ఆర్మ్ జెసిబితో చెత్తతో పాటు థర్మకోల్, ప్లాస్టిక్ వ్యర్థాల ను తొలగించి, లారీల ద్వారా తరలించారు. ఇప్పుడు అక్కడ వరద సాఫీగా సాగడాన్ని చూసి స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.







# డ్రగ్స్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణిచివేత

### రాష్ట ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ పట్టణ కేంద్రంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్స్_జ్ సేషన్‌ను శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనసభ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి ,చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండవిశ్వేశ్వర్‌రెడ్డి ,ఎమ్మెల్యేయాదయ్య ,జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ లతో కలిసి మంత్రి జూపల్ల రామకృష్ణారావు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలో డ్రక్స్,గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలను ఎక్కడా నుండి సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడా నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్షవైకరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్దంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. అవసరం అఉకుంటే ఇతర రాష్టాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట వ్యాప్తంగా నిదులను కేటాయించి చెరువు కట్టల మీద గుట్టలపైన కాలువల పక్కన ఈత ,తాటి ,ఖజురా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలి చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకుడదని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు విక్రయానికి ప్పాడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు.



స్పికర్ మాట్లాడుతూ గౌడ్‌లో అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్టంలోని ప్రభుత్వ భూముల్లో ఈత ,తాటి వానాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహేదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు హని కలిగించే సంఘటనలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాష్ట వ్యాప్తంగా అద్దె భావనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేందుకు నుతన భవనాలను నిర్మించుకోవడం శుభసూచకమని అయన అన్నారు. కల్తీ కల్లు ,మాదకద్రవ్యలను నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆయన సూచించారు. ఎంపి మాట్లాడుతూ సమా. నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు. పల్లెలో కూడా డ్రక్స్ వ్యాపిస్తున్నాయని వాటిని అరికట్టెందుకు అధికారులు ప్రత్యేక నిఘ ఉంచాలని తెలిపారు. రిసార్ట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రక్స్ నివారణకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ముందుగా కార్యలయ అవరణలో సభాపతి అదికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పోహిబిషన్ అండ్ ఎక్సైజ్ వాఖ డిప్యూట కమిషనర్ దశరథ్ ,సుపరింటెండ్‌ంట్ విజయభాస్కర్ అదనపు కలెక్టర్ సుధీర్ , ఆర్‌డిఓ వాసుచంద్ర తహసీల్దార్ లక్ష్మి నారాయణ , సిబ్బంది పాల్గోన్నారు.



**బహుళార్థక సాధన కేంద్ర భవనం నిర్మాణానికి శంకుస్థాపన**

చెంచు కాలనీ వాసుల నిమిత్తం బహుళార్ధక సాధన కేంద్ర భవనం నిర్మాణం చేస్తున్నట్లు శాసనసభాపతి ప్రసాద్‌కుమార్ తెలిపారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి చెంచుకాలనీలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద నిర్మించే బహుళార్థక సాధన కేంద్రం భవన నిర్మాణానికి రాష్ట శాసన సభాపతి ప్రసాద్ కుమార్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ చెంచు కాలనీ వాసుల వివిధ అవసరాల నిమిత్తం 60లక్షల వ్యయంతో బహుళార్ధక సాధన కేంద్ర భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణంతో చెంచు కాలనీ వాసులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కామలాకర్‌రెడ్డి ఆర్‌డిఓ వాసుచంద్ర తహసీల్దార్ లక్ష్మి నారయణ తదితరులు పాల్గోన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు



**ప్రజాపక్షం/దుండిగల్ :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బిసి సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికల 42 రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తాలో అధ్యక్షులు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ల చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగులూరి శ్రీనివాస్ రెడ్డి, బొంగులూరి ప్రభాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మున్సిపాలిటీ ఒబిసి అధ్యక్షులు కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు సదానందం ఎఆర్ సాధు యాదవ్, మైనార్టీ నాయకులు అక్బర్, పరశురామ్ గౌడ్, ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట్‌లో :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికల 42 రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు 129 డివిజన్ షాపూర్ నగర్ చౌరస్తా లో డివిజన్ అధ్యక్షులు మరి సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శివకుమార్, గురు, కృష్ణారెడ్డి, ఎల్లా రెడ్డి, జబ్బర్ పటేల్, సజ్జు, జయరాజ్, మహేష్, యాదమ్మ, అచ్చమ్మ, అన్నపూర్ణ, రమ్య, లలిత, సీత, ధనలక్ష్మి, వరలక్ష్మి, భారతి, ఈశ్వరి, జ్యోతి, పావని మరియు తదితరులు పాల్గొన్నారు.





## ప్రయాణికులకు అవగాహన కల్పించిన పోలీసులు

**ప్రజాపక్షం / కొడంగల్ :** బస్‌స్టేషన్‌లో బస్సులలో రాణించేటప్పుడు ప్రయాణికులు దొంగతనాల పట్ల జాగ్రత్తలు పాటించాలని పోలీసులు అవగాహన కల్పించారు. శనివారం ఉదయం కొడంగల్ ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఏఎస్‌ఐ యాదయ్య ప్రయాణికులతో మాట్లాడుతు బస్సులు ఎక్కెటప్పుడు దిగెటప్పుడు గొలుసు దొంగతనాల పట్ల సెల్ ఫోన్ దొంగతనాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దొంగలు మీ అజాగ్రత్తలపై వచ్చి ఉన్నారని బంగారం ఇతర నగల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మోడలో నగలు, జేబులో సెల్‌ఫోన్ కనిపించకుండా ఉంచుకోవాలని అన్నారు. అలాగే సైబర్ నేరగాలు పలు రకాల మోసాలతో భారీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా అవయాక ప్రజలకు ఫోన్‌లు చేసి మీ ఫోన్‌కు ఒక నెంబర్ వచ్చింది అది చెప్పాలని అడగటంతో తెలిసి తెలియక నెంబర్‌లు చెప్పడంతో మీ ఖాతాలలో ఉన్న డబ్బులు మాయం అవుతున్నాయని మీ ఫోన్‌లకు వచ్చే ఏ విధమైన మోసేజ్‌లను ఓఫేన్ చేయవద్దని అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైన మోసపోతే పోలీసులకు వెంటనే చెప్పాలన్నారు. వీరితో పాటు ఆర్‌టీసీ కంట్రోలర్ పట్లోళ్ల నర్సింహారెడ్డి(పిఎన్‌రెడ్డి) అసిస్టెంట్ కంట్రోలర్ రాములు, పవన్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలి

### బిసి ప్రధాన కార్యదర్శి బిఆర్ కృష్ణ

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషరన్ల విషయంలో రాజ్యాంగ భద్రత కల్పించాలని బిసి సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి బిఆర్‌కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బిసి రిజర్వేషన్ల విషయంలో రాష్ట ప్రభుత్వం ప్రభుత్వం 42 శాతంకు ఆర్డినెన్స్ ఇస్తామని ప్రకటించింది, కాని ఆర్డినెన్స్‌లేదా జిఒలతో 42శాతం బిసిల రిజర్వేషన్లు నిలువయన్నారు. ఏ ఒక్కరు ఉన్నత కొర్టుకు వెళితే కోర్టులో పెండింగ్ పడే అవకాశం అంది దీంతో బిసిల కుఅన్యాయం జరుగుతుంది. ఇప్పటికే చాలా కలాతీతం జరిగిందని ఇకనైనా రాష్టప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లి ఈ నెల 21నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో బిసి రిజర్వేషన్ల బిల్లు పెట్టి అమోదం చేయించాక 8వ షెడ్యుల్ లో పెట్టిన నాడే 42శాతం బిసిలకు రాజ్యాంగ భద్రత కల్పించిన నాడే బిసి లకు రాజ్యాంగ హోదా దక్కుతుందన్నారు. లేనియెడల బిసిలకు అన్యాయం జరుగుతుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆరవ అంతస్తు నుంచి జారిపడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తాగిన మైకంలో బాల్కానీలో కూర్చున వ్యక్తి జారి కిందపడి మృతి చెందిన సంఘటన తూంకుంట మున్సిపాలిటిలోని డబుల్ బెడ్‌రూమ్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూంకుంటలోని డబుల్ బెడ్‌రూమ్ 7వ బ్లాక్, ఆరవ అంతస్తు, ప్లాట్ నెంబర్ 619కి చెందిన ఇంటి లోపల కుటుంబీకులు కూర్చుని టీ తాగుతున్నారు. ఈ క్రమంలో బాల్కానీలో కూర్చున షేక్ ఫరీద్(36) తాగిన మైకంలో బాల్కానిపై నుంచి జారిపడ్డాడు. తలకు ఇతర శరీర బాగాలకు తీవ్ర రక్త గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పర్యాటకుల ప్రాణాలు హరిస్తున్న

# అనుమతులు లేకుండా నడిపే బోటింగ్ ప్రాజెక్టు

* సేఫ్టీని పట్టించుకోకుండా అడ్వెంచర్ గేమ్స్
* పాలకులు, అధికారుల కనుసన్నల్లోనే తతంగం
* చేయి తడిపితే సక్రమం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** ప్రాజెక్టుల్లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న బోటింగ్ పర్యాటకుల ప్రాణాలు తీస్తోంది. గత శనివారం ప్రమాదవశాత్తు ఇద్దరు మహిళలు చనిపోవడంతో జిల్లాలో చర్చనీయంశమైంది. సర్పన్‌పల్లి ప్రాజెక్టు పరిసర రిసార్ట్‌లో ఇది వరుసగా మూడో ఘటన కావడం గమనార్హం. వికారాబాద్, పూడూర్, ధారూర్ నవాబుపేట్, మోమిన్‌పేట్ తదితర మండలాల్లో గత ఆరేళ్లుగా రిసార్ట్‌లు కొనసాగుతున్నాయి. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇందులో బోటింగ్, నైట్ క్యాపింగ్, పలురకాల అడ్వెంచర్ గేమ్స్, ట్రెక్కింగ్ , గేమింగ్ హోటల్స్, రాత్రి బస చేసేందుకు గదుల ఏర్పాటు,పేకాట, మద్యం, జూదం, రాసలీలలు తదితర కార్యకలపాలు కొనసాగిస్తున్నారు. ఒక్క రాత్రికి బస చేసేందుకు అక్కడ కల్పించే సౌకర్యాలు అడ్వెంచర్ గేమ్స్‌ను బట్టి ఒక్కొక్క జంటకు 2,500నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారు. రిసార్ట్‌ల నిర్వహణలో అధికారుల నిర్ణయాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి, ఐదారేళ్ల పాటు కొనసాగిన వీటిని అక్రమమంటూ అర్నేళ్ల క్రితం మూసేసిన అధికారులు నెల తిరగకుండానే మళ్లీ తెరిపించారు. ఈ కొద్ది సమయంలోనే రిసార్ట్‌లు సక్రమం ఎలా అయ్యాయో వారికే తెలియాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో కొందరు ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా మండల, గ్రామ స్థాయి అధికారులకు ముడుపు లు ముట్టినందునే మళ్లీ ఓపెన్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. గత ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆయా పార్టీలకు చెందిన నేతల అండదండలతోనే రిసార్ట్‌లు కొనసాగుతున్నాయని సమాచారం. జిల్లాలో రిసార్ట్‌ల దందా యథేచ్ఛగా సాగుతోంది. ఇటీవల హైదరాబాద్ నుంచి వచ్చే పర్యాటకుల తాకిడి కూడా పెరగటంలో వీరి వ్యాపారం జోరుగా సాగుతోంది. రిసార్ట్‌ల నిర్వహణకు 11రకాల అనుమతులు అవసరం ఉండగా అందులో ఏ ఒక్కటీ లేకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. వికారాబాద్ మండల పరిధిలోని ఆరు రిసార్ట్‌లకు నోటీసులు ఇచ్చిన అధికారులు అనుమతులు తేలడంతో ఆరు నెలల క్రితం మూసివేశారు. మరికొన్ని చోట్ల కొనసాగుతున్న వాటిని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇటీవల చేవెళ్ల ఎంపి కొండవిశ్వేశ్వర్‌రెడ్డి రిసార్ట్‌లను సందర్శించి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. రిసార్ట్‌లో అసాంఘిక కార్యకలపాలు జరిగితే ఎవరి బాధ్యత అని ప్రశ్నించారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## మురుకుంట్ల అరవింద్‌శర్మకు ఎమ్మెల్యే సబితారెడ్డి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** మహేశ్వరం నియోజకవర్గం బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరవింద్‌శర్మ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా కేక్ కట్ చేయించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిండునూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని, రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్‌రెడ్డి, బడంగ్‌పేట అధ్యక్షులు రామిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్‌లో 'కుబేర సిల్క్స్' ప్రారంభించిన సినీనటి ఐశ్వర్యరాజేష్



**ప్రజాపక్షం/ సరూర్‌నగర్ :** కర్మన్‌ఘాట్‌లో సంక్రాంతికి వస్తున్నాం సినీ నటి ఐశ్వర్యరాజేష్ సందడి చేశారు. శనివారం కర్మన్‌ఘాట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నూతనంగా ఏర్పాటు చేసిన కుబేర సిల్క్స్ షోరూంను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఐశ్వర్య రాజేష్‌ను చూసేందుకు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బట్టల షాపును నా చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో మరెన్నో శాఖలు ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు శ్యాంకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కొరెడ్డి నారాయణరెడ్డి, ఐలయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్త, మొగుళ్ళ ఉపేందర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్‌సి,ఎస్‌టి లబ్ధిదారులకు రూ.6 లక్షలివ్వాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య



**ప్రజాపక్షం/కొందుర్గు:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు రూ.6లక్షలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ కొందుర్గు మండల 8వ మహాసభను శనివారం మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలకు మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి, ప్రస్తుతం కేవలం రూ.5లక్షలకే ప్రొసీడింగ్స్ ఇచ్చి చేతులు దు లుపుకోవడం ఎంత వరకు సమంజసమని ప్ర శ్నించారు. చిత్త శుద్ధి లేని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు అంతంత మా త్రంగానే అమలవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా మెక్కుబడిగా నిర్వహించాలని చూస్తే భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో ఉద్య మాలు తప్పవని హెచ్చరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభు త్వం పేదల అభివృద్ధి కోసం పథకాలు తీసుకురా వడం లేదని, బడా పెట్టుబడిదారులు ఆదానీ, అంబానీలకు దేశాన్ని మొత్తం తాకట్టు పెడు తుందని ఆయన మండిపడ్డారు. బిజెపి పాలిత రాష్ట్రా లకు అధిక నిధులు కేటాయించి, ప్రాంతీయ పార్టీల అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు ఇవ్వ డం లేదని ఆరోపించారు. పేదలకు ఎంతో ఉపయోగంగా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీ ణ ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించి, పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, చేసిన పనులకు కూడా బిల్లులు సకాలం లో రాకపోతుండడంతో పనులు చేసిన కూలీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళ న వ్యక్తం చేశారు. అనంతరం మండల కార్యదర్శిగా భాగాల నర సింహ, సహాయ కార్యదర్శులుగా సి.సురేష్, కె.యామిని తో పాటు మరో 17 మందితో నూతన కౌన్సిల్‌గా ఎన్నుకోవడం జరిగిందని, మరో 8మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జంగయ్య తెలిపారు. కార్యక్రమంలో మా జీ మండల కార్యదర్శి పసుపల్లి అంజయ్య, పామిడి జంగయ్య, జిల్లేడ్‌చౌదరిగూడ మండల కా ర్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, నాయకులు కుంటి జంగయ్య, రామకృష్ణ, యాదయ్య, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఆక్స్‌ఫర్డ్' 15వ ఇన్వెస్టిచర్ వేడుక



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** 2025– 26 విద్యా సంవత్సరానికి ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ 15వ ఇన్వెస్టిచర్ వేడుక అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం పెంపొందించే ఈ కార్యక్రమం దోహదపడింది. నారాయణగూడలో ఏర్పాటుచేసిన ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేజర్ జనరల్ డా.వి.కె.మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు దేశ సేవను ఏ రూపంలోనైనా చేపట్టాలని, గర్వంగా, ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల మొదటి ఉపాధ్యాయులు అని తమ బిడ్డలను సమాజం కోసం తీర్చిదిద్దాలని కోరారు. స్కూల్ డైరెక్టర్ మాణిక్యాల మాట్లాడుతూ విద్యార్థులను నైతిక విలువలు, బాధ్యత, అత్యుత్తమతకు దీపదానం చేయాలని ఉద్బోధించారు. సమావేశంలో డీన్ జె.రామారాజుల ,జయ, జనార్దన్, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగణంగా అభివృద్ధి : ఎంపి ఈటల



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** ప్రజా అవసరాలకు అనుగునంగా ప్రజలకు అభివృద్ధి సాధించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం హయత్‌నగర్ డివిజన్‌లోని కుమ్మరి కుంట చెరువును, చెరువుపై నుంచి రోడ్డు సమస్యను ఆయన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎంపి నిధుల నుంచి రూ.12 కోట్ల కేటాయించామని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా రోడ్ల మరమత్తులు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కుమ్మరి కుంట చెరువుపై నుంచే ప్రాంత కాలనీలకు రోడ్డు నిర్మాణ కోసం నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ చెరువుపై నుంచే దాదాపు బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ వైపు కాలనీలకు, హయత్ నగర్‌లోని ముదిరాజ్ కాలనీ వాసులకు ఉపసమనం కల్గుతుందని స్థానిక కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి ఎంపి దృష్టికి తీసుకోచ్చారు. దీంతో ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్‌తో ఫోన్‌ల్లో మాట్లాడి సమస్యను పరిష్కారం చేపాలని ఎంపి కమిషనర్‌కు కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మల్కాజ్గిరి జాయింట్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

మల్ రెడ్డి రంగారెడ్డి



**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** ప్రజా పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎంఎల్‌ఎ మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి రాగన్న గూడా, కమ్మగూడ, మన్నెగూడ, తుర్కయాంజల్ లో వివిధ వార్డులలో సుమారు రూ.8 కోట్ల తో అభివృద్ధి పనులకు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి కలిసి ఎంఎల్‌ఎ మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన, ప్రా రంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల రా ష్ట్రం కుంటుటుపడిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తు న్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, బద్దం వెంకట్ రెడ్డి, మేత ర్ దర్శన్, సినర్జీ హోమ్స్ కాలనీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం

**ప్రజాపక్షం/ యాచరం :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను రాష్ట్ర కాభినెట్ మంత్రి వర్గ సమావేశం ఆమోదించటంతో శుక్రవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా సమీపంలో యాచారం మండల కాంగ్రెస్ నాయకులు ఏఐసిసి అధినేత రాహుల్ గాంధి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,స్థానిక ఎంఎల్‌ఎ మల్‌రెడ్డి రంగారెడ్డిల చిత్రా పటాలకు మండల కాంగెస్ పార్టి ఆద్వర్యంలో పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మా,వి తిరుమలేష్ సుధాకర్,ఉప్పల భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.



## అట్టహాసంగా శరణ్య శ్రీనిధి కూచిపూడి అరంగేట్రం



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** నాట్యగురువు ఆశా నాయుడు ఆశీర్వాదంతో యువ నర్తకి శరణ్య శ్రీనిధి కూచిపూడి అరంగేట్రం అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో తల్లి దండ్రులు నీలిమ, శశి పాల కోడేటి, బంధుమిత్రుల సమక్షంలో గణేశ పంచరత్నం, ఆనందతాండవం, నీలమేఘ, శరీర, భామాకలాపం వంటి అంశాలపై ఆమె నాట్య ప్రదర్శనలిచ్చి, వీక్షకులను ఆకట్టుకొన్నారు. పెన్సిల్వేనియాలో జన్మించిన శరణ్య నటి మాత్రమే కాదు, నృత్య వ్యవస్థాపకురాలు ఉంటూ యువ ఆశావాదులకు కూచిపూడి నేర్పుతున్నారు. విదేశాలలో భారతీయ శాస్త్రీయ కళలను పరిరక్షించడానికి ఆమె చేసిన కృషికి గుర్తింపు ఆమె గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకొన్నారు.

## ఓనస్ ఆసుప్రతి సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/ సరూర్‌నగర్ :** హైటెక్ ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా నిలిచిన ఓనస్ రోమోటిక్ హస్పిటల్స్ సేవలు అభినందనీయం అని మలక్‌పేట నియోజకవర్గం శాసనసభ్యులు అహ్మద్ బలాల అన్నారు. శనివారం చంపాపేటలోని ఓనస్ ఆసుపత్రి 7వ వార్షికోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా హాజరై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓనస్ న్యూరో ఇన్సిట్యూట్, సిటి, యంఆర్‌ఐ స్కాన్ సెంటర్‌లను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బాలరాజ్ నాయుడు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో 30 పడకలతో ప్రారంభమైన ఓనస్ ప్రస్తుతం 3 శాఖలలో 100 పడకల అధునాతన సౌకర్యాలతో అతితక్కువ ఫీజులతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. నేడు ప్రారంభించిన న్యూరో ఇన్సిట్యూట్, న్యూరోలజి చికిత్సలో ఓ మైలురాయి అన్నారు. ఈ సంస్థ న్యూరో రుగ్మతల ప్రాధమిక నిర్ధారణ, సమర్ధవంతమైన చికిత్సకు మార్గం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ స్వప్నమదుకర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ సామ స్వప్న సుందర్‌రెడ్డి, ఓనస్, రాక్‌వుడ్స్ గ్రూప్స్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ చైర్మన్ రామానాయుడు పాల్గొన్నారు.

## వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో విధులు పరిశీలించిన ట్రైనీ ఐపిఎస్



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** 2023 బ్యాక్ చెందిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు విధుల్లో భాగంగా శనివారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న విధుల నిర్వహణపై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. నేషనల్ అకాడమిక్ చెందిన నాలుగు ట్రైనీ ఐపిఎస్‌లు వనస్థలిపురంలో పలు కేసులను పరిశీలించారు. సెక్టార్ ఎస్ఐ. జె. రవి నాయక్ వారిని పలు కేసుల వివరాలను వివరించారు. కొన్ని సంఘటనలు దొంగతనాలు, మర్డర్ కేసులు, సైబర్ నేరాలు, చేన్ స్నాచింగ్‌పై పోలీసులు మొదటగా కేసు నమోదు దర్యాప్తు చేయాలని పలు సూచనలు చేయగా, ట్రైనీ ఐపిఎస్‌లు పలు కేసులు నమోదు అయిన వాటిని సంఘటన స్థలాలకు నేరుగా వెళ్లి పరిశీలించారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిశీలనల్లో భాగంగా ఒక రోజును పూర్తి స్థాయిలో వారి అనుభవాలను ట్రైనీ ఐపిఎస్‌లు తెలుసుకున్నారు. ట్రైనీ ఐపిఎస్ నితీన్ చౌదరి, శుభ్‌మాన్ వారితో పాటు మరో ఇద్దరు ఉన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా అనురాధ



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా అనురాధ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన హిందీ పండితుల సమావేశంలో అనురాధను రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న అనురాధకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవీ లభించడంతో స్థానిక హిందీ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఫరూఖ్‌నగర్ మండలం ఉర్దూ మీడియంలో హింధీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న డాక్టర్ దార్ల రాఘవేంద్రచారిని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర శాఖ తమ విచక్షణ అధికారాలను ఉపయోగించి అడ్‌హాక్ కమిటి అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేసి ఎన్నుకున్నారు. అదే విధంగా రాష్ట్ర అధ్యక్షులుగా చింతకుంట జగదీష్, ప్రధాన కార్యదర్శిగా ములకనూరి శంకర్‌లను ఎంపిక చేశారు. వీరితో పాటు గౌరవ అధ్యక్షులుగా, అధ్యక్షులుగా, సలహాదారులుగా మరికొంతమందిని సైతం ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాఖను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఈ సందర్భంగా నూతనంతా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులకు సూచించారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం

**ప్రజాపక్షం/ తుర్కయంజాల్:** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో భాగంగా క్యాబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శనివారం తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బీసీలందరు రుణపడి ఉంటారని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం లో 27 శాతం ఉన్న రిజర్వేషన్ ను కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టో లో పెట్టినటువంటి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చినమాటకు కట్టుబడి సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఎఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే కి,బిసీ రిజర్వేషన్లు అంశానికి ముందడుగువేసి అందరిని తట్టి లేపిన ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ కి, మంత్రివర్గ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి బింగి దాసు గౌడ్, పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, నాయకులు దాసరి సుధాకర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, గుడ్ల అర్జున్, వెంకట్ రెడ్డి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో బిజెపి చీఫ్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ సరూర్‌నగర్ :** దక్షిణ షిర్డీగా పేరుగాంచిన దిల్‌షుఖ్‌నగర్ శ్రీ సాయిబాబా దేవాలయంలో అధ్యక్షుడిగా హోదాలో తొలిసారిగా స్వామి వారిని దర్శించుకోవడం చాలా గర్వంగా ఉందని భాతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. గురుపౌర్ణమి మహోత్సవ వేడుకల్లో భాగంగా సాయిబాబా ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాంచందర్‌రావు ముఖ్యఅతిధిగా హాజరై స్థానిక కార్పోరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంకుమార్, అడ్వైసర్ కమిటీ కమిటీ చైర్మన్ వనం యాదయ్య, మాజీ చైర్మన్ గుండా మల్లయ్యలు కలిసి రాంచందర్‌రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని అన్నారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాలని అందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. దేశంలో కులగణన నడుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో బిజెపి పార్టీ మద్దతిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పవన్‌కుమార్, రాష్ట్ర నాయకులు లింగాల హరిగౌడ్, కొత్త రవిందర్‌గౌడ్, రాంరెడ్డి, దాసరి మల్లేషం, డివిజన్ అధ్యక్షులు జయప్రకాష్, శ్రావణ్‌గౌడ్, రాజు కురుమ, టింకు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన నలుగురు అరెస్టు


**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** తరుచు దొగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించిన సంఘటన శనివారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వనస్థలిపురం సిఐ.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ అహ్మద్, షేక్ అజామ్ ముజామిద్, చిలుకురి మనిష్‌లు తరుచు దొగతనాలు చేస్తున్నారు. ఈ నెల 6న బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని పాపిరెడ్డికాలనీల్లో దొంగతనం జరిగిందని కాలనీకి చెందిన వ్యక్తి నుంచి ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని ధరాప్తు ప్రారంభించారు. దొంగతనాలు చేసిన వారిలో ఒకరు మైనర్ ఉన్నారు. వారిని నుంచి 17 తులాల బంగారు, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్‌లను స్వాధినం చేసుకున్నారు. గతంలో వనస్థలిపురం ఏరియాలో దాదాపు నాలుగు దొంగనతాలు చేసినట్లు వారు విచారణలో ఓప్పుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. ఈ కేసును ఛేదించిన సిఐ టి. మహేష్, డిఐ బి.రాజేష్ నాయక్, క్రైమ్ సిబ్బందిని రాచకొండ కమిషనర్ అభినందనలు తెలిపారు.

## బిసిల ఐక్యతతోనే 42శాతం రిజర్వేషన్లు సాధ్యం



**ప్రజాపక్షం/ఫరూక్‌నగర్:** బిసిల ఐక్య పోరాటాలతోనే 42శాతం రిజర్వేషన్లు సాధ్యమైందని, బిసిలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిసిసేన షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప అన్నారు. శనివారం బిసిసేన ఆధ్వర్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో ఆర్.కృష్ణయ్య, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తాలుకా అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన హక్కులు బిసిలు 42శాతం రిజర్వేషన్లతో దక్కాయని వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలితంగానే నేడు 42శాతం రిజర్వేషన్లు దక్కాయని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినేట్ తీసుకున్న నిర్ణయం ఓ చారిత్రాత్మకమైందని, ఈ రిజర్వేషన్లతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల ప్రతాపం చూపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. బిసిలు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించేందుకు కృషి చేయాలని సూచించారు. బిసిసేన తరుపున ఇప్పటికే మండలాల వారిగా విస్తృతంగా పర్యటించి కమిటీలను వేస్తున్నామని, ప్రభుత్వ పథకాల విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి , యువజన అధ్యక్షుడు అలాది శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తండిగిపల్లి శంకర్, కార్యదర్శి రవి, ఆసెంబ్లీ కార్యదర్శులు చంద్రశేఖర్, భూషణ్, నరేష్, ప్రచార కార్యదర్శి మమత తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణ హాల్‌కు రూ.50లక్షలు మంజూరు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మైనార్టీ కమ్యూనిటి భవన నిర్మాణ హాల్‌కు రూ.50లక్షలు ప్రభుత్వం మంజురూ చేసిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ మైనార్టీలకు ప్రోసిడింగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొగిలిగిద్ద గ్రామంలో మైనార్టీలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రూ.50 లక్షలు విలువచేసే కమ్యూనిటి హాల్‌ను మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మైనార్టీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఏ ప్రభుత్వ హాయాంలో చేయని పనుల కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుపడి పని చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలందరు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, గ్రామ కమిటి అధ్యక్షుడు అంబటి రాజు, మైనార్టీ నాయకులు మాలిభాయ్, రావుఫ్ బాయ్, పాషాబాయ్, హాజీ బాయ్, లతీఫ్, ఖలీల్, బబ్లు, షాబీర్, షాజిల్, అమిర్, సమీర్, తబ్రేత్, అంబటి రంజిత్, భరత్‌కుమార్, లడ్డులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకప్పగించండి

ప్రభుత్వానికి వినాయకనగర్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి గ్రామంలోని సర్వే నం.36ని 42 ఎకరాల భూమిని వినాయకనగర్ అసోసియేషన్‌కు చెందినదేనని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇట్టి భూమిలోకి తాము వెళ్తుంటే టిఎన్జీవో సభ్యులు అడ్డుపడి బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుంచి రక్షించి, తమ భూమి తమకు అప్పజెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నగరంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు చక్రవర్దిని, శ్యామల భాగ్యవతి, శ్రీధర్, ఎలిజబెత్ తదితరులు మాట్లాడారు. 1984లో నర్సింగరావు, సత్యనారాయణ, బాబురావు జోషి, వెంకటాద్రి, మల్లయ్యకు చెందిన 42న్నర ఎకరాలలో మొత్తం 54 ప్లాట్లను తమ పూర్వీకులు కొనుగోలు చేశారని తెలిపారు. 1991లో అప్పటి ప్రభుత్వం జిఒ 850 ప్రకారం ఎపి ఎన్జీవోకు కేటాయించడమైందన్నారు. అనంతరం తాము కోర్టును ఆశ్రయించగా, ఈ భూమి ప్రభుత్వానిది కాదని, వినాయక్‌నగర్ అసోసియేషన్ సభ్యులదని తీర్పిచిందని తెలిపారు. సుప్రీంకోర్టు కూడా జి.ఒ.850 రద్దు చేసిందన్నారు. ఈ భూమికి తాము మున్సిపల్ ట్యాక్సీలు కూడా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తమ భూములను తమకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.




# రీల్

## 'స్కై' టీజర్ విడుదల



మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'స్కై'. ఈ చిత్రాన్ని వేలార్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'స్కై' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్‌తో పాటు ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంది. మనీ ట్రాన్సాక్షన్‌లో జరిగిన మిస్టేక్ హీరో హీరోయిన్స్ మధ్య ఒక బాండింగ్‌కు ఎలా దారి తీసింది. హీరో విక్కీ తను అనుకున్న రెస్టారెంట్ బిజినెస్‌లో సక్సెస్ అయ్యాడా లేదా అనేది టీజర్‌లో ఆసక్తి కలిగించింది. హీరోయిన్ ప్రేమను హీరో విక్కీ ఎందుకు వద్దనుకున్నాడు , తన తండ్రికి సంబంధించి విక్కీకి ఉన్న గతమేంటి అనేది క్యూరియాసిటీగా తెరకెక్కించారు.





## సెప్టెంబర్ 25న 'ఓజీ' విడుదల

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న యాక్షన్ భరిత చిత్రం 'ఓజీ'. షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్మాతలు ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. వర్షంలో తడుస్తూ కారు దిగి గన్‌తో ఫైర్ చేస్తున్న పవన్ కళ్యాణ్ పోస్టర్‌ను మీడియాకు విడుదల చేశారు. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## 25న 'సార్ మేడమ్' విడుదల



హీరో విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. ఏ రగ్గ్‌డ్ లవ్ స్టోరీ అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. తాజాగా 'సార్ మేడమ్' టైటిల్ విడుదల చేశారు. ఈ టీజర్ పెళ్లికి ముందు ఓ అమ్మాయికి మెట్టినింటి వాళ్లు చెప్పే మాటలతో మొదలై.. భార్యభర్తల మధ్య జరిగే ఫన్నీ గొడవతో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ మధ్య సాగే సంభాషణలు ప్రేక్షకుల్ని అలరించాయి. టీజర్ ప్రారంభంలో వంట మాస్టర్‌లా కనిపించిన విజయ్ సేతుపతి చివర్లో గన్ పట్టుకొని మాస్ యాక్షన్ లుక్ కనిపించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. ఈ చిత్రంలో యోగి బాబు, ఆర్ కె సురేష్, చెంబన్ వినోద్ జోస్, శర్వణన్, దీప ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డిఓపి ఎం సుకుమార్, ఎడిటర్ ప్రదీప్ ఇ రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్ వీర సమర్. సార్ మేడమ్' ఈ నెల 25న థియేటర్లో విడుదల కానుంది.

## 16న 'ఆ గ్యాంగ్ రేపు-3'

సన్సేషనల్ క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు3' త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. దర్శకుడు యోగీ కుమార్ ఈ సినిమాను ఎంతో ఎమోషనల్‌గా, అందరి హృదయాలకు హత్తుకునే విధంగా తెర మీదకి తీసుకొస్తున్నారు. ఇంతకు ముందు ఆయన దర్శకత్వంలో రూపొందిన తొలి ఫీచర్ ఫిల్మ్ లవ్ యూ టూ ఓటీటీలో ప్రేక్షకుల మెప్పు పొందింది. ఈ సారి ఈ 'ఆ గ్యాంగ్ రేపు3' ఆయనకు దర్శకుడిగా మరింత గుర్తింపు వస్తుందనే నమ్మకంతో ఆయన ఉన్నారు. నరేన్, ప్రీతి సుందర్ ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. సహచర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నోక్షియస్ నాగ్స్ నిర్మించిన ఈ చిత్రానికి, హ్యాండ హెల్డ్ స్టైల్ చిత్రీకరణ చేసిన సినిమాటోగ్రాఫర్ నాని ఐనవెల్లి విజువల్స్ మరింత ఎంగేజింగ్‌గా ఉంటాయి. కథన వేగం, మూడ్‌ను ఖచ్చితంగా నిలబెట్టిన ఎడిటర్ అనిల్ కుమార్ జల్లు కట్ ఈ సినిమా టెన్షన్‌ను అద్భుతంగా పటిష్టం చేసింది. 2017లో మొదటి సైమా షార్ట్ ఫిల్మ్ అవార్డు గెలుచుకున్న సంగీత దర్శకుడు, కన్నడ హిట్ షుగర్ ఫ్యాక్టరీకి సంగీతం అందించిన కబీర్ రఫీ అందించిన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ.స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ విడుదల తేదీ త్వరలో ప్రకటించబడనుంది! కంటెంట్ ట్రైలర్ జూలై 16న విడుదల కానుంది.





## 'మై బేబీ' సెన్సార్ పూర్తి

తమిళంలో ఘన విజయం సాధించిన 'డీఎన్ఏ' మూవీ తెలుగులో 'మై బేబీ' పేరుతో విడుదల కానుంది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 18న విడుదల కానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి ఈ 'మై బేబి'ని కూడా తెలుగులో విడుదల చేస్తున్నారు. అధర్వ మురళి, నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి నెల్సన్ వెంకటేసన్ దర్శకుడు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో రూపొందిన భావోద్వేగపూరిత కథాంశమిదని మేకర్స్ చెబుతున్నారు. ఎస్.కె.పిక్చర్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది.


## 'కూలీ' స్పెషల్ సాంగ్ అదుర్స్



సూపర్ స్టార్ రజనీ కాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ సెకెండ్ సింగిల్‌ను విడుదల చేశారు. మోనికా అనే ఈ పాట ఎక్స్‌ప్లోజివ్ నెంబర్‌గా అదరగొట్టింది. సముద్రం నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ పాటలో పూజా హెగ్డే రెడ్ కలర్ డ్రెస్‌లో, ప్రతి ఫ్రేమ్‌ను తన అద్భుతమైన మూవ్స్‌తో కట్టిపడేసింది. ఆమెతో పాటు సౌబిన్ షాహిర్ కూడా కనిపించడం ట్రాక్‌కు మరింత అందాన్ని తీసుకు వచ్చింది.రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మరో చార్ట్‌బస్టర్‌ను కంపోజ్ చేశారు.

## 'పెద్ది' నుంచి శివ రాజ్ కుమార్ ఫస్ట్ లుక్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ శివరాజ్‌కుమార్ ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. ఇంటెన్స్ చూపు, రఫ్ అండ్ టఫ్ లుక్‌తో శివరాజ్‌కుమార్ కనిపించే తీరు అదిరిపోయింది. ఈ చిత్రంలో 'గౌర్నాయుడు' అనే పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు.



## 'కపుల్ ఫ్రెండ్లీ' పోస్టర్ విడుదల



సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా 'కపుల్ ఫ్రెండ్లీ'. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీగా 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తెరకెక్కుతోంది. హీరో సంతోష్ శోభన్ పుట్టినరోజు సందర్భంగా విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చూస్తే చెన్నైలో లైఫ్ లీడ్ చేస్తున్న మిడిల్ క్లాస్ తెలుగు అబ్బాయిగా సంతోష్ శోభన్ కనిపిస్తున్నారు. చెన్నై నగరం బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ ప్రేమ కథా చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త ఫీల్ ఇవ్వనుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా త్వరలోనే తెలుగు, తమిళ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆగిపోవడం వల్లే...

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాథమిక నివేదిక ఎక్కడా ప్రస్తావించలేదు.

ఈ దర్యాప్తు రహస్యంగా జరిగిందని, పైలట్‌కు వ్యతిరేకంగా వివక్ష చూపించినట్లు కనిపిస్తోందన్న అంశాన్ని ఎయిర్ లైన్స్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రముఖంగా ముందుకు తీసుకువచ్చింది. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పైలట్‌కు వ్యతిరేకంగా నిందవేసి చాలా ఆదరాబాదరాగా ఒక అంతిమ నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తోందని విమర్శించింది. కాక్‌పిట్‌లో కుందర్ పైలట్ ఫ్లైయింగ్ కాగా సభర్వాల్ పైలట్ మోనిటరింగ్ బాధ్యతల్లో ఉన్నారు. ఐతే విమానం కండిషన్‌లోనే ఉందని, విమానం గాలిలోకి లేచాక ఆ 32 సెకన్లలోనూ ఎలాంటి పక్షులూ అడ్డపడలేదని నివేదిక పేర్కొంది. పైలట్లు కూడా మద్యం సేవించిన స్థితిలో లేరు. విమానం బయలుదేరేముందు పరీక్షలో ఈ విషయం ముందుగానే నిర్ధారించుకున్నారు. ఇదిలా ఉండగా, నిపుణుల అంచనా ప్రకారం పైలట్లు అంతసులభంగా నిర్లక్ష్యంగా స్విచ్‌ను కదపడానికి అవకాశం ఉండదు. వెంటనే అంత ఆకస్మికంగా స్విచ్‌ను కదల్చి తప్పు చేయడానికి అవకాశం ఉండదనీ, ఎందుకంటే పైకి కిందకీ స్విచ్‌లను ఇష్టం వచ్చినట్లు కదపడానికి అవకాశం లేకుండా ఒక చిన్న మెకానికల్ గేట్ నిర్మితమై ఉంటుందని చెప్పారు. ఆ చిన్న మెకానికల్ గేట్‌ను పైకి లేపితేగానీ స్విచ్‌ను పైకిగానీ, కిందకుగానీ కదపడానికి వీలు ఉండదు. అందువల్ల పైలట్ తప్పుచేశాడని రూఢీగా తక్షణం నిర్ధారించే అవకాశం లేదు.

ఐతే కాక్‌పిట్‌లో ఇంధనాన్ని ఇంజన్లకు సరఫరాచేసే వ్యవస్థతో అనుసంధానమైన పైలట్ చేతి దగ్గర ఉండే స్విచ్‌లు బోయింగ్ 737లో చాలా చిన్నమోడల్‌లో ఉన్నాయనే 2018 నాటి అమెరికా ఫెడరల్ ఎవియేషన్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొన్న బులిటెన్‌లోని సిఫార్సును ఈ సందర్భంగా నివేదిక గుర్తుచేసింది. 787 బోయింగ్‌కు సంబంధించిన లాకింగ్ మెకానిజంకు వివిధ బోయింగ్‌లలో ఒకేవిధమైన స్విచ్ మోడల్ ఉంటుంది. 2018లో ఎఫ్ఎఎ అడ్వైజరీకి అనుగుణంగా ఈ ఇంధన నియంత్రణ స్విచ్ భద్రత గురించి ఎయిర్ ఇం డియా ఎలాంటి తనిఖీలు చేయలేదని నివేదిక పేర్కొంది. ఆచరణలో ఈ బులిటెన్‌ను ప్రామాణికంగా తీసుకోవచ్చు, తీ సుకోకపోవచ్చుఅని కూడా ప్రాథమిక నివేదిక పేర్కొంది. ఈ స్విచ్ మోడల్ చిన్నగా ఉండటానికి, పైలట్ దీనిని ఆపరేట్ చేసే విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవడంవల్ల ప్రమాదం జరిగిందా? అనే విషయానికి ముడిపెట్టి ఎలాంటి విషయాన్ని ఈ నివేదిక ఒక స్పష్టత ఇవ్వలేదు. కేవలం సూచనాప్రాయంగా మాత్రమే పైలట్ ఎర్రర్ గురించి పేర్కొంది. పైలట్ తప్పు చేశారన్న అంశాన్ని ప్రాథమిక నివేదిక స్పష్టంగా నిర్ధారించలేదు. కానీ 171 ఫ్లైట్ జూన్ 12వ తేదీ మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి తీసుకున్న 32 సెకన్లలోనే కుప్పకూలిపోయింది. ప్రమాదంలో ఒకేఒక్క ప్రయాణికుడు తప్ప విమానంలో ఉన్న సిబ్బందిసహా 241 మంది మరణించగా విమానం కూలిపోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం, ఆ పరిసరాల్లో ఉన్న మరో 19 మంది కూడా మరణించారు. విమానం గాలిలోకి లేచిన ఒక్క సెకను తేడాలోనే ఇంజన్లకు ఇంధనం సరఫరా చేసే వ్యవస్థ ఆగిపోయింది. అంటే కటాఫ్ పొజిషన్‌కు చేరాయి. దీంతో స్విచ్ ఎందుకు ఆపావు? అని ఒక పైలట్ అడిగిన ప్రశ్న కాక్‌పిట్ వాయిస్‌లో రికార్డయింది. నేను ఆపలేదు అని మరో పైలట్ సమాధానం చెప్పారు. ఆ తర్వాత ఇక మాటలు లేవు. విమానం క్రమంగా వేగం తగ్గుతూ ఉండటంతో పైలట్లు ఇక పరిస్థితి చేయిదాటిపోయిందన్న విషయం గ్రహించి "మేడే...మే ...డే" అని ఒక సందేశాన్ని పంపారు. అంటే ఇక చేయిదాటి అంతిమదశకు వచ్చామనేది మే...డే అనే పదానికి అర్థం. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు పనిచేసి ఉండకపోవచ్చు లేదా పైలట్ తప్పింద కావచ్చునన్న అంశాన్ని నివేదిక సూచనాప్రాయంగా తెలిపింది. విమానంలో ఎలాంటి లోపం లేదు, పైలట్ తప్పిదమే కారణం కావచ్చునని ప్రాథమిక నివేదిక పేర్కొంది.

విమానం గాలిలోకి లేచాక గరిష్ఠస్థాయిలో 180 నాటికల్ మైళ్ళ వేగాన్ని అందుకుంది. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఒక్కసెకనులోనే విమానం వేగం తగ్గిపోవడం ప్రారంభించింది. కిందికి దిగిపోవడం మొదలైంది. ఇదంతా 32 సెకన్లలోనే జరిగింది. విమానం ఆ రోజు మధ్యాహ్నం 1.38 గంటల 39 సెకన్లకు గాలిలోకి లేచింది. ఆ తర్వాత 1.39 గంటల ఐదు సెకన్ల సమయంలో పైలట్లు మే...డే...., మే....డే అని సందేశాన్ని పంపారు.

# కుర్దిష్ వర్కర్స్‌పార్టీ విరమణ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న బాండీలోవేసి దగ్ధం చేశారు. పాత్రికేయులతోపాటు రాజకీయ నాయకులు, కుర్దిష్ అనుకూల ప్రతిపక్ష డెమ్‌పార్టీ నాయకుల సమక్షంలో పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్య, రాజకీయ చట్టబద్ధ ప్రక్రియలో భాగంగా స్వచ్ఛంధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సుదీర్ఘకాలంగా జైలుశిక్ష అనుభవించిన పికెకె నాయకుడు అబ్దుల్లా ఓకలాన్ గతవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 26 ఏళ్ళు ఏకాంత జైలుశిక్ష జీవితం తర్వాత కూడా ఓకలాన్ ఇప్పటికీ కుర్దిష్ తెగలనాయకుడుగా ప్రముఖపాత్ర పోషిస్తున్నారు. మార్క్సిస్టు, లెనినిస్టు, రివల్యూషనరీ సోషలిజం దృక్పథంతో కుర్దిష్ జాతీయవాదం లక్ష్యంగా పికెకె పోరాడింది. టర్కీలో రెండుకోట్లమందికిపైగా కుర్దిష్‌తెగవారు ఉన్నారు. వీరిలో ఎక్కువమంది ఆగ్నేయ టర్కీప్రాంతంలో నివసిస్తున్నారు. ఉత్తర ఇరాక్, సిరియా ఈశాన్యప్రాంతంలో కుర్దిష్ తెగప్రజలు ఉన్నారు. అణచివేతను భరించలేక తమ మైనారిటీ ఉనికిని, సాంస్కృతిక,రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రత్యేక కుర్దిస్థాన్ దేశ సాధనకోసం 1978లో ఆవిర్భవించిన కుర్దిష్ వర్కర్స్‌పార్టీ (పికెకె) గెరిల్లా పోరాటం ప్రారంభించింది. దీంతో టర్కీతోపాటు అమెరికా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, జపాన్ దేశాలు కూడా పికెకెపై ఉగ్రవాద ముద్రవేసి వేర్పాటువాద సంస్థగా ప్రకటించాయి. 1980లో టర్కీలో కెనన్ ఎవ్రన్ సారథ్యంలో సైనిక తిరుగుబాటు జరిగాక ప్రైవేటుజీవితంలో, బహిరంగ జీవితంలో మైనారిటీ కుర్దిష్ భాషను నిషేధించారు. దీంతో పోరాటం ఉధృతమైంది. 1993 నుండి 2015 వరకూ 22 ఏళ్ళకాలంలో అనేకసార్లు టర్కీ–పికెకె మధ్య కాల్పుల విరమణ ఒప్పందాలు కుదిరాయి. ఈ నాలుగు దశాబ్దాల పోరాటంలో 40,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. టర్కీ, ఇరాక్, సిరియా కొండ ప్రాంతాల్లో ఉన్న కుర్దిష్ సాయుధ యోధుల స్థావరాలపై టర్కీ సైన్యం గగనతల దాడులు చేస్తూ ఉండటంతో ఈ యుద్ధం ఎప్పటికప్పుడు ఉద్ధతమవుతూ వచ్చింది.





# దొడ్డ నారాయణరావు కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

వన్నెతెచ్చాడు. 1951లో 11నెలల పాటు రహస్య జీవితాన్ని గడిపాడు.

### శోకసముద్రంలో చిలుకూరు పరగణా

కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మృతితో చిలుకూరు పరగణ శోక సముద్రంలో మునిగింది. చిలుకూరు మండల కేంద్రంలోని ఆయన నివాసానికి తండోప తండాలుగా ప్రజలు తరలి వచ్చి ఆయన పార్థీవదేహన్ని చూసి బోరున విలపించారు. కమ్యూనిస్టు యోధుడుగా, అజాతశత్రువుగా ఆయనకు ఈ ప్రాంతంలో ఎంతోపేరు ఉంది. పేద ప్రజల సంక్షేమం, కార్మిక, కర్షక వర్గం కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేశారు. అవి అన్ని నేమరవేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు.

### కదిలివచ్చిన అగ్రనాయకులు... ఘనంగా నివాళి

కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణవార్త తెలుసుకున్న సిపిఐ అగ్రనాయకత్వంతో పాటు ఆయా పార్టీలకు చెందిన మాజీ శాసనసభ్యులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన పార్థీవదేహనికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాదం హేమంతరావు, బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, పల్లా నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన, పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఉజ్జిని యాదగిరిరావు, జూలకంటి రంగారెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవిఎల్, అనంతుల మల్లేశ్వరి, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్యానాయక్, నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, దొడ్డా వెంకటయ్య, యల్లావుల రాములు, సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అధికారి ప్రతినిధి పోటు ప్రసాద్, ఎఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కంతుల కోటేశ్వరరావు, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు, బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్‌లు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం మండల కేంద్రంలో సాగిన దొడ్డ నారాయణరావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు పాడెను మోశారు.

### నికార్సయిన కమ్యూనిస్టు యోధుడు

నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచేవరకు ఎత్తిన ఎర్ర జెండా వీడకుండా నిలిచిన మహోన్నతవ్యక్తి కామ్రేడ్ దొడ్డ నారాయణరావు అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పశ్యపద్మలు అన్నారు. నారాయణరావు పార్థీవ దేహనికి నివాళులర్పించి వారు మాట్లాడారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నారాయణరావు నిబద్ధతగల కమ్యూనిస్టు నాయకుడిగా కడ వరకు కొనసాగరని అన్నారు. పార్టీ నాయకునిగా, ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## దొడ్డ నారాయణ రావు మృతి పట్ల పలువురి సంతాపం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రముఖ కమ్యూనిస్టు నాయకులూ, తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డ నారాయణ రావు మృతి పట్ల తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సీనియర్ సిపిఐ నాయకులూ కందిమళ్ల ప్రతాప్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దున్నేవాడికి భూమి కావాలని, వెట్టి చాకిరికి వ్యతరేకంగా, నిరంకుశ నిజాం కు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డ నారాయణ రావు కీలక పాత్రపోషించారని కొనియాడారు. కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం ఊపిరి ఉన్నంతవరకు నిలబడ్డ గొప్ప వ్యక్తి దొడ్డ నారాయణ రావు అని అన్నారు. ఆయన తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల స్మారక ట్రస్ట్ సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. అయన మరణం పట్ల సంతాపం తెలుపుతూ, అయన కుటుంబానికి సానుభూతిని కందిమళ్ల ప్రతాప్ రెడ్డి తెలిపారు..

### మహోన్నత వ్యక్తి దొడ్డనారాయణరావు : తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ సీనియర్ నేత దొడ్డనారాయణరావు మరణం పట్ల సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి త క్కెళ్లపల్లి శ్రీనివాసరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదర్శ విలువలకు మారుపేరైన కమ్యూనిస్టు నాయకులు దొడ్డనారాయణరావు అని నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస విడిచే వరకు నిలబడ్డ మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దొడ్డా నారాయణ రావు మరణం పట్ల ప్రగాఢ సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

### దొడ్డ నారాయణ రావు లేని లోటు పూడ్చలేనిది : అంజయ్య నాయక్

స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు మృతి పట్ల సంతాపాన్ని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ విచారం వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పూడ్చలేదన్నారు. దొడ్డా నారాయణ రావు మరణం పట్ల ప్రగాఢ సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

### జీవితకాలం ప్రజల కోసం పార్టీ కోసం సేవలందించిన నేత : కాంతయ్య

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ జీవితకాలం ప్రజల కోసం పార్టీ కోసం సేవలందించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డ నారాయణరావు మరణం తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అన్నారు. సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా 2014 వరకు రాష్ట్ర సమితి సభ్యునిగా ఆయన అందించిన సేవలను మరవలేనివి అన్నారు. నారాయణరావు మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## దొడ్డ నారాయణ రావు సేవలు అనిర్వచనీయం

### మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట యోధుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి దొడ్డా నారాయణ రావు మరణం పట్ల రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతాపం ప్రకటించారు. తెలంగాణా సాయుధ రైతాంగా పోరాటంలో ఆయన అందించిన సేవలు అనిర్వచనీయమని, ఆయన లేని లోటు పూడ్చ లేనిదని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు.గ్రంథాలయ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర వర్తమాననికి స్ఫూర్తి దాయకంగా నిలిచి పోతాయన్నారు. దొడ్డా నారాయణ రావు సర్పంచ్‌గా పిఎసిఎస్ చైర్మన్‌గా ఎంపిపిగా జన బాహుళ్యానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని ఉత్తమ్ కొనియాడారు. అలాంటి నేత మన మధ్య లేక పోవడం దురదృష్టకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ తెలిపారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com